A-00[illegible]

# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES.

## OFFICIAL REPORT.

*Eleventh day of the Fifth Session of the Andhra Pradesh Legislative Assembly*

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

*Saturday, the 7th August 1965.*

The House met at Half-past-Eight of the Clock.

[*Mr. Speaker in the Chair*]

## ORAL ANSWERS TO QUESTIONS

### D A TO RETIRED JAGIR EMPLOYEES

251 –

* 1078 (5129) *Q Sri Vijaya Ranga Rao (Metpalli)* —Will the hon Minister for Revenue be pleased to state .

(*a*) whether any D.A is being paid to pensioners belonging to retired Jagir Servants of Telangana area; and

(*b*) if not, the reasons therefor ?

*The Minister for Revenue (Sri N Ramachandra Reddy)* · –(*a*) D.A. is being paid to the retired Jagir employees of Telangana area belonging to the following Jagirs.

(1) Paigah Asman Jahi
(2) Paigah Khurshid Jahi
(3) Paigah Vicar-Ul-Umra.
(4) Estate Salar Jung
(5) Estate Suraya Jung

No D.A is being paid to the retired employees of other Jagirs.

(*b*) Under Section 6 (2) of the Andhra Pradesh (Abolition of Jagirs) Regulation, 1358 F Government is responsible to bear the liability of ex-jagirdar to the extent it was borne by the ex-jagirdars. As no D A. was being paid by the Jagir authorities to the pensioners of jagirs other than those mentioned in (a) above [illegible] of jagirs, no D.A. is being paid by the Government.

J. No. 176

శ్రీ విజయరంగారావు — జాగీర్దారుల కాలంలో d scri nination వుండేది. ఈ ప్రభుత్వం అలాంటిది లేకుండా చేస్తుందా?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :— Discrimination యేమీ వుండదండి Jagirs abolition జరిగినప్పుడు అదివరకు ఏ liability వుండేదో ఆ liability నే ప్రభుత్వం స్వీకరించినది. అదే చట్టములో చేర్చబడినది. చట్ట ప్రకారం యిప్పుడు అమలు జరుగుతుంది.

శ్రీ ఎ రామచంద్రారెడ్డి (భోనగిర్) — అధ్యక్షా, తెలంగాణాలోని 9 జిల్లాలలో 1/3 భూభాగం జాగీర్ల పరిపాలనలో వుండేది. ముందు పాయగాల పరిపాలన క్రింద వున్న D. A యిస్తామంటున్నారు పాయగాలలోని వుద్యోగస్తులకు వాళ్ళు యివ్వకపోతే ఎందుకు యివ్వరు ఈ విధంగా వారికీ వీరికీ భేదం చూపించబడుతున్నది

Sr N R:m chandra Re ldy — I have already answered that quest on Sir అవి యిదివరకు యే జాగీర్లో, ఎట్లా వుండెనో ఆ custom నే మనం మళ్ళీ చేర్చుకున్నాం Acc rd ng to Section 6 (2) and that is being imp'em nted

శ్రీ కె రాజమల్లు (చిన్నూరు) — ఇంత వరకు యిచ్చిన D. A మొత్తం ఎంత?

Sri N, Ramachandra Reddy — D A, is be ng given to 4,810 persons, and it is not applicable to 2,06? persons.

## RALLAPADU PROJECT

252—

* 1072 (5102) *Q —Sri G C. Kondaiah (Nell.re)* —Will the hon. Minister for Revenue be pleased to state .

(*a*) Whether under the area of Rallapadu project, in Kandukur taluk, Nellore district there used to be number of small tanks and now these tanks are given up because of supply of water from Rallapadu project, if so, whether these tank beds are now used for agriculture; and

(*b*) if not, whether Government would consider to give these lands to landless Poor ?

*Sri N. Ramachandra Reddy* :—(*a*) No tanks have been abandoned under the Rallapadu Project.

(*b*) Does not arise.

శ్రీ జి. సి. కొండయ్య — అధ్యక్షా, ఇదివరకు tanks క్రింద భూములకు నీరు ప్రాజెక్టుల ద్వారా వస్తోంది. అటువంటప్పుడు యీ tanks అనవసరం కదా. అవి abolish చేసి tanks నీటిని cultivation కు యిచ్చే ఆలోచన ప్రభుత్వానికి వుందా?

Sri N Ramachandra Reddy — There are two stages of Rallapadu project, Sir The first stage is dam construction across the Muneru river to feed Movapadu and Mochavaram tanks The second stage is the dam and regulator near Lingasamudram and Pankala villages to feed six tanks, i e., Chinnapavani tank Peddapavani tank, Chinnalatraphi tank, Guratupalli tank, Gudlur tank and Venkamapeta tank So as the ayacut under these tanks is fed directly by the tanks themselves, there is no direct feeder channel from the anicut as such

CUTTING DOWN OF PARAMMAKONDA TANK BUND

253—

* 1114(5295) Q —*Sri S Vemayya* [*Put by Sri V. Visweswara Rao*] (*Mylavaram*) —Will the hon Minister or Revenue be pleased to state .

(*a*) whether it is a fact that some anti-social elements cut down the tank bund and wasted the water in Parammakonda cheruvu of Salur taluk on 31-3-65 which is useful to 13 scheduled tribes villages; and

(*b*) if so, the action taken against the culprits in the matter ?

*Sri N Ramachandra Reddy* —(*a*) Yes, Sir

(*b*) The matter is being investigated by the police

శ్రీ వి విశ్వేశ్వరరావు — అధ్యక్షా, ఇది 31-3-65 న జరిగిందని చెప్పారు. నాలుగు మాసాలుగా investigation జరుగుతోందా ?

Sri N. Ramachandra Reddy —There is a dispute and there is a likelihood of breach of peace So, it has been requested by the Sub-divisional Magistrate to issue proceedings under Section 145.

శ్రీ వి. విశ్వేశ్వరరావు — మంత్రిగారు investigation జరుగుతోందని చెప్పారు Breach of peace వున్నది కాబట్టి investigation యింతకాలం వాయిదాపడిందా? లేకపోతే యిది ఆలస్యం జరగడానికి కారణం యేమిటి?

Sri N. Ramachandra Reddy —The reasons are not known, Sir but the proceedings have been issued under Sec. 145 Criminal Procedure Code that is the information; I think the matter is under investigation and necesssary steps will be taken. Both the parties are claiming title. That is why there is a dispute.

శ్రీ ఎన్ ప్రసాదరావు (ఖమ్మం) .—అధ్యక్షా, యీ culprits ఎవరండీ? ఈ tank మళ్ళీ restore చేసి సాగుకు నీళ్లు యిస్తున్నారా ?

Sri N. Ramachandra Reddy —It has been alleged that the authorities of the temple, i.e. one Mr. Mannam Appa Rao, a representative of the temple committee, is responsible for the breach but from the temple authorities also there is a charge that the tribals of Peddachipru village have encroached and have taken away the fish in one tank and with the intention of retaliation Mannam Appa Rao, representative of the temple got the bund breached.

శ్రీ టి. కె. ఆర్ శర్మ (కర్నూల్) — Breach చేసిన bund యేమైనా repair చేశారా? నీరు అడ్డడానికి ఏమైనా చర్యలు తీసుకున్నారా? లేనిచో ప్రయత్నం చేస్తారా?

శ్రీ ఎన్. రామచంద్రా రెడ్డి —Breach ని close చేయడానికి ప్రయత్నం చేస్తామండి Customary practice is that the water in the Vedavathi channel is let into the tank only upto the and of December. After December, the water is not let into that tank As they have violated the customary practice, this dispute has arisen

Sri P Rajagopala Naidu (Tavanampalli).— The hon Minister was saying that at the request of somebody, the Sub-divisional Magistrate investigated I want to know at whose request or on whose petition.

Sri N. Ramachandra Reddy — Both the petitions are there.

శ్రీ జి. లచ్చన్న (సోంపేట్) —ఇప్పుడే tank bund breach కి, పార్టీల వారికెవరికైనా tank bund లో encroachment గాని, temporary lease position గాని యేమైనా పార్టీలకున్నదన్న విషయం ప్రభుత్వం విచారించిందా?

శ్రీ ఎన్. రామచంద్రా రెడ్డి — Tank bund సమాచారం, యిప్పుడు encroachment కాదండి ఇప్పుడు నీళ్ళ సమాచారం, చేపల సమాచారం, ఆ చేపలను పట్టుకుపోయారు కనుక యీ trouble వచ్చింది.

శ్రీ వి విశ్వేశ్వరరావు — చేపలను పట్టుకున్నారు కాబట్టి trouble వచ్చిందని అన్నారు ఈ breach చేశారని ప్రభుత్వానికి రిపోర్టు వచ్చిందా? అతనిపై ఏమి చర్య తీసుకున్నారు? 144 145 proceedings నడుపుతున్నాం అని చెప్పారు. ఎవరెవరిమీద కేసులు పెట్టారు. ఈ breach చేసినవాళ్ళమీద కేసులు పెట్టి book చేసి చర్య తీసుకున్నారా? లేదా?

Sri N. Ramachandra Reddy — The matter is under investigation, Sir, ఇంకొక విషయం ఏమంటే— the property itself is being claimed by both the parties.

DETONATING CENTRES

254—

* 985 (4659) *Q.—Sri P.O Satyanarayana Raju* (Put by Sri P.V. Krishna Reddy Nandikotkur). Will the hon. Minister for Revenue be pleased to state.

(*a*) whether there are any proposals before the Government to organise detonating Centres to forecast floods, and famine as is existing in Japan, and

(*b*) if so, when is it likely to be started?

*Sri N Ramachandra Reddy* - (*a*) No Sir.

(*b*) Does not arise.

CENTAGE CHARGES FROM LOCAL BODIES

255—

* 458 (4362) Q.—*Sarvasri A. Sarveswara Rao* (Eluru) *V. Satyanarayana* (Penugonda) *K. Babu Rao* (Polavaram) *and P. Shyamasunder Rao* (Achanta) :—Will the hon. Minister for Public Works be pleased to state :

Whether the Government have decided to discontinue the collecting of centage charges from this year from Local Bodies (Municipalities, etc.) for the works undertaken by the Government Departments in view of the meager finances of the Local Bodies ?

*The Minister for Public Works (Sri A. C. Subba Reddy)* :—Orders were issued in G. O. Ms. No. 1131, P.W.D., dated 25-5-63 to the effect that the centage charges can be remitted with the sanction of the Government in the case of non-Government works costing less than Rs. 1,000.

శ్రీ ఎ. సర్వేశ్వరరావు :— "Less than thousand" కాదండి. More than thousand and above thousand. అది కావలసినట్లయితే local bodies అన్నికూడా 1,000 లోపల వుంటే చాలా కష్టమన్నమాట అందుకోసం centage charge తీసుకోవడం ఒకచోట వ్రాసుకోవడంతప్ప యేమీ కన్పించడం లేదు. Funds అన్నికూడా State Government పెడుతున్నది. ఈ Charges waive చేసినట్లయితే కాస్త గొడవ తగ్గుతుంది. మరేదైనా సదుపాయము చేసినట్లయితే బాగుంటుందేమో ఆలోచిస్తారా ?

Sri A. C. Subba Reddy :—They have got their own Engineering service. So, that does not arise now.

శ్రీ తెన్నేటి విశ్వనాథం (మాడుగుల) :— విశాఖపట్టణమునకు 4 కోట్ల రూ॥లు అప్పు ఇచ్చారు అందులో 53 లక్షలో 43లక్షలో centage charge వుంది. మళ్ళీ centage charge వేస్తున్నారు. ఈ 43 లక్షలు మునిసిపాలిటికి అప్పు యివ్వడం, తిరిగి మునిసిపాలిటీవారు దానిమీద వడ్డీచెల్లించడం జరుగుతోంది. ఇప్పుడు suggestion యేమంటే— centage charges అసలు డబ్బులేకుండా అనవసరంగా చెల్లించడం, cost of expenditure వారికి హెచ్చువడం, తరువాత మళ్లీ ప్రజలు కట్టడం తరువాత మళ్లీ గవర్నమెంటుకు వస్తుంది యిదంతాను. అనవసరమైన ప్రయాసను వదులుకుంటారా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :— వదులుకునేది లేదండి. అది actual గా extra staff ను వేసి officer ను వేసి supervise చేస్తున్నామండి. In hard cases these centage charges are given as grant; something like that we can do under the Act, we cannot do unless the Act is amended.

శ్రీ తెన్నేటి విశ్వనాథం :—అధ్యక్షా! రెండుకూడాన్ను కొంచెం భిన్నాభిప్రాయంగా వున్నాయండి. వేరే staff పెంచామంటున్నారు. ఆ staff యొక్క ఖరీదు మిగిలిన ఖర్చులతో వుంటుంది. Centage charges include

కావు. ఏ code వారిని authorise చేయలేదు. మామూలు P W.D. code క్రింద మీరు వసూలుచేస్తున్నారు.

Sri A. C Subba Reddy :— Centage charges mean the charges that are spent by the Government on officers, and on all those things. Not only Centages charge afficers ను extra staff oppoint చేయవలసి వస్తోంది వీళ్లందరి గురించి centage charges గాని Supervision కోసం కాదు. Centage charges mean salary of the officers, proportionate salary of the inspecting officers and all that

శ్రీ తెన్నేటి విశ్వనాథం .— ఆ figures, break up మాకు యిస్తారా?

Sri A C Subba Reddy :— I will get it and place it on the Table of the House Sir.

శ్రీ పి. రాజగోపాలనాయుడు — Centage charges తగ్గించడానికి మంత్రిగారు ప్రయత్నం చేస్తారా?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి — వీలులేదండి. Calculate చేసి చేసిందండి. Centage charges grant గా ఇస్తే యివ్వవలసిందేగాని తీసివేయడానికి వీలులేదు.

శ్రీ పి. రాజగోపాలనాయుడు — తీసివేయడం కాదు. తగ్గించడం

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి —Calculate చేసి ఇస్తే అవుతుందని చెప్పిందిగాని ప్రభుత్వం ఈ Local Boards నుంచి profit తీసికోవాలని ఉద్దేశ్యం కాదు.

శ్రీ జి లచ్చన్న — Calculation కొంచెం తగ్గించివేయడానికి వీలు వుంటుందా లేదా అనేది ప్రశ్న వారికి అనుకూలమైన calculation వారు వేసివుండవచ్చు, ఇచ్చేవారికి యిది ప్రతికూలంగా వున్నదికాబట్టి యీ రేట్లు తగ్గించడానికి Calculation వేస్తారా అని.

శ్రీ ఎ సి సుబ్బారెడ్డి — ఇది చాలా సంవత్సరాల క్రింద calculation వేసింది. ఇప్పుడు calculation వేస్తే యింకా ఎక్కువ అవుతుంది ఏమో అని.

### COMPENSATION TO THE INHABITANTS OF GOLLAGUDEM

256—

* 524 (4777) Q —*Sri P Satyanarayana* (Palvancha) :—Will the hon Minister for Public Works be pleased to state :

(*a*) whether it is a fact that only less than 50% of the total compensation was paid to the inhabitants of Gollagudem near Kothagudem Colliery town, where some houses were removed for the purpose of laying railway track upto Palwancha Thermal Station;

(*b*) what is the reason for not paying the remaining amount even though the track work was already completed, and

(c) when the remaining amount will be paid to the concerned villagers of Gollagudem ?

*Sri A C Subba Reddy* :—(a) No Sir

(b) and (c) Do not arise in view of answer to item (a) above

శ్రీ యన్. ప్రసాదరావు — మొదటిప్రశ్న 50% మాత్రమే చెల్లించారన్నారు. అంటే 50% కూడా చెల్లించలేదనా?

శ్రీ ఎ. సి సుబ్బారెడ్డి :—9 మందికి తప్ప మిగతా వారందరికి పూర్తిగా చెల్లించాము ఆ 9 మంది రాలేదు కాబట్టి చెల్లించలేదు The money is ready in time. They can take it.

PENSION TO EX-DISTRICT BOARD EMPLOYEES, GUNTUR

257—

* 377 (2830) Q.—*Sri Vavilala Gopalakrishnayya* (Sattenapalli) Will the hon Minister for Public Works be pleased to state

(a) whether the Government implemented para 2 of the G O. Ms No 2250, P W (F) dated 16th November, 1963 to the employees who worked under the Old District Boards and transferred to Zilla Parishad and Panchayati Samithies in Guntur District and the benefit according to G.O Ms No 350, P.W.D., dated 5-2-1958; and

(b) if so, the number of persons benifited and the number of applications still pending ?

*Sri A.C. Subba Reddy*:—(a) Yes, Sir.

(b) Out of four persons belonging to ex-District Board, Guntur, who have opted for the full Pension Scheme, two are still in Service, and out of the two who have retired, the pension of one has been settled and the other is not eligible for full pension

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— ఎందువల్ల ?

*Sri A. C. Subba Reddy*:— He has not satisfied the condition of 10 years of service in the Highways Department.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — ఆ ప్రశ్న Chief Minister గారికి వేశాము. ఎందుకంటే ఈ ప్రశ్న లంచగొండితనం గురించి ఆఫీసర్లు లంచాలు తీసుకొంటున్నారని malpractice జరుగుతోందని Vigilance Commission కు కూడా వెళ్లింది. అందుకు అది Chief Minister కు సంబంధించినదిగదా అని అయినా allow చేస్తారంటే అభ్యంతరం లేదు.

MALPRACTICES IN P W.D. WARANGAL CIRCLE

258—

* 1372 (4782-T) Q.—*Sri Vavilala Gopalakrishnayya*:—Will the hon. Minister for Public Works Department be pleased to state :

(a) whether it is a fact that Shri N Yethi Raja Rao, Member of Legislative Assembly, has presented a memorandum on 7th August, 1964, alleging certain malpractices in Public Works Department, Warangal Circle, and

(b) if so, what was the action taken so far ?

*Sri A C Subba Reddy* —(a) Yes, Sir, not one but two

(b) The matter is under examination of the Government

శ్రీ యన్. యతిరాజారావు (చెన్నూరు) — ఇప్పటికి ఒక సంవత్సరం అయిందండి application యిచ్చి. నాకు 6 మాసాలు అయిన తరువాత ఒక memorandum వచ్చింది విచారిస్తున్నాం అని.

శ్రీ ఎ. సి సుబ్బారెడ్డి .— విచారించడం కాదండి. The first petition was on 4-11-1963 against an officer and that was enquired into and a report was sent to Government and after one year, that is on 7-8-1964 another petition was put to the Chief Minister, on some officers. They have enquired into the first allegation and this is also being enquired into The main allegation here is corruption and the names are Siva Ramakrishnayya in Warangal Dist and Nagi Reddy, Contractor, in Kurnool Dist It is also stated that for works which have been given to the above contractors the rates have been increased abnormally and several facilities have been given to them by the above officers, after collecting money from them After enquiry, the position is for every contract the tenders were called for and the lowest tender was selected. Still because an hon Member has sent an application, we are going deep into the matter and enquiring into it, Sir

శ్రీ యన్ ప్రసాదరావు —ఇక్కడ malpractices అన్నారు. Malpractices అంటే ఏమిటి ? దాన్నిగురించి యిదివరకు enquiry చేశారా ? అసలు enquiry చేసినవారు ఎవరు ?

శ్రీ ఎ సి. సుబ్బారెడ్డి —ఈ malpractices అంటే they are on records. The complaint is the rates have been increased abnormolly and several facilities have been given to them by the above officers after collecting money from them. That is the thing. It is on records ; tenders were called for and the lowest tender was given And this was enquired into by another officer who was not referred to in the petition.

శ్రీ యన్. ప్రసాదరావు — Enquiry చేసినది ఎవరు అని అడిగాము. అది చెప్పలేదు. Lowest tenders యిచ్చిన తరువాత rates manipulate చేస్తారా అని యిక్కడ ప్రశ్న. దానిమీద enquiry చేసింది ఎవరు ?

శ్రీ ఎ సి. సుబ్బారెడ్డి :— Chief Engineer గారు చేశారు. There is no such thing as that అని వ్రాసినారు Again, we have given notices to the officers to explain all these things. We are doing it simply because it is a signed petition by one of the hon Members. Since one of the hon, Members has sent it, I want to go through it throughly.

శ్రీ యన్ ప్రసాదరావు.— అధ్యక్షా! యిక్కడ అడిగిన ప్రశ్న ఒకటి. నేను అడిగింది ఏమిటి అంటే—Lowest-tenders యిచ్చారు. ఆ తరువాత rates ను manipulate చేశారని allegation వుంది. అది వాస్తవమేనా?

శ్రీ ఎ. సి సుబ్బారెడ్డి —వుంటే మా Chief Engineer గారు తప్పకుండా వ్రాసేవారు. There are no such doubts here.

శ్రీ వి. విశ్వేశ్వరరావు —Chief Engineer గారు doubts ఏమీ లేవని వ్రాశారన్నారు. బాగానే వుంది Petition యిచ్చినటువంటి ఆయనకు opportunity యిచ్చి ఆయన దగ్గరనుంచి సాక్ష్యం ఏదైనా కోరడం జరిగిందా? మరి one year తరువాత కూడా జరుగలేదని చెపుతున్నారు

శ్రీ ఎ సి. సుబ్బారెడ్డి :—మొదట departmental enquiry జరగాలి. Prima facie case prove అయిన తరువాత వారికి తప్పకుండా నోటీసులు ఇస్తారు. The latest position is to give notice to the petitioner and enquire into the matter. గవర్నమెంటుకూడా ఉత్తరువు చేసింది.

శ్రీ ఎన్ యతిరాజారావు — అధ్యక్షా! వరంగల్ సర్కిల్‌లో ఒక officer 12 సంవత్సరాలనుంచి వుంటున్నాడని స్పష్టంగా వ్రాసినటువంటిది 3 సంవత్సరాల కన్నా ఎక్కువ service వున్న వారిని transfer చేశారు. కాని 12 సంవత్సరాలు service వున్న officer ను అక్కడే వుంచడానికి కారణం ఏమిటి. ఆయనకు ఏమైన క్రొత్త rules వున్నాయా అని చెప్పి అడిగాం అండి, దాన్నిగురించి కనీసం $1\frac{1}{2}$ సంవత్సరం కావచ్చింది యింత ఆలస్యం కావడానికి కారణం ఏమిటి?

మిష్టర్ స్పీకర్ — ఇప్పటికి అక్కడే వున్నాడా ఆయన.

శ్రీ ఎన్. యతిరాజారావు — యిప్పటికి అక్కడే వున్నాడండి.

*Sri A C.Subba Reddy:*–I have passed a order that no body should be there in a circle for more than five years and in one place for more than three years

*Sri N Yethiraja Rao* :—He is there in the same circle, Sir.

*Sri A C Subba Reddy* —I am telling that I have passed orders to transfer him After this question has come, I have passed orders to transfer him.

*Sri Tenneti Viswanatham* —Have the orders been given effect to?

*Sri A C. Subba Reddy* —I think so, Sir. otherwise it will be issued, Sir.

*Sri G. Latchanna*:—May I know the date on which orders were passed, Sir.

*Sri A. C. Subba Reddy* :—I will find out.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — అధ్యక్షా, యిది లంచాలకు సంబంధించినవి అని చెప్పి ఒప్పుకుంటున్నారు. తరువాత Chief Engineer గారు విచారణ చేశారంటున్నారు Chief engineer గారు అక్కడ Superintending engineer వుండగా జరిగినటువంటి కథ అండీ యిది

Sri A C Subba Reddy :— He was never a Superintending Engineer in Warangal

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — ఇంకో ఇంజనీరుగారు వుండగా జరిగింది.

Sri A. C Subba Reddy :—All these enquiries were conducted by Sri Malla Reddy, Sir

శ్రీ పి సుబ్బయ్య (ఎర్రగొండపాలెం) — యిట్లాంటి complaints చాలా వస్తున్నాయి చాలా చోట్లనుంచి కాని responsible M L. A నుంచిగాని యితర responsible persons నుంచిగాని, allegations వస్తే అక్కడ వున్నటువంటి gazetted officer ను వెంటనే transfer చేసి వాటిని investigate చేయాలిగాని అట్లా transfer చేయకుండా investigate చేస్తే అన్నీ హుష్ అయిపోతున్నాయండి అందువల్ల ప్రభుత్వం యిటువంటి బాధ్యులైనవారి వద్దనుంచి అర్జీలు వచ్చినట్లయితే వెంటనే వాళ్లను transfer చేసి ఒక 8 నెలల్లో దర్యాప్తు చేయడానికి ప్రభుత్వం ఏమైనా ప్రయత్నం చేస్తుందా ?

Sri A. C Subba Reddy .—Mr Speaker, Sir, I have to close this department if this is going to happen

శ్రీ వి విశ్వేశ్వరరావు —మంత్రిగారు ఆర్డర్సు పాస్ చేశాను—ఒకే డివిజనులో 8 సంవత్సరాలుగాని, 5 సంవత్సరాలుగాని వుండకూడదని అన్నారు. ఆర్డర్సు ఎప్పుడు పాస్ చేశారు ? ఇప్పుడు తిరిగి విశ్వనాథంగారు అడిగితే మళ్ళీ చెప్పారు ఆర్డర్సు వెళ్లకపోతే యిప్పుడు పంపిస్తానని ఎప్పుడో ఆర్డర్సు పాస్ చేసి వుంటే అవి యింతవరకూ ఎందుకు వెళ్లలేదు ? ఎందుకు implement కావడం లేదో మంత్రిగారు శలవిస్తారా ?

శ్రీ ఎ. సి సుబ్బారెడ్డి :—ప్రశ్న అడిగితే చెప్పాను అది యిప్పుడు నాదగ్గర లేదు. I will find out and . Because he is there for more than 3 or 5 years in a circle, I transferred him. For that reason only, I transferred him.

శ్రీ వి. శ్రీకృష్ణ (మంగళగిరి) — ఈ ప్రశ్న రావడంతోనే ఆర్డర్సు పంపించామన్నారు. ఇప్పటికీ ఆర్డర్సు అమలుజరిగాయో లేదో అనే అనుమానం మంత్రిగారికి వచ్చింది ఎందుకనండి ? మంత్రిగారు యిచ్చిన ఆర్డర్సు అమలు జరగకుండా కూడా పోతూవుంటాయండి ?

శ్రీ ఎ. సి సుబ్బారెడ్డి —బహుశః for reasons of work and such other things అవి అప్పుడప్పుడూ జరుగకుండా వుండొచ్చు. They send an explanation why they have not done it, if they have not done so, things Any now I will find out,

శ్రీ వి శ్రీకృష్ణ —ఎన్ని నెలలు జరిగినదీకూడా మంత్రిగారికి తెలియకుండా, ఆర్డర్సు అమలుజరిగాయో లేదో తెలీకుండా....యిలాంటి పద్ధతిలోనే ప్రభుత్వం నడుస్తోందాండి ?

శ్రీ ఎ. సి, సుబ్బారెడ్డి —మొన్ననే question వచ్చింది. ఆ question మీద answer వచ్చింది. దానిమీద వ్రాశాను—"Is he still there? If he is there for more than three years why not transfer him" అని వ్రాశాను. That will surely be done. వ్యవహారించేది సరిగానే సొంతంగానే . ఇంక petition పెట్టగానే transfer చేయమని అంటే no department can cany on.

శ్రీ కె రాజమల్లు —అసలు ఏ ఆఫీసరైనా three years కంటే, five years కంటే ఎక్కువ వుండకూడదని రూల్సు వున్నాయని చెబుతున్నారు. రూల్సుకు భిన్నంగా twelve (12) years వరకూ ఎందుకు వుండవలసివచ్చింది? దానికి కారకులు ఎవరు ? ఇప్పుడు transfer చేస్తే promotion యిచ్చి transfer చేస్తున్నారా, లేకుంటే వట్టినే చేస్తున్నారా ? ఎందుకంటే మంత్రిగారు చెబుతున్నారు—'because he was there for more than five years, he is being transferred అని. Is it so ?

*Sri A C Subba Reddy* —Generally, an officer will be transferred after 3 years if he is in a particular place. Generally, in a circle it will be 5 years There will be exceptions, for instance, if he is in a project like Nagarjunasagar. Supposing there is a medium or smaller project which is in the final stages, then he might be continued for another one year. It is a rule, generally, but there might be some exceptions like this, here and there.

*Sri K. Rajamallu* :—But there was no such project in Warangal where he was working There was no such project there to warrant his continuance there.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —వారు చాలా sincere గా 5 సంవత్సరాలకంటె వుండొద్దని వ్రాశారు. కాని క్రింది department దాన్ని అమలు జరుపలేదు అంతేకాకుండా యిందుట్లో ముగ్గురు వున్నారు ముగ్గురిలో ఒకరికి Superintending Engineer promotion యిచ్చేసి అక్కడే వుంచేశారు Enquiry లో వుండగా ప్రమోషను యిచ్చారు ; ఒకర్నేమో transfer చేయమని మంత్రిగారు కోరినప్పటికీ కూడా చేయకుండా వున్నారు ఇది ఎందువల్ల జరిగిందో విచారణ చేస్తారా అని అడుగుతున్నాను

శ్రీ ఎ సి. సుబ్బారెడ్డి —Superintending Engineer పదవి యిచ్చి ఒకాయన్ను అక్కడ పెట్టింది పొరపాటు Now he is in Visakhapatnam Hon. Member's information is not correct.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—Enquiry ప్రారంభించిన తరువాత ఆయనను promote చేశారు. అదీ నేచెబుతున్నది. ఆయన్ను [illegible] వుంచారు. ఆయన్ను transfer చేశారు.

శ్రీ ఎ సి సుబ్బారెడ్డి.—Enquiry జరుగుతూవుంటే ఏదో ఒక పిటిషను వచ్చిందనీ, ఆయన seniority ఆయన turn వచ్చినప్పుడు over look చేస్తే ఎలా? If the enquiries prove the allegations we will revert him back.

MINOR PORTS ADVISORY COMMITTEE.

259—

* 496 (4629) Q.—*Sri K Srirama Murthy*:—Will the hon. Minister r public Works be pleased to state

(a) whether it is a fact that meeting of the Minor Ports Advisory Committee was held at Vadarevu during 1963 by hon Minister for Public Works, and

(b) the extent to which the resolutions were given effect to ?

*Sri A. C. Subba Reddy*.—(a) Yes, Sir

(b) The action taken on each of the resolutions passed by the committee is given below :

| | |
|---|---|
| Construction of bridge | The work has been entrusted to the Highways Department. |
| Coastal shipping. | Unless ports are developed no action is required. |
| Dredging. | Three dredgers have been purchased from Russia. The dredging of channels at the ports will be conducted with these dredgers. |
| Plan Development Schemes | An advisory committee has been formed |
| Light Houses. | The Director General, Light Houses, is executing the works of light-houses country-wide at the cost of Government of India Therefore, this does not arise. |
| Closure of Masulipatnam Port, for a period of 4 months every year. | Every effect is being made to provide as much facilities as possible to attract foreign trade. The question does not arise. |

A Statement showing the action taken is placed on the Table.

*Statement Placed on the Table of the House.*

| *Resolutions* | *Action Taken* |
|---|---|
| *Construction of a Bridge Across Buckingham Canal* | |
| Construction of Bridge across Buckingham canal was requested for execution expeditiously | The work has been entrusted to the Highways Department It is now in progress |
| 2 *Coastal Shipping* | |
| Port development should take precedence over the development of coastal shipping as unless ports were developed, the coastal shipping would not function satisfactorily | Unless ports are developed no action is required. |
| 3 *Dredging of Channel at Minor Ports* | |
| The Director of Fisheries stressed the necessity of dredging the channels at the minor ports when mechanised vessels operated and the need for adequate dredging at the ports of Kakinada Machilipatnam and Krishnapatnam in order to keep abreast of the mechanisation programme | Three dredgers have been purchased from Russia The dredging of channels at the ports will be conducted with these dredgers |
| 4 *Plan Development for the State (State Ports Development Plans)* | |
| A committee has to be constituted to watch the progress of the schemes of the 3rd Five Year Plan The following are the deletions and additions to be made to the plan | An Advisory Committee has been constituted and its term has been extended upto 31-3-1966 |
| (a) Deletion of construction of light house tower at Baruva. | This has been done. |
| (b) Deletion of provision of Rs. 15,000 for cargo boats at Kalingapatnam and Bhimunipatnam Port. | It has been accepted. |
| (c) Provision of Rs. 50,000 for the construction of wharf at Narasapur Port. | Provision has been made for this work in the Draft Fourth Plan. |

| | |
|---|---|
| (d) Provision of Rs 15,000 for the purchase of the Jeep at Kakinada Port | A Jeep has been purchased |
| (e) Provision Rs 15,000 for the purchase of a Jeep and Rs 50,000 for providing transit shed | Action will be taken shortly. |
| (f) Extension of railway line to the Krishnapatnam Port may be referred to the Railway for examination. | Government of India, Ministry of Railways (Railway Board) is to be addressed in the matter The matter is under consideration of the Government |
| (g) Provision of harbour crafts at Krishnapatnam port for despatch of cargo from shore to ship | The matter is under consideration of the Government |
| (h) Construction of pier project at Vadarevu port | Provision has been made in the Draft Fourth Five-Year Plan. |

5. *Light Houses in the State.*

| | |
|---|---|
| 5. Departmental execution of works pertaining to light houses in the state | The Director General Light Houses is executing the works of light houses country wide at the cost of Government of India Therefore this does not arise. |

7. *Closure of Masulipatnam Port for a period of Four months every Year.*

| | |
|---|---|
| 7. The inadvisibility of closing the Masulipatnam port for a period of four months in the year | Every effort is being made to provide as much facilities as possible to attract foreign trade. The question does not arise. |
| 8. Bifurcation of State port Office and port Office at Kakinada | This has been deferred till the new State Port Officer studies the present set-up of the ports and their offices. |

శ్రీ వి. శ్రీకృష్ణ.—Dredger కొన్నాం అన్నారు. అవి మనకు వచ్చినాయా? Deliverys కున్నారా? తీసుకుంటే యిప్పుడు వాటితో పని dredging of the channels ఏమైనా ప్రారంభించారండి?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి.—Dredgers తీసుకున్నాం They are working now.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య.—మసులాకు యిచ్చిన dredgers చాలటం లేదనీ, అది ఎఫెక్టివ్‌గా పనిచేయడం లేదనీ, దానికన్నా యింకోటి కావాలనీ, అది విశాఖపట్టణంలో వుందనీ, అది కావాలనీ కోరారు. దానిమీద ప్రభుత్వం ఏమి ఆలోచిస్తోందండి?

*Sri A. C. Subba Reddy* —These are small dredgers wherein leading canal and some portion where the sea joins the canal will be dredged. We want a sea going dredger and we are passing an order for it

శ్రీ ఎ. సర్వేశ్వరరావు.— మొదటిదాంట్లో బకింగ్‌హాం కెనాల్ మీద బ్రిడ్జి సంగతి ఉదహరిస్తే—అది హైవేస్ డిపార్టుమెంటువారికి యిచ్చేశామని చెప్పారు ఆ వర్కు entrust చేశాం అన్నారు. ఏ stage లో వుందండి? తరువాత ఆఖరిభాగంలో Bifurcation of state port office and port office at Kakinada అని వున్నది. This has been deferred till the new State Port officer studies the present set-up of the ports and their offices ఆ port officer గారు ఎప్పుడు study చేస్తారు, ఎప్పుడు ఆయన work take-up చేస్తారో చెప్పండి? రెండు సంవత్సరాలు అయింది 1963 లో చేసిన తీర్మానాల ఫలితం అన్నమాట యిది

శ్రీ ఎ సి. సుబ్బారెడ్డి.— ఆ పోర్టు ఆఫీసరు అప్పటినుంచీ సస్పెన్షన్‌లో వుండడం, ఎ సి. పి. ఎంక్వైరీలో వుండడం జరిగింది. కొత్తాయన్ను ఎపాయింటు చేశాము యిటీవలనే—5, 6 నెలలు అయింది. ఆయన వచ్చిన తరువాత—he is looking into it

### Development of Industries in the Blocks

261—

* 1 (4821) Q —*Sri V Visweswara Rao* :—Will the hon Minister for Panchayat Raj be pleased to state ·

(*a*) whether any amounts were allotted for each block in the State for development of Industries ;

(*b*) whether the whole amount is being utilised in all the districts; and

(*c*) if so, whether any amount was lapsed ?

*The Minister for Panchayat Raj (Dr. M N Lakshminarasiah*.—(*a*) Yes Sir.

(*b*) A statement showing the amounts allotted and amounts spent during the years 1962-63, 63-64 and 64-65 is placed on the table of the House

(*c*) Consequent on the reorganisation of blocks and abolition of the distinction that hitherto existed among the blocks in different stages, the unspent balances have bee permitted to be utilised and have not lapsed.

---

* Question No. 260 [ * 181(5504) ] not put ond not answered Hence the question and answer are included in the procedings under written answer to questions.

*Statement placed on the Table of the House.*

Statement showing the amounts allotted and amounts spent during the years 1962-63; 63-64 and 64-65, for Development of Industries in the Blocks

| Name of the District | 1962-63 Allotment | 1962-63 Expenditure | 1963-64 Allotment | 1963-64 Expenditure | 1964-65 Allotment | Expenditure |
|---|---|---|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) |
| | Rs. | Rs ,, | Rs | Rs. | Rs | |
| *Andhra.* | | | | | | |
| Srikakulam . | 2,23,400 | 2,01,756 | 2,02,400 | 1,96,497 | 2,83,500 | The expenditure particulars for 1964-65 can be furnished only after the close of the financial year |
| Visakhapatnam | 2,60,100 | 2,44,633 | 2,38,100 | 2,04,165 | 2,18,900 | |
| East Godavri .. | 1,62,700 | 1,35,610 | 1,38.100 | 1,44,257 | 1,77,400 | |
| West Godavari | 1,86,400 | 1,80,089 | 1,94,500 | 1,96,431 | 1,62,600 | |
| Krishna . | 1,79,800 | 1,59,865 | 2,71,900 | 1,73,049 | 1,67,600 | |
| Guntur . | 1,74,700 | 1,45,023 | 1,83,200 | 1,46,469 | 2,62,400 | |
| Nellore . . | 1,61,900 | 1,39,583 | 2,28,600 | 1,84,777 | 2,42,900 | |
| Chittoor .. | 2,64,300 | 2,20,048 | 1,68,100 | 1,21,417 | 1,92,400 | |
| Kurnool . | 2,55,300 | 1,94,375 | 1,95,200 | 1,73,323 | 1,54,100 | |
| Cuddapah ... | 1,66,300 | 1,43,618 | 1,21,200 | 1,50,179 | 1,37,000 | |
| Anantapur .. .. | 1,45,300 | 1,42,317 | 2,07,700 | 1,58,219 | 1,52,000 | |
| Total .. | 21,80,200 | 19,06,867 | 20,99,000 | 18,48,783 | 21,50,800 | |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| *Telengana* | | | | | | |
| Hyderabad .. | 1,20,100 | 1,06,429 | 45,200 | 44,208 | 48,500 | The expenditure particulars for 1964-65 can be furnished only after the close of the financial year. |
| Medak .. | 66,600 | 70,080 | 1,22,700 | 1,17,299 | 1,27,800 | |
| Nalgonda .. | 1,04,000 | 1,17,402 | 1,53,800 | 1,32,396 | 1,21,700 | |
| Khammam .. | 72,100 | 63,607 | 1,42,400 | 83,180 | 1,22,000 | |
| Mahaboobnagar | 1,49,800 | 1,46,734 | 2,09,000 | 1,40,436 | 2,37,200 | |
| Adilabad . | 1,09 400 | 67,995 | 1,22,300 | 1,22,305 | 1,12,800 | |
| Karimnagar . | 1,25,900 | 94,171 | 1,38,000 | 1,30,031 | 1,44,700 | |
| Warangal .. | 1,63,200 | 1,10,116 | 1,44,000 | 1,32,646 | 1,23,300 | |
| Nizamabad .. | 47,700 | 55,657 | 82,800 | 74,567 | 87,100 | |
| Total . | 9,58,800 | 8,32,191 | 11,60,200 | 9,77,068 | 11,25,100 | |
| Andhra .. | 21,80,200 | 19,06,867 | 20,99,000 | 18,48,783 | 21,50,800 | |
| Telengana .. | 9,58,800 | 8,32,191 | 11,60,200 | 9,77,068 | 11,25,100 | |
| Total .. | 31,39,000 | 27,39,058 | 32,59,200 | 28,25,851 | 32,75,900 | |

శ్రీ వి. విశ్వేశ్వరరావు — మంత్రిగారు unspent balances తరువాత subsequent years లో ఖర్చుపెట్టినట్టు చెబుతున్నారు. కాని అసలు 62-63 నుంచి చూస్తేనేగాని కృష్ణా జిల్లా, నెల్లూరు జిల్లా అదేవిధంగా అనంతపురం జిల్లా ఇంకా ఖమ్మం, మహబూబునగర్ జిల్లాలలో చాలా తక్కువ ఖర్చు అయినదండి 62-63 లో తక్కువ ఖర్చు అయింది. 63-64 లో కూడా తక్కువే ఖర్చు అయింది. సరే యింక 64-65 లో expenditure లేదనుకోండి. మరి ఒక ప్రక్క పరిస్థితులను ప్రోత్సహించాలనుకుంటూంటే యిలా తక్కువ ఖర్చు అవడానికి కారణం ఏమిటి ? గవర్నమెంటు ఈ తక్కువ ఖర్చు అవడానికి కారణాలు ఏమైనా ఆలోచించిందా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి — తక్కువ ఖర్చు అవడానికి కొన్ని కారణాలున్నాయి. బ్లాకుల రీ ఆర్గనైజేషను కావడంవల్ల కొంత; అక్కడ పోష్టుచేసిన యిండస్ట్రియల్ ఆఫీసర్సు అక్కడకు పోకపోవడంవల్ల కొంత, తరువాత వారికి టైములో టెక్నికల్ అసిస్టెన్సు అందకపోవడంవల్ల, పీపుల్ కంట్రిబ్యూషను కూడా సరిగ్గా రాకపోవడంవల్ల; రా మెటీరియల్స్ శాంక్షను చేసినా అందిపోవడంవల్ల—ఈ రా మెటీరియల్స్ సమస్య జనరల్ సమస్య—ఈ కారణాల వల్ల కొంత తక్కువ ఖర్చయింది. కాని చాలా తక్కువ ఏమీకాలేదు. ఒక్కొక్క డిస్ట్రిక్టులో పదివేలు, 15 వేలు—ఆ విధంగా ఖర్చుకాలేదు. అంతేకాని మొత్తం మీద బాగానే ఖర్చయింది.

శ్రీ ఎ. సర్వేశ్వరరావు:— "Development of industries in the blocks" అని అన్నారు. ఏ ఏ రకాలైన ఇండస్ట్రీస్ డెవలప్ అవడానికి డబ్బు ఖర్చుపెట్టారండి. ఏ ఏ రకాలైన ఇండస్ట్రీస్ డెవలప్ అవడానికి ఈ మొత్తాలు ఖర్చుపెట్టబడెను.

*Dr. M N. Lakshminarasaiah* :—This is generally for cottage industries, ఆ implements చేయడం, agriculture implements, carpentry, blacksmithy, leather works ఇటువంటి small cottege indutries కే.

శ్రీ కె. రాజమల్లు:—ఈ డబ్బు ఖర్చు పెట్టిన ఫలితంగా ప్రతి block లో ఏదైనా ముఖ్యమైన industries అక్కడ ఉత్పత్తి చేసినట్లు ఏదైనా ఉదహారణలు చెప్పుతారా? ప్రతి జిల్లాలో ఒక block లో?

డాక్టర్ ఎం. ఎన్. లక్ష్మీనరసయ్య:—ప్రతిజిల్లాలో ప్రతిబ్లాకు విషయం నాకు తెలియదు గాని హైదరాబాదు జిల్లా విషయం మాత్రం చెప్పమంటె చెప్పుతాను. ఇబ్రహీం పట్నంలో ఒక blacksmithy ఉన్నది తరువాత రాజేంద్రనగర్ లో agricultural implements వగైరా చేస్తున్నారు. వికారాబాదులోను, శాండూరులోను ఉన్నాయి, మరి మెడిచర్లలో furniture ఉన్నది, హాయాత్ నగర్ లో cycle parts, axils, seats వగైరాకూడా చేస్తున్నారు

శ్రీ పి. శ్యామసుందరరావు (ఆచంట):—పరిశ్రమలలో, ఈ raw material కొరత, తయారైన సరుకుకు market లేకపోవడం అనేది ఇదివరకు నుంచి

మంత్రులు అనేకసార్లు చెప్పుతూ వస్తున్నారు ఈ లోట్లు లేకుండా చేయడం కోసం ప్రత్యేకమైన శ్రద్ధ ప్రభుత్వము ఏమి తీసుకొన్నది.

డాక్టర్ ఎం. ఎన్ లక్ష్మీనరసయ్య — ఈ చేసిన material అప్పుడే consume అవుతున్నాయి. ఈ చిన్న చిన్న implments అవన్నీ అక్కడ క్కడనే Blocks లో consume చేస్తున్నారు. ఈ raw material కొరత, ఈ Blocks లోనే cottage industries కే కాదు, పెద్ద పెద్ద industries కు కూడా ఉన్నది all over India.

శ్రీ ఎం రామగోపాలరెడ్డి (మైదారం).— ఈ మొత్తము ఖర్చు అయింది చూపించినారు, దీనిలో జీతాలకు ఎంత అయింది ? తరువాత actual గా industries కోసం ఎంత ఖర్చు చేశారు ?

*Dr. M. N Lakshminarasayya* —That is a separate question, Sir.

శ్రీ జి. లచ్చన్న — ఈ మిగిలిపోయిన amounts తిరిగి ఖర్చు పెట్ట వచ్చునని అన్నారు. 1962-63 లో మిగిలిపోయినవేమో తిరిగి ఇప్పుడు ఖర్చు పెట్టడానికి వీలు అవుతుందేమో మంత్రిగారు సెలవివ్వగలరా? ముఖ్యంగా 1964-65 allotments చాలాకు ఖర్చు లెక్కలు financial year complete అయితేనేగాని రాదని అన్నారు. 1965 మార్చి 31 తోనే 1964-65 financial year complete అయింది. Current financial year complete కావాలంటే, 31 మార్చి 1966 కు అవుతుంది. ఇప్పుడు ఈ financial year 31 మార్చి 1965 లో complete అయి చేటికి 5 మాసములు కావచ్చింది. మరి ఈ మిగిలి పోయిన allotments మొత్తము తెలుసుకోవడానికి ఏడాదికిపైగా పడితే, అసలు దానిని తిరిగి ఖర్చు పెట్టడానికి ఎన్నాళ్లు పడుతుందనే విషయం మంత్రిగారు సెలవిస్తారా?

డాక్టర్. ఎం. ఎన్ లక్ష్మీనర్సయ్య — ఆ balances ఏమి ఉన్నాయో ఆ లెక్కలు వస్తాయి, ప్రతి Block లో కూడా ఎక్కడెక్కడ ఎంతెంత ఖర్చు అయింది, ఏయే industries లో ఎంత ఖర్చు అయింది, అంటే మరి ఆ గ్రామాల నుంచి లెక్కలురావాలి వచ్చిన తరువాత తెలుస్తుంది, మరి answer లోనే ఉందికదా ! ఆ balance lapse అయ్యేటటువంటి మాటకాదు, తరువాత ఖర్చు పెట్టుకోవచ్చునని, మన రాష్ట్రములో 33 వేల గ్రామాలు ఉన్నాయి మరి అక్కడ నుంచి తేవలెనంటె time పడుతుంది.

శ్రీ జి లచ్చన్న .— ఇప్పుడు 1964 – 65 financial year, 31 మార్చి 1965 తో complete అయింది. మరి ఆ సంవత్సరంలో ఎంత ఖర్చు అయింది, ఎంత మిగిలిపోయింది అనే దానికి ఇప్పుడు 5 మాసాలకుపైన అయిపోయింది. కనుక దీనికి ఏదైనా time limit పెట్టి సకాలములో ఈ లెక్కలు వచ్చేటట్లు చేస్తారా ?

డాక్టర్ ఎం. ఎన్ లక్ష్మీనరసయ్య :— ఆలోచిస్తాము.

శ్రీ కె. రాజమల్లు :—ఇవన్నీ cottage industries అని చెప్పినారు ఏయే జిల్లాలలో ఏయే industries పెట్టుకోడానికి ఏయే material available గా ఉందో దాన్ని గురించి మొత్తము ఏమైనా పథకాలు ఉన్నాయా? ఉంటె ఆ వివరాలు మంత్రిగారి దగ్గర ఉన్నాయా?

డాక్టర్ ఎం. ఎన్. లక్ష్మీనరసయ్య :—పథకాలు ఉంటాయండీ ఏ district లో ఏ raw material ఉందో కావాలంటె పెద్ద భోగట్టా తెప్పించాలి. ప్రత్యేకమైన ప్రశ్న వేస్తే, తెప్పిస్తాను.

శ్రీ కె రాజమల్లు :—ఈ డబ్బు allotment విషయంలో, మా ఆదిలాబాదు జిల్లాకు 1,12,800 రూ॥లు డబ్బు ఎవరికి ఇచ్చినారో తెలియదు. అదిలాబాదుజిల్లా M L As. అంతాకూడా ఇక్కడనే ఉన్నాము, అక్కడ ఏమీ ఖర్చుపెట్టలేదు, అక్కడ ఏమీ industries లేవు దానికి మంత్రిగారు సమాధానం చెప్పుతారా?

డాక్టర్ ఎం ఎన్ లక్ష్మీనరసయ్య :—మరి ఖర్చు అయినట్లు ఇక్కడ report ఉన్నది. ప్రత్యేకంగా details తెప్పించమంటే తెప్పిస్తాను ఆ జిల్లాది.

శ్రీ కె రాజమల్లు :—ఆ details తెప్పించి Table మీద పెట్టించాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :—ఆ details తెప్పించి Table మీద పెట్టండి.

శ్రీ వి శ్రీకృష్ణ :—ఇప్పుడు ఈ cottage industries విషయంలో, పెద్ద పెద్ద industries కు raw material shortage ఉంటుందని చెప్పనక్కరలేదు. కాని rural areas లో గ్రామాలలో ఏదో పని కల్పించడానికి, ఇట్లాంటి industries పెడుతున్నప్పుడు Raw material position, marketting ఈ రెండూ ప్రధానంగా ఆలోచించిన తరువాత అట్లాంటి పరిశ్రమలు నెలకొల్పడానికి ప్రయత్నంచేస్తారా? ఆ డబ్బు అక్కడ సక్రమంగా వినియోగపరచే విధంగా ఆలోచిస్తారా ప్రభుత్వము?

డాక్టర్ ఎం. ఎన్. లక్ష్మీనరసయ్య :—Raw material ఇవన్నీ చూచుకొనిన తరువాతనే industries పెడితే బాగుంటుందంటె, ఇప్పుడు పెద్ద పెద్ద industries కొన్ని పెట్టినాము. Raw materials వస్తుందనే పెట్టినాము. కాని ఈనాడు అది దొరకక అతి suffer అవుతున్నాము. కాబట్టి raw material దొరుకుతుందనేటటువంటి అంచనాతోనే ఇవన్నీ వేస్తున్నాము మరి raw material position చెడవచ్చును. We cannot help it.

శ్రీ వి. విశ్వేశ్వరరావు :— ఇవన్నీకూడా cottage industries అండీ, కాబట్టి local గా available raw material వాటికి ఎక్కువగా వినియోగించి చేయించడం మంచిది. పెద్ద పెద్ద industries విషయం ఆలోచించవలసిన అవసరంలేదు. అందువల్ల locally available raw material ను ఉపయోగించి అక్కడ కుటీర పరిశ్రమలు ఏమైనా స్థాపిస్తారా? ఇప్పుడు ఏదో potteries, cobblery ఇటువంటివి తప్ప అంతకంటె ఏమీ జరగడంలేదు. కాబట్టి locally available material ను ఉపయోగించి పరిశ్రమలు పెట్టించడానికి ప్రభుత్వము ఆలోచిస్తారా?

డాక్టర్ ఎం ఎన్ లక్ష్మీనర్సయ్య — సాధ్యమైనంతవరకు locally available material తోటే పెడుతున్నాము. కాని iron and steel కూడా అవసరం ఆ implements చేయాలంటే, మరి iron and steel బయటనుంచి తీసుకురావలిసి వుంటుంది.

శ్రీ జి లచ్చన్న — ఎక్కడైనా బ్లాకులలో industries ను ప్రారంభించిన వెంటనే ముగింపు కూడా అయిపోతున్నాయి. ఉదాహరణకు మా బ్లాకులో, మొట్టమొదట్లో 62-63 లో ప్రారంభించినవి, carpentry, buildings 1½ ఏడాది కూడా ఉండకుండా break అయి ఆ industry పూర్తి అయిపోయిన సందర్భాలు ఉన్నాయి. అందువల్ల ప్రారంభించిన units ఎంతవరకు పనిచేస్తున్నాయి, వాటి progress ఏవిధంగా ఉన్నది? Progress లేనప్పుడు దానిని revive చేయడానికి ప్రభుత్వము ఏదైనా చర్య తీసుకొంటుందా?

*Mr. Speaker:—* I do not know about Telangana. So far as Andhra is concerned, I know there is one very good flourishing cottage industry. Except that one I don't think there is any other cottage industry (LAUGHTER)

శ్రీ వి శ్రీకృష్ణ —ఇప్పుడు నేను అడిగింది ఏమిటంటే ఈ industries పెట్టడంలో, ఏదో కొంచెము fancy గా పెట్టడం కాకుండా, industries పని చేయాలి దానికి మొట్టమొదట కావలసినటువంటిది raw material availablityని దృష్టిలో పెట్టుకొని ఆ పరిశ్రమను అక్కడ locate చేయడం అనేటటువంటిది అవసరము ఆ దృష్టితో ఇప్పుడున్న పరిస్థితిని ఆలోచించి revive చేసుకొనిన తరువాత, అది పెట్టేటప్పుడు కాస్త availability of raw material, marketting ఈ రెండు facilities అక్కడ వుండేవిధంగా ఆలోచించి అట్లాంటి పరిశ్రమను పెట్టేటట్లు ఆలోచిస్తారా ?

డాక్టర్ ఎం. ఎన్. లక్ష్మీనరసయ్య —అదే విధంగా చేస్తున్నాము ఇదివరకు. ఇకముందుకూడా ఆదేవిధంగా చేస్తాము.

శ్రీ పి రాజగోపాలనాయుడు :- అధ్యక్షా ! ఈ పైలట్ ప్రాజెక్ట్సు కరువు ప్రాంతాలైన రాయలసీమ మొదలైన ప్రాంతాలలో తీసుకుని చేయడానికి ప్రయత్నం చేస్తారా ?

డాక్టర్ యమ్ యన్. లక్ష్మీనరసయ్య —అన్ని డిస్ట్రిక్ట్సులోను బాక్‌వర్డ్ ఏరియాస్ తీసుకుని చెస్తున్నాము. చిత్తూరులో అన్నింటికన్న ఎక్కువ ఉన్నవి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —ఈ పైలట్ ప్రాజెక్ట్సుక్రింద తీసుకుని చేస్తున్న ప్రోగ్రాం ఏమిటి ?

Dr. M N Lakshminarsiah ·— The objects of the programme are twofold · (1) maximum and best utilisation of rural man power for purposes of development and creation of community assets, and (2) increasing productivity of labour, particularly in agricultural sphere so that larger employment possibilities could be provided to rural population.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — ఏ ఏ బ్లాకుల్లో ఏమేమి స్కీములు తీసుకుని చేస్తున్నారు ?

Dr. M. N. Lakshminarsiah :— Under this programme, the following schemes are eligible for financial assistance; minor irrigation works, roads of vital importance to villages especially market roads, community irrigation wells, soil conservation, land reclamation, afforestation, field channels, pisciculture

శ్రీ డి. సీతారామయ్య (మదనపల్లి) :—చిత్తూరుజిల్లా ఊమప్రాంతంలోని ఏఏ బ్లాక్సులో యీ స్కీములు ప్రవేశపెట్టారు ?

డాక్టర్ యమ్ యన్. లక్ష్మీనరసయ్య —పులిచెర్ల, చంద్రగిరి, చినగొట్టిగల్లు, తంబళ్ళపల్లి, మదనపల్లి, పలమనేర్, వాయల్‌పాడ్, కాళహస్తి.

శ్రీ జి సి. వెంకన్న (ఉరవకొండ) :— మావద్ద యీ ప్రాజెక్టుక్రింద 3 కమ్యూనిటీ వెల్సు ఉన్నవి రెండు తీసుకున్నారు. పని జరుగుతున్నది. కాని కమ్యూనిటీవెల్సు తీసుకోవద్దని ప్రభుత్వం ఉత్తర్వువేసింది. అందువల్ల ఆ డబ్బు నిలవవుండిపోయింది కమ్యూనిటీవెల్సు తీసుకొనుటకు పంచాయితీ సమితి తీర్మానం ఉన్నది. ఆ వెల్సుకొరకు అయితే ఆ డబ్బు అంతా ఖర్చు పెడతామని హామీ యిస్తున్నాను.

డాక్టర్ యమ్ యన్ లక్ష్మీనరసయ్య :—ఇదివరకు కమ్యూనిటీ వెల్సుకు బాన్ ఉన్నది ఇప్పుడు ఆ బాన్ (ban) తీసివేశాము.

శ్రీ జి సి వెంకన్న —పాతవి తీసుకొన్నవి కంటిన్యూ చేయమన్నారు. కొత్తవి తీసుకోవద్దని ఇన్‌స్ట్రక్షన్సు వున్నవి

శ్రీ పి సుబ్బయ్య — పైలట్ ప్రాజెక్టుకొరకు స్టాఫ్ కొంత ఉన్నది. దీనికి రెండు లక్షలు కేటాయించినప్పుడు ఆ కార్యక్రమం నిర్వహించడానికి స్టాఫ్ తగినంతలేదు. అందువల్ల ఆ డబ్బుకూడ ఖర్చుకాకుండ వున్నది. స్టాఫ్‌ను అధికం చేస్తారా?

డాక్టర్ యమ్. యన్. లక్ష్మీనరసయ్య — స్టాఫ్ లేని మాట వాస్తవము. ఎక్‌స్ట్రా స్టాఫ్ వేస్తున్నాము డబ్బు ఖర్చు అయ్యే ఆశ వున్నది.

శ్రీ పి. బాపయ్య (తిరువూరు) — పైలట్ ప్రాజెక్టుక్రింద ఏ బ్లాకులోనైనా పని బాగా జరగకపోతే ఆ బ్లాకు మినహాయించి యింకొక బ్లాకుకు యివ్వడానికి అవకాశం ఉన్నదా ?

డాక్టర్ యమ్. యన్. లక్ష్మీనరసయ్య — జిల్లా పరిషత్తువారు చెబుతున్నారు—ఫలానా బ్లాకును డిలీట్ చేయాలని. అక్కడనుంచి ఎలాటి ఎంకరేజ్‌మెంటు రావటములేదు కనుక న్యూ బ్లాక్సుకు యివ్వాలని రికమెండేషన్సు వస్తున్నవి.

శ్రీ యమ్. రాంగోపాల్‌రెడ్డి —ఈ స్కీము బాగానే ఉన్నదిగాని అక్కడ జరిగే పని ప్రభుత్వానికి శాటిస్‌ఫ్యాక్టరీగా వున్నదా ?

Dr M N Lakshminarasiah :—Not very satisfactory అనిచెప్పాను

శ్రీ తెన్నేటి విశ్వనాథం :—ఉరవకొండ సమితిని డీలీట్ చేయవలసినదని జిల్లా పరిషత్‌వారు రికమెండ్ చేశారన్నారు. కొత్తయాక్ట్‌వచ్చిన తరువాతనా, రాకముందా ?

డాక్టర్ యమ్ యన్ లక్ష్మినరసయ్య.—రీ-ఆర్గనైజేషన్ అయినతరువాత నంటారా ?

శ్రీ తెన్నేటి విశ్వనాథం —అంతకు పూర్వమా ?

డాక్టర్ యమ్. యన్ లక్ష్మినరసయ్య — అంతకుపూర్వం రికమెండ్ చేశారు. డిలీట్ చేయమన్నారుగాని we have not taken any action అదే డిస్ట్రిక్టులో యింకొన్ని సమితులు రికమెండ్ చేశారు.

శ్రీ జి. లచ్చన్న — కోస్తా ప్రాంతాలలో ఉన్న విల్లేజెస్ యొక్క ఎకనామిక్ అండ్ సోషల్ డెవలప్‌మెంట్ గురించి ఫిషర్‌మెన్ అభివృద్ధికి రోడ్డు గాని, కమ్యూనిటీ వెల్సుగాని, ఇంకేవైనా స్కీమ్సు ఇంప్లిమెంటు చేయడానికి ఉన్నవా ? శ్రీకాకుళం జిల్లాలో ఏమైనా ఉంటే సెలవివ్వగలరా ?

డాక్టర్ యమ్ యన్ లక్ష్మినరసయ్య —శ్రీకాకుళం జిల్లాలో 7 బ్లాకుు ఉన్నవి. కోటబొమ్మాళి, రణస్థలం, మందసా, టెక్కలి, నర్సన్నపేట, పాచిపెంట, సాలూరు. ఫిషర్‌మెన్ అక్కడ ఉన్నారో లేదో లచ్చన్నగారికే తెలియాలి. వారుకూడ జిల్లాపరిషత్తు లెవెల్‌లో మెంబరుగా ఉంటారుగనుక ఆ బాక్‌వర్డ్‌గా ఉన్నవారికొరకు ఫోర్సు యూజ్‌చేస్తే మాకు అభ్యంతరంలేదు. వోకల్‌ఫోర్సు.

శ్రీ కె రాజమల్లు — ఎక్స్ట్రా స్టాఫ్ వేస్తామన్నారు, న్యూరిక్రూట్సా ? ఇప్పుడున్న ఎక్స్టెన్షన్ ఆఫీసర్సు పనిలేకుండ ఉన్నారు. వారినే పెడతారా?

డాక్టర్. యమ్. యన్ లక్ష్మినరసయ్య .—ఇంజనీరింగ్ స్టాఫ్ కావాలి.

శ్రీ తెన్నేటి విశ్వనాథం :— లచ్చన్నగారిని ఫోర్సు యూజ్ చేయవచ్చునన్నారు, అదేమిటి ?

area లో వున్న రైతులు తప్పనిసరిగా చిత్తూరుకు తెచ్చి అమ్ముకోవలసి వుంటుంది. మామూలుగా రైతులు చిత్తూరుమీదుగా వెల్లూరు మార్కెట్టుకు పోతుంటారు వెల్లూరులో మార్కెట్టు చాలా కాలం క్రిందటనే establish అయివుంది. అక్కడ రేట్సు flexible. ఒక్కొక్కసారి అక్కడ వారి rates ఎక్కువగా వుండవచ్చు అటువంటప్పుడు రైతులు సరుకును నెల్లూరు తీసుకుపోయి అమ్ముకునేదానికి లేదు. కాబట్టి ఈ మార్కెట్టు పెట్టినందువల్ల రైతులకు ఏ విధముగానూ లాభంలేదు. నేను చెప్పేది ఏమి అంటే ఒక రాష్ట్ర సరిహద్దుల్లో వుండే మార్కెట్సు ఏవి అయితే publish చేశారో వాటి ద్వారా ఇతర రాష్ట్రాలకు రైతులు తీసుకుపోయే దానికి వీలు వుండాలి. , అలా తీసుకు వెళుతున్నప్పుడు ఈ మార్కెట్టుకు fees కట్టవలసిన అవసరం వుండకూడదు. యిక్కడ labour fees కూడా తీసుకుంటున్నారు అది చాలా తప్పు, తరువాత మార్కెట్లు యేర్పాటు చేస్తున్నారు గాని అక్కడ auction వేస్తున్నారు అక్కడ వున్నటువంటి వ్యాపారస్తులు 1 పైస, 2 పైసలు, 3 పైసలు వేలం పెడుతున్నారు. మళ్ళీ వాళ్ళు devide చేసికొంటున్నారు అటువంటప్పుడు వాళ్ళకు advantage ఏమీ లేకుండా వున్నది. రైతులు మార్కెట్టుకు సరుకు తీసుకు వెళ్ళినప్పుడు అక్కడ వాళ్ళకు ఏ విధమైన సౌకర్యములు లేవు తెచ్చిన సరుకును ధర పెరిగేవరకు ఒకటి రెండు రోజులు దాచుకొనేదానికి godowns సౌకర్యములు ఏమీలేవు. కనుక రైతులు మార్కెట్టులోకి తెచ్చి అమ్మాలనే విషయం సరి అయింది కాదు. రైతులు అన్ని వస్తువులను ఎక్కడైనా అమ్ముకోడానికి వీలు వుండాలి. ఆ హక్కు వారికి వుండి తీరాలి Notified area లో తప్ప యింక ఎక్కడా కూడా sales and purchases జరుగకూడదంటే అది చాలా తప్పు. Marketing Committees కు elections జరిపేది కష్టం అని చెపుతున్నారు. అది కొంతవరకు నిజమే. కాని ఈ ప్రభుత్వంమీద మాకు confidence లేదు. వాళ్ళు తమ యిష్టంవచ్చినవాళ్ళను నామినేటుచేస్తారు. ఉదాహరణకు sugar factories లో Board of trustees ను nominate చేసినారు. అందులో అందరిని కాంగ్రెసువాళ్ళనే వేసుకున్నారు అందరు ఒకేపార్టీకి చెందినవారు వున్నప్పుడు వాళ్ళు ఏమిచేసినా చూసేవాళ్ళు, అడిగేవాళ్ళు వుండరు. వాళ్ళు తమ యిష్టం వచ్చినట్లు ప్రవర్తించేదానికి వీలు అవుతుంది. కనుక వేరే పార్టీవారుగాని లేదా వేరే దృక్పథం వున్నవాళ్ళకుగాని ఏమాత్రం చోటులేకపోయినట్లయితే మార్కెటింగ్ కమిటీస్ యొక్క functioning సక్రమంగా లేనప్పుడు దాన్ని check చేసేదానికి వీలువుండదు. అందుచేత nomination అంగీకరించేదానికి మేముసిద్ధంగాలేము ‹'No person shall, within a notified area, set up, establish or use.. any place for storage, as per the Law Commission " అని అన్నారు దీనిప్రకారం మాయింట్లో నేను వెల్లంగనుక దాచుకుంటే అది తప్పుక్రిందకువస్తుంది. నేను పండించుకున్న వెల్లాన్ని నేను స్టోరుచేసుకునేదానికి గాని, use చేసుకునేదానికిగాని లేదు. తగినంత ధర వున్నా లేకపోయినా రైతులు సరుకంతా మార్కెట్టులో పెట్టవలసివుంటుంది. కనుక ఈ క్లాజును suitable గా amend చేస్తే తప్ప రైతుకు మేలుకలుగదు. Notified market

Area కు వచ్చినట్లయితే, అక్కడ మార్కెట్టులోకిరాకుండా మిగతా ప్రాంతంలో అమ్మకంచేయికూడదు. ఇది రైతుకు చాలా నష్టదాయకం గనుక దీన్ని amend చేయాలని కోరుతున్నాను

తరువాత ఈ మార్కెటింగ్ కమిటీ ఫండు create చేయడంవల్ల Municipalities, Local Boards మార్కెట్సు establish చేసే వీలులేదు. ఇక ముందు establish చేసేదానికి లేకపోయినా యింతకుముందు establish అయిన వాటిమాట ఏమిటి అని ప్రశ్నిస్తున్నాను. వాటికి compensation యిస్తామని అంటున్నారు అదైనా 1/10th కంటే ఎక్కువగా యివ్వమని చెప్పినారు. అదికూడా 10 ఏండ్లవరకూ మాత్రమే యిస్తామనీ, అంతకంటే ఎక్కువకాలం యివ్వమనీ అంటున్నారు. అది చాలాతప్పు ఇప్పుడు మార్కెటింగ్ పెరుగుతున్నది రోజురోజుకూ పెరుగుతున్నది. మార్కెటింగ్ పెరిగినకొలదీ లోకల్ బాడీస్‌కు ఎక్కువ ఆదాయం వస్తుందికదా ! ఇప్పుడు దీని ప్రకారం మార్కెట్సువల్ల వచ్చే ఆదాయం మునిసిపాలిటీవాళ్ళకు వెళ్ళే అవకాశం లేకుండాపోతున్నది. మునిసిపాలిటీస్ ఆదాయంతగ్గించేస్తే మళ్ళీ వాళ్ళకు resources కల్పించడం కష్టం. వాళ్ళు మళ్ళీ వేరే పన్నులు పెంచవలసిన అగత్యం ఏర్పడుతుంది కనుక యిక ముందుపెరుగబోయేది కాకపోయినా కనీసం యిప్పుడు వున్నది అయినా వాళ్లకు యివ్వాలి టోల్‌గేట్స్ తీసేశారు. ఆంధ్రలో అది ఎప్పుడో తీసేశారు. తెలంగాణాలో యిప్పుడు తీసేశారు ఈ టోల్‌గేట్సు తీసివేయడంవల్ల లోకల్ బాడీస్‌కు వస్తున్న నష్టమును compensation రూపంలో ఆ లోకల్ బాడీస్‌కు యిచ్చేదానికి ప్రభుత్వం ఒప్పుకున్నది. అలాగే యిప్పుడుకూడా ఈ మార్కెటింగ్ బిల్లువల్ల లోకల్‌బాడీస్‌కు వచ్చేనష్టాన్నికూడా ప్రభుత్వం యిచ్చేదానికి ప్రయత్నం చేయాలి. ఆ టోల్‌గేట్సు తీసేసినప్పుడు లోకల్‌బాడీసుకు compensation యిచ్చేదానికి ప్రభుత్వం అంగీకరించిన విధంగానే యిప్పుడుకూడా యిచ్చేదానికి ఒప్పుకోవాలి

తరువాత మార్కెట్‌కు పోయే సరుకుపై నూటికి 50 పైసలు ఫీజు వసూలు చేస్తున్నారు అదికూడా చాలా తప్పు. ఆ ఫీజు ఎట్టి పరిస్థితిలోనూ 4, 5 అణాలకంటే ఎక్కువ వుండడానికి వీలులేదు. ఈ విషయంలో కూడా ప్రభుత్వం తప్పక ప్రయత్నం చేయాలి. ఈ మార్కెటులో పనిచేసే హమాలీస్ అని వున్నారు. వాళ్లస్థితి ఏమిటో తెలియకుండా వుంది. వాళ్లగురించి యీ బిల్లులో ఏమీలేదు. దీన్నిగురించి shops and establishments శాఖ ఉద్యోగులకు చెబితే యీ హమాలీస్ casual labour కనుక వీళ్ళు shops and Establishment Act క్రిందకు రారు అని చెబుతున్నారు. ఈ హమాలీస్‌కు సంబంధించిన ప్రాబ్లెమ్ సాల్వు చేసేదానికి ఒక కమిటీని వేసినామన్నారు. కాని ఆ కమిటీ ఏంచేసినదో, అది రిపోర్టు యిచ్చినదీ, లేనిదీకూడా తెలియడం లేదు. దీని విషయమై మంత్రిగారు ఈ సందర్భంలో చెప్పివుంటే బాగుండేది. వారు కూడా ఏమీ చెప్పలేదు. ఈ హమాలీస్ అంటే తూనికలు, కొలతలు అవి జరిపేదివాళ్లే. వాళ్లకు తగురక్షణ కల్పించబడాలి. ఇప్పటికే వాళ్లు చాలా

ఆందోళన చెందుతున్నారు. కనుక ప్రభుత్వం వాళ్ల విషయమై శ్రద్ధవహించి, వాళ్ళ service conditions, అవి stabilise చేయకపోయినట్లయితే వాళ్లుచాలా యిబ్బందులకు లోనుకావలసి వుంటుంది. మార్కెట్లును సక్రమంగా నడిపేదానికి హమాలీసు విషయమైకూడా ప్రభుత్వం ఒక నిర్ణయం చేయవలసి వుంటుంది.

శ్రీ ఎ రామచంద్రారెడ్డి —అధ్యక్షా, ఈ ఆంధ్రప్రదేశ్ మార్కెట్స్ బిల్లు ఏదైతే ఉన్నదో, ఇది చాలా కాలము తరువాత మా ముందు వస్తున్నది. హైదరాబాదు ప్రభుత్వము ఉన్నప్పుడే, 1954 సంవత్సరంలో అప్పుడు ఒక Adhoc Committee ఒకటి ఏర్పాటుచేయడం జరిగింది. ఆ committee సమగ్రంగా పరిశీలించి ఒక రిపోర్టు ఇవ్వడం జరిగింది. ఆ తరువాత 1957 లో ఆంధ్రప్రదేశ్ వచ్చిన తర్వాత అప్పుడు ఒకconference of all Marketing Committees in the State జరిగింది తరువాత 1961 లో ఒక బిల్లు తీసుకువచ్చి దానిని Joint Select Committee కి అప్పజెప్పారు ఆ తరువాత అసెంబ్లీ రద్దుఅయి, దానితో ఈ బిల్లు కూడా రద్దు అయిపోయినట్లు లెక్కలలోకి వచ్చింది తరువాత 62 లో ఎన్నికలు అయిన తరువాత, బిల్లు తయారై ఈనాడు 1965 లో, మూడు సంవత్సరముల తరువాత మనముందుకు వస్తున్నది. ఈ విధంగా ఈబిల్లు చట్టము కావడానికి 1954 నుంచి 1964 వరకు, 10 సంవత్సరముల కాలము పట్టిందంటే, మరి ఇది అమలులోకి వచ్చేవరకు ఈ ప్రభుత్వము ఉంటుందో లేదో చెప్పలేము ఈ విధంగా ఒక మామూలు చట్టము చేయడానికే 10 సంవత్సరములు పట్టిందంటె, ఇది క్షమించరాని విషయం. ఈ Market Committees అనేవి అసలు ఈ agricultural produce, livestock యొక్క purchase and sale ను regularise చేయడాని కొరకు ఏర్పాటుచేసినారు. అసలు ఈనాడు రైతు చేతిలో ధాన్యం వచ్చేటప్పటికి ఆ పండించేటటువంటి రైతుకు ధాన్యం ధర చాలా తక్కువగా వస్తున్నది. కాని వ్యాపారస్తులు, వర్తకులు బాగా black market లో అమ్ముకొంటున్నారు. పండించే రైతుకుమాత్రం తన ధాన్యానికి guarantee ఎక్కడలేదు. ఈ purchase and sales ను ఏదో regularise చేస్తామని అంటున్నారు. మరి ఇందులో ఏమున్నది. కొండను త్రవ్వి ఎలుకను పట్టినట్లు ఈ చట్టము పది ఏళ్ళనుంచి వస్తున్నది. వారు Law Commission కు పంపించారు మరి Joint Select Committee లో మొత్తము మద్రాసులో ఉండే చట్టాన్ని అంతా చూచారు. మొత్తం అంతా చూచినతరువాత ఏమి ఉన్నదయ్యా అంటే, 12 గురితో లేక 16 గురితో ఒక కమిటీ వుంటుంది అందులో 50 per sent ప్రభుత్వము nominate చేస్తుంది 50 per sent లో ఒక Agriculture Officer ఉంటాడు, Co-operative Inspector ఉంటాడు, తరువాత warehousing కు సంబంధించిన ఒక అతను ఉంటాడు ఇద్దరుఏమో వర్తకుల ప్రతినిధులు ఉంటారు, ఇద్దరుగాని, ఒకరుగాని, మొత్తం 12 మంది ఉంటె, వారు ఆరుగురు ఉంటారు. ఆ ఆరుగురిలో ముగ్గురు ప్రభుత్వోద్యోగులు, ముగ్గురు వర్తకులు ఉంటారు. ఆరుగురు ఏమో రైతు ప్రతినిధులు. వీరిని nominate చేసేది ఎవరు? ఏ బలరామిరెడ్డిగారో nominate చేస్తారు. భువనగిరిలో Marketing Committeeఉన్నది. ఇప్పుడు అది

మీరు పెట్టింది కాదు. నైజాము ప్రభుత్వము ఉన్నప్పటిది. ఆ ప్రభుత్వము ఉన్నప్పుడు అన్ని పార్టీలవారు ఏ రాజకీయాలు లేకుండగా అందరు అందులో ఉంటూ ఉండెది. బలరామిరెడ్డిగారు మంత్రి అయిన తరువాత, మూడుసంవత్సరాల క్రిందట ఒక Congress group కు సంబంధించినటువంటి పురుషోత్తమరెడ్డి group కు మొదట ఆరుగురు ఉంటూఉండేవారు, ఆ ఆరుగురిని ఒక కలం పోటుతో రద్దుచేసేసి ఇంకొక లక్ష్మారెడ్డికి సంబంధించన group వారిని ఆరుగురిని ఎక్కించారు ఇప్పుడు మొన్ననే 2, 3 మాసముల క్రిందట పురుషోత్తమరెడ్డి గ్రూప్ ఆరుగురు ఎక్కారు ఈవిధంగా ఒకసారి ఒక గ్రూప్, ఒకసారి ఒక గ్రూపు అధికారాలు తీసుకొంటున్నారు. మొత్తం ఆంధ్రప్రదేశ్‌లో 20 జిల్లాలలో ప్రతి తాలూకాకు 1 లేక 2 చొప్పున markets ఉంటాయి. అందుకని చెప్పి ఈవిధంగా పంపించాలనే ఉద్దేశంతో ప్రభుత్వము ఈవిధంగా nomination చేసే టటువంటి అధికారం తీసుకొంటున్నది ఏ పరిస్థితులలోను ఆవిధంగా తీసుకో డానికి వీలులేదు, పోనీ ఎన్నికలు జరుపుదామంటె అది చాలా కష్టతరమైన పని. ఎన్నికలు అవసరంలేదు, ఈ పంచాయితీ సమితులుఉన్నాయి. ప్రతి తాలూకాకు 1 లేక 2 పంచాయితీ సమితులు ఉన్నాయి. పంచాయితీసమితులలో సర్‌పంచ్‌లు ఉంటారు. కనీసం వాళ్ల ప్రతినిధులను, నలుగురినిగాని, అయిదుగురిని గాని, రైతు ప్రతినిధులు అయినవారు, 40 మంది, 50 మంది, పంచాయితీ సమితిలో ఉండేవారు ఎన్నుకొని వారి ప్రతినిధులను పంపిస్తే కనీసం కొంతవర కైనా ప్రాతినిధ్యం ఉంటుంది, అట్లాఉంటె, ప్రతిపక్షాలకుగాని, లేక Congress లో రెండు గ్రూపులుఉన్నా, లేక మూడు గ్రూపులుఉన్నా, మొత్తం అందరికి ప్రాతినిధ్యంఉంటె ఈ విధంగా రాజకీయాలు జరగకుండా ఉంటుంది కాని ఇది వయోజన వోటింగుద్వారా ఎన్నిక కావడం అది సాధ్యం అయ్యే పనికాదు. కనుక కనీసం అందులో ప్రాతినిధ్యం ఈవిధంగా ఉంటె బాగుంటుంది. మంత్రి గారు ఇష్టంవచ్చినటువంటి మనిషిని పెట్టకుండా, ఆ మంత్రిగారు పోగానే ఇంకొక మంత్రిగారువస్తే, ఆ మంత్రికి ఇష్టంవచ్చిన మనిషిని ఎన్నుకొని పెట్టుకొంటారు గత మూడుసంవత్సరాలుగా ఈ విధంగా జరుగుతున్నది. అందుకని చెప్పి ఈ nomination పద్ధతికి స్వస్తి చెప్పవలెనని కోరుతున్నాను. ఈ చట్టములో 50 per cent nomination ప్రభుత్వానికి అధికారము ఇచ్చినటువంటిది, అది సరిఅయినది కాదు కనీసం పంచాయితీ level లో, ప్రతితాలూకాలో కనీసం 1 గాని, 2 గాని Market Committee లో ఉంటె, అందులో పంచాయితీ సమితిలో ప్రతినిధులు ఉంటె బాగుంటుందని, ఆవిధంగా ఈ చట్టము కనీసం Joint Select Committee కి పోయినప్పుడుగాని మంత్రిగారు ఇది దృష్టిలో పెట్టుకొని ఈమాత్ర మైనా మార్పుతీసుకురావలెనని కోరుతున్నాను. అదేవిధంగా M.L As కు చాలా బాధ్యతఉన్నప్పటికీ, కనీసం ఆ తాలూకాలోగాదు, district headquarters లో marketing అంతా regular గా జరుగుతున్నదా, ఏవిధంగా జరుగుతుందని కనీసం చూడడానికి అవకాశం ఉండేవిధంగా ఆ M.L As అక్కడ attend చేయాలి. అది వ్యాపారస్తులే కాకుండా, ఎప్పుడు పడితే అప్పుడు, ఆ committee సమా వేశమప్పుడు M. L. As కు తెలిపితే, M. L As పోయే విధంగా అందులో

అవకాశము కలిగించవలసిన అవసరం ఉన్నదని భావిస్తున్నాను. అదే విధంగా ఈనాడు ఈ ఆరుగురిలో, ముగ్గురు ప్రభుత్వాధికారులు ఉండడం అవసరము, Agricultural Officer, Co operative Inspector తరువాత warehouse వాళ్లు ఆ ముగ్గురు అవసరం. ఆ ముగ్గురు తప్ప మిగిలినవాళ్లు నేను ఇప్పుడు చెప్పిన ప్రకారంగా ఎన్నిక ద్వారా ఉండాలని కోరుతున్నాను. అదే విధంగా ఈనాడు Market Committee కి చట్ట ప్రకారం market ఏర్పడిన తరువాత మొట్ట మొదటి సంవత్సరం ప్రభుత్వం nominate చేస్తుందట, పోనీ, ఇది లక్షల రూపాయలు ఖర్చు అవుతుందా, వేలకు వేలు voters ఉన్నారా అంటే అదేమీ లేదు. కాని ఈ చట్టము అమలులోకి రాంగానే ప్రభుత్వమే nominate చేస్తుందని ఉన్నది, అది సరిఅయినది కాదు. ప్రతి market లో 20 మంది, 30 మంది, 40 మంది వర్తకులు ఉంటారు. ఆ వర్తకులు కలసి ఈ ముగ్గురిని ఎన్నుకొంటారు. అదే ప్రకారంగానే ప్రభుత్వము అంగీకరిస్తే తరువాత మామూలుగానే ఆ ఎన్నికలు అయిపోతాయి. తరువాత Market Committees కొంతవరకు అయినా సక్రమంగా పని చేయగలుగుతాయి. అందుకని మొట్టమొదటలో ఈ చట్టము అమలులోకి రాగానే ప్రభుత్వము nominate చేసే పద్ధతి అది సరిఅయినది కాదు. మొట్టమొదట ఇది ఏర్పడగానే ఎన్నికలు జరిపే విధంగా ఇందులో sections తీసుకరావలెనని కోరుతున్నాను. అదే విధంగా Chairman ను లేక Vice-Chairman ను ప్రభుత్వము తొలగిస్తుందని ఉన్నది, అసలు వున్నదే తొమ్మిది మంది, ఆ 9 మంది ఎవరు అంటె, ప్రభుత్వ తొత్తులే ఉంటారు. ప్రభుత్వము ఎట్లా చెపుతే అట్లా వినేవాళ్లే ఉంటారు, అటువంటి దానిని కూడా మీరు రద్దు చేస్తామంటే ఏమైనా అర్థం ఉన్నదా? ఈ democracy ఎక్కడ ఉంది, ఏమైపోతుందని ఆలోచిస్తున్నారా? అందుకని ప్రెసిడెంటునుగాని, Vice-President ను గాని తొలగించేటటువంటి అధికారము ఈ చట్టములో ఉన్నటువంటిది అది సరిఅయినదికాదు. అది మామూలుగా 8 మందితోనో, 12 మందితోనో ఉంటే, అందులో Chairman మీద విశ్వాసం లేకపోతే ఈ democracy అనేది ఉండదు. అందుకని అది సరిఅయినది కాదు. ఈ విధంగా మూడు సంవత్సరాల కాలం ఉంటుంది దీని వ్యవధి. ఒక సంవత్సరం పెట్టించవచ్చునని అంటున్నారు. ఎందుకయ్యా, ఒక Marketing Superintendent ఉంటారు, ప్రతి తాలూకా head quarters లో అదే విధంగా జిల్లాకు Marketing Officers ఉంటారు. ఆంధ్ర ప్రదేశ్ లో ఒక Marketing Director ఉంటారు. వీరందరు ఏమి చేస్తారు. గడ్డి కోస్తారా లేక ఈగలు తోలుకొంటూ కూర్చొంటారా, అందుకని regular గా ఆరు మాసాల మొదలే ఎన్నికలు జరపాలని, ఈ విధంగా ఆదేశాలను ఇవ్వాలి. ఆ ఆదేశాలను వాళ్లు పాటిస్తారు. ఇది అనవసరంగా సంవత్సరానికి మరి ఇంకొక సంవత్సరం పొడిగించవద్దని, అది అవసరం లేదని, అదే ప్రకారంగా Marketing Committee కి Chairman గాని, లేక Marketing Superintendent ఉంటారు. ఇప్పుడు తెలంగాణాలో అమలులో ఉన్నది. ఆయన ఉంటాడు. Regular గా గనుక కమిటీని పిలవకపోతే Director ను పిలవాలి అంటున్నారు. ఆయన ఇక్కడ హైదరాబాదులో ఏ భవనంలోనో ఉంటారు. అందుకని రెండు

మాసముల వరకు regular గా జరగకపోతే అక్కడ ఉండేటటువంటి Marketing Superintendent ను demote చేయడం అవసరం. ఆ విధంగా చేస్తే తప్పని సరిగా ఆ కమిటీ 2 నెలలకు ఒకసారి సమావేశం అవుతుంది. అందుకని Marketing Superintendent ఉన్నప్పటికినీ, Chairman ఉన్నప్పటికినీ, Director interfere అయి ఇది జరపాలని ఉన్నది ఇదంతా ఎందుకో అసలు, మంత్రిగారు ఇది చూశారా, చూడలేదా? ఆ department లో క్రింద వాళ్లు ఉంటారుకదా, వాళ్లు అదంతా తయారు చేసిన తరువాత ఈ రకంగా తీసుకువచ్చారు ఇది సరిఅయినదికాదు. అందుకని కనీసం రెండు మాసాలకొకసారి జరుపకపోతే ఈ కమిటీకి బాధ్యత వహించినటువంటి Chairman ను తొలగిస్తామని పెట్టాలి. లేక Marketing Superintendent ను degrade చేయబడతాడు అనేటటువంటి ఆదేశాలు ఇచ్చినట్లయితే, 2 మాసాలకొకసారి ఆ కమిటీ నడిపే వీలుంటుంది. అదే విధంగా Chairman ఇందులో ఏమైన Marketing Committee లో నష్టం వస్తే, మొత్తం అది members నుంచి వసూలు చేయవలెనని ఉన్నది. ఇందులో, ఇప్పుడు members ఉంటారు. నెలకు, 2 నెలలకు వస్తారు. ఒక మెంబరు వస్తాడు, అందులో పాల్గొంటాడు, తాను ఏదో వాగేది వాగుతాడు, వెళ్లిపోతూ ఉంటాడు. దానిని వినేవారుకూడా ఎవరూ ఉండరు. అందరిపైనా ఉండేది, Chairman, Vice-Chairman ఆ Superintendent, వాళ్లు కాజేస్తూ ఉంటారు. వాళ్లు కాజేసిన తరువాత ఆ పాపము అంతా బయట పడిన తరువాత, పాపం ఆ 16 మంది నుంచి వసూలు చేయవలెననేది చాలా అన్యాయం, సహించరాని విషయం. అందుకని చెప్పడానికి పూర్తి సమయం ఇచ్చి పని చేసేటటు వంటి officer ఉంటాడు. 200 రూపాయలు తీసుకొనే offi er ఉంటాడు. చైర్మన్ ఉంటాడు, సూపరింటెండెంటు ఉంటాడు, అధికారులు ఉంటారు. అక్కడ డబ్బు దుర్వినియోగం అయినప్పుడు మొత్తం ఆకమిటీలో ఉండే 16 మంది నుంచి ఆ డబ్బు రాబట్టాలనేది ఎక్కడి సూత్రమో అర్థంకాదు. ఆ కమిటీ సభ్యులు నెలకో ఎప్పుడోవచ్చి ఒక గంటసేపు కూర్చొని వెళ్ళిపోతారు. అక్కడ జరిగే పరిస్థితులు తణిఖీచేసే అవకాశం వారికి ఉండదు. కనుక మార్కెటింగ్ కమిటీలో డబ్బు దుర్వినియోగం అయినదానికి బాధ్యత అక్కడ చైర్మన్‌కు, సూపరింటెండెంటుకు ఉండాలి. కమిటీని రెండు సంవత్సరములవరకు సూపర్ సీడ్ చేయవచ్చునన్నారు. 3 సంవత్సరములవరకు వ్యవధి యిచ్చారు. తమ గ్రూపుకు సంబంధించినవారు రాకపోతేగాని, ప్రతిపక్షంవారు వస్తేగాని ఒక్క కలంపోటుతో సూపర్‌సీడ్ చేస్తారు ఒక్క సంవత్సరంవరకు ఇంకొక సంవత్సరం పొడిగించవచ్చును ఇదంతా చెప్పుకొనుటకు సిగ్గువేస్తుంది. ఇటువంటి అంశాలతో యీ క్లాజెస్ తేవడం సహించరాని విషయం. హైదరాబాదు మార్కెటింగ్ చట్టము ఉన్నది. అందులో ఉన్నవి కొన్ని ఇందులో తీసేశారు. నిరంకుశత్వంగా ఏకచ్ఛత్రాధిపత్యం వహించి పరిపాలించినటువంటి రాజ్యంలోని చట్టములో లేని అంశాలు ఇందులో ఏమైనా తెచ్చారా చెప్పమని అడుగుతున్నాను. ఇంకా అందులోవి కొన్ని తీసేశారు తాతలనాడు చేసిన చట్టములోనివే కొన్ని

తీసేసి ప్రజాస్వామ్య పద్ధతికి వ్యతిరేకంగా ఈ బిల్లు తెచ్చారు. దీనిని తొలగించవలసిన అవసరం ఉన్నది.

మార్కెటింగ్ కమిటీ 10 వేలు, 20 వేలు బాకీ ఉంటే ఆ కమిటీ రద్దు చేయవచ్చునని అన్నారు అట్లా కాదు, ప్రభుత్వ అనుమతితో రద్దు చేయాలని ఉండాలి ఇప్పుడిప్పుడే మార్కెటు కమిటీస్ ఏర్పాటు చేయబోతున్నారు. మొదటిరోజులలోనే యీ రాజకీయాలలో, యీ గ్రూపులలో వీనికి 2 వేలు, వానికి రెండువేలు ఇస్తే, తరువాత ఆ 10 వేలు మాఫ్ చేస్తారని జేబులో వేసుకొంటారు మార్కెటు కమిటీలు ఎంత మొత్తం అయినా మాఫ్ చేసే అధికారం ఇందులో ఉన్నది. అది లేకుండా పై వారికి తెలిపి వారు వచ్చి విచారణ చేసి reasonable గా ఉంటే రద్దుచేయవచ్చునని ఉండాలిగాని మార్కెటు కమిటీకే సర్వాధికారాలు ఇస్తే దుర్వినియోగానికి దారితీస్తుందని చెబుతున్నాను.

ఈనాడు వ్యవసాయమంత్రిగారు పశు సంపద, ఫారెస్టు, ఫిషరీస్ మొత్తం ఆహారపదార్థాలు అన్నింటికీ మంత్రిగారు ఆ సందర్భంలో దేశ కాల పరిస్థితులన్నీ దృష్టిలో పెట్టుకొని ఆదర్శవంతమైన చట్టం తీసుకొనిరావలసియుండె. ఈనాడు రైతుకు తను పండించే పంటకు గిట్టుబాటైన ధర దొరకుటలేదు. రైతుకు కావలసిన వస్తువులకు రెండింతల ధర పెట్టినా వస్తువులు దొరకడంలేదు. పైగా అన్నీ నకిలీవస్తువులే దొరుకుతున్నవి. ఈనాడు మంచి పాలు, నెయ్యి, మంత్రులకే దొరుకుతుండవచ్చు, శాసన సభ్యులకు, ప్రజానీకానికి నకిలీ వస్తువులే దొరుకుచున్నవి సీతయ్య గుప్తలాంటి వారికి మంచివి దొరకవచ్చును. ఈ విధంగా మార్కెటు కలుషితమై పోయింది. అది ఎట్లా బాగుపరచడమనేది ఇందులో ఏమైనా ఉన్నదా ? ఇందులో చైర్మన్, వైస్ చైర్మన్, వారిని పబ్లిక్ సర్వెంట్సుగా పరిగణించ బోతున్నారట. వారికి ఎంతెంత జీతాలు ఇస్తారో మరి ఒక కోటిరూపాయలు ప్రభుత్వ ఖజానాపై భారం పడుతుంది. ఈ పటాటోపం అంతాచేసి అడ్డగోలుగా, దుర్వినియోగంగా ఖర్చు పెట్టడం సరైనది కాదు. రైతాంగానికి మేలు కల్పించాలనే ఉద్దేశంతో ఈ చట్టాన్ని రూపొందించాలి. వివిధ రాష్ట్రాలలో అభివృద్ధికరమైన చట్టాలు ఉన్నవి. ఈ aims and objects లో చెప్పారు—ఆంధ్రకు, తెలంగాణాకు ఈ విధంగా సమగ్రమైన చట్టం తెస్తున్నామని కాని ఈ విధంగా సమగ్రం చేయడంవల్ల ఆంధ్ర, తెలంగాణా ప్రజలు ఏకమై కౌగలించుకొని ఐక్యం సాధిస్తారనేది సరైనదికాదు. ప్రజలందరూ పడుతున్న బాధలు ఏమిటో తెలుసుకొని వారందరికీ మేలు చేకూర్చే అభివృద్ధికరమైన చర్యలకు తోడ్పడేవిధంగా ఈ బిల్లును రూపొందించాలి. అటువంటిది రూపొందించేవరకు దీనిని బుట్టదాఖలుచేసి మరొకటి తేవాలని కోరుతున్నాను.

శ్రీ కె. సీతయ్యగుప్త ([illegible]) — అధ్యక్షా, ఆంధ్ర ప్రదేశ్ అగ్రికల్చర్ డిపార్టుమెంటుద్వారా మంత్రిగారు [illegible] బిల్లు ప్రవేశపెట్టారు దానికొరకు ముందుగా వారికి ధన్యవాదములు అర్పిస్తున్నాను. ఎందుకంటే ఇదివరకు అసెంబ్లీలో ఈ బిల్లు వచ్చినతరువాత [illegible] సం॥ల వరకు సెలెక్టు కమిటీలో ఉంచి కోల్డ్ స్టోరేజిలో ఉంచబడింది. ఇప్పుడు తిరిగి ఈ మంత్రిగారు ప్రవేశపెట్టి

నందుకు ధన్యవాదములు అర్పించాలి ఈ బిల్లు చాల ప్రశంసనీయమైనది. ముఖ్యంగా ఫార్మర్సుకు చాల లాభకరం 1928 సం॥లో ఆల్ ఇండియా గవర్న మెంటు వారు రాయల్ కమిషన్ ఏర్పాటు చేశారు వారి రిపోర్టు ప్రకారం ఇదివరకు ఉన్న హైదరాబాదు గవర్నమెంటు 1930 లో చట్టం ప్యాస్ చేసింది. మొత్తం ఆల్ ఇండియాలో చూస్తే ఇప్పుడున్న తెలంగాణా ఆక్టుకన్న మంచి ఆక్టు ఎక్కడా లేదని చెప్పవచ్చును కొంత మంది ఈ బిల్లును బుట్ట దాఖలు చేయాలన్నారు. ఇది ఏ మాత్రం ఫార్మర్సుకు లాభం లేదని చెప్పారు కాని ముఖ్యంగా మనం దీనిలో clause by clause చూచినట్లుంటే వారికి తాత్పర్యం అవుతుంది. ఫార్మర్సు కమిషన్ ఏజంట్సుద్వారా ఏదైతే మార్కెటులో అమ్ముతాడో అతను దానికి అప్పు ఇస్తాడు అందువల్ల అతనిద్వారా సరుకు అమ్మవలసివస్తుందని అది ఫార్మర్స్‌కు ఏమాత్రం లాభం ఉండదని కొంత మంది సెలవిచ్చారు కాని, నేను మనవిచేసేది ఫార్మర్సుకుకూడ ఒక అధికారం ఉండాలి. కమిషన్ ఏజంటుద్వారా అమ్మకుండ ఆయన ఇష్టం వచ్చినట్లు మార్కెటులో అమ్ముకునేందుకు అవకాశం ఉండాలి అప్పు ఇచ్చే విషయంలో గవర్నమెంటు ఎన్నో ఏజన్సీస్ ఫారమ్ చేసింది వాటి ద్వారా ఫార్మర్స్‌కు అప్పు ఇవ్వబడుతుంది. ఇంకా ఫార్మర్సుకు అప్పు ఇచ్చే పద్ధతి ఆలోచించేది ఉంటే అది కూడ ఇందులో ప్రొవైడ్ చేస్తే బాగుంటుంది

మార్కెటు కమిటీలో ఫార్మర్సు 50% ఉండాలని ఏదైతే చెప్పారో వారిని గవర్నమెంటు నామినేట్ చేస్తుందని చెప్పారు నా అభిప్రాయంలో అట్లా ఉండకూడదు. ఎలెక్షన్సు పెట్టితే కొన్ని లక్షలు ఖర్చు అవుతుంది, అంత డబ్బు ఖర్చు పెట్టితే ఎట్లా అని మంత్రిగారు సెలవిచ్చారు. ఎక్కడనో గుంటూరులో 20 వేలు ఖర్చు అయిందని, ఆ విధంగా ఎలెక్షన్సు పెట్టితే ఎన్నో లక్షలు ఖర్చు అవుతుందని చెప్పారు. ఏమైనప్పటికీ ఎలెక్షన్ పద్ధతిగా ఉంటేనే బాగుంటుంది. సమితులు, జిల్లా పరిషత్తులద్వారా ఎక్కువ ఖర్చు కాకుండ అక్కడనుంచికూడ ఎలెక్షన్ చేసి పంపితే బాగుంటుంది. ఏ కార్పొరేట్ బాడీలోనయినాగాని, ఏ మ్యునిసిపాలిటిలోనైనా గాని బడ్జెటు మంజూరయిన తరువాత, బడ్జెటు పద్దు కంటె ఎక్కువ ఖర్చు పెట్టితే గవర్నమెంటు పర్మిషన్ కావాలి. గాని ఇప్పుడు ఈ పద్ధతి ప్రకారం-ఇవి కార్పొరేట్ బాడీస్-అయినప్పటికీ పది రూపాయలుకూడ ఖర్చు పెట్టే అధికారం లేదు. ఈ బడ్జెట్ మద్దులో 500 రు ఉంటే, అందులో 100 రు. లు ఖర్చు పెట్టాలన్నా, 10 రు. లు ఖర్చు పెట్టాలన్నా ఎడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ కావాలని పెట్టారు. అది రిమూవ్ చేయాలని నా మనవి. డెమాక్రసీలో యీ కార్పొరేటెడ్ బాడీ ఏదైతే ఉన్నదో, ఆ బాడియే డబ్బు అంతా కలెక్ట్ చేస్తుంది. ఖర్చు పెడుతుంది కాబట్టి, దీనికి ఎడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ లేకుండా చేయాలని నేను మనవి చేస్తున్నాను. సెంట్రల్ ఫండ్ ఏర్పాటు చేయాలని ఇందులో చెప్పబడింది. నిజానికి సెంట్రల్ ఫండ్ ఉండవలసినదే. కొన్ని కమిటీలు కొత్తగా ఏర్పాటు చేసినపుడు వాటి ఆర్థికస్థితి బాగాలేకపోతే వాటికి సహాయం చేయాలని చెప్పారు. కాని అది

డైరక్టర్‌కు పవర్ ఇచ్చారు. డైరెక్టర్‌కు పవర్ ఇవ్వకుండా, చైర్మన్, మెంబర్స్, డైరెక్టర్-వీరందరితో ఒక కమిటీవేసి ఆ కమిటీ ద్వారా ఆ డబ్బు వ్యయం చేసేటట్లు ఆలోచించాలని నేను మనవి చేస్తున్నాను ఈ పద్ధతి యిప్పుడు రాజస్థాన్‌లో ఉంది ఇంకా వేరే స్టేట్స్‌లో ఉండవచ్చును ఆ ప్రకారం చేయాలని కోరుతున్నాను ఫార్మర్స్ మార్కెట్‌కు తన సరుకు తెచ్చి అమ్ముకోవాలని ఒక క్లాజు ఇందులో పెట్టాలి. బిల్లులో వీలుకాకపోతే రూల్సులో అయినా అది ప్రొవైడ్ చేస్తే బాగుంటుంది. కంపోజిషన్ ఆఫ్ మార్కెట్‌లో 12 నుండి 16 వరకు అన్నారు ఇప్పుడు హైదరాబాదు సికింద్రాబ్రాద్ ఫ్రూట్ అండ్ వెజిటబుల్స్—కూడ అమలులోకి వచ్చింది ఇంతవరకు 56 కమోడిటీస్ ఉన్నట్లు చెప్పారు. ఇంకా ఎన్నో వస్తున్నాయి. ప్రొసెస్ట్ వాన్ ప్రొసెస్ట్ ఇంకా ఎన్నో విషయాలు ఇందులో తీసుకువచ్చారు. అన్నింటికి రిప్రజెంటేషన్ ఉండాలి ఆ క్లాస్‌పైజ్ ట్రేడర్స్ ఎవరైతే ఉంటారో వారందరికి ఆ కమిటీలో ఉండే అధికారం ఇప్పుడు ఉండదు. ఇదివరకు సిటీలో 16 మంది ఉంటే, 8 మంది ఫార్మర్స్ తక్కువ కాకుండా ఉండాలని చెప్పారు. ముగ్గురు వేర్‌హౌసింగ్, మునిసిపాలిటీ, లేక పంచాయితీ నుండి అని చెప్పారు ఒకరిని గవర్నమెంటు ఎపాయింటు చేస్తారు ఆ విధంగా ముగ్గురు ఉన్నారు. దానికి అబ్జక్షన్ లేదు. అది పెట్టవలసినదే. కాని యీ కంపోజిషన్ ఆఫ్ మార్కెట్‌ను మాత్రం ఇంక్రీజ్ చేయాలి. ఎన్నో తరహాల వ్యాపారం చేసేవారు ఉంటారు. ఆ 16 మందిలో 8 మంది ఫార్మర్స్, ముగ్గురు వీరు పోతే ఐదు మంది ఉంటారు ఆ రేషో అట్లాగే ఉంచి, ఆ కమిటీ సంఖ్యను ఎక్కువచేస్తే బాగుంటుంది. అప్పుడు అందులో ఫార్మర్స్ కూడ ఎక్కువ అవుతారు. ఆ 16 నుండి 24, 30 చేస్తే-ఫార్మర్స్ రేషో ఆ ప్రకారం అందులో ఉండటానికి అవకాశం ఉంటుంది. ఆ ప్రకారం చేయాలని కోరుతున్నాను. ఇదివరకు తెలంగాణా యాక్టులో ఫీస్ విషయంలో 25 న పై ఉంది. ఇప్పుడు దానిని 50 పైసలు చేశారు నిజంగా 50 పైసలు అవసరం లేదు. మార్కెట్ కమిటీలు మంచివిగా నడవాలంటే 25 పైసలు చాలు. ఇప్పుడు ఎగ్జిస్టింగ్ ఫీజు 25 పైసలు ఉన్నప్పుడు—దానివల్ల కష్టం ఏమీ కనబడటంలేదు. ఇప్పుడు ఆంధ్ర ఏరియాలో కమిటీలు ఏర్పడినట్లయితే అప్పుడు ఇంకా హెచ్చు ఆదాయం రావచ్చును. అప్పుడు సెంట్రల్ ఫండ్‌కు హెచ్చు ఆదాయం రావచ్చును. తెలంగాణాలో ఉన్నదే కాకుండా ఆంధ్ర ప్రాంతంలో కూడ అవుతుంది గనుక, అప్పుడు డబ్బుకు కొదవ ఏమీ ఉండదు అందుచేత 25 పైసలకంటె ఎక్కువ చేయకూడదని నా మనవి. ఎక్విజిషన్ ఆఫ్ సైట్ అని అందులో ఒకటి ఉంది. అందులో సైట్ అనే ఉంది. ఇప్పుడు మార్కెటు కమిటీలో ఒక భూమియే గాక ఒక బిల్డింగు కూడ కొనవలసివస్తుంది. ఎక్విజిషన్ ఆఫ్ సైటు అని ఉన్నచోట ఎక్విజిషన్ ఆఫ్ బిల్డింగు అని కూడ ప్రొవైడ్ చేస్తే బాగుంటుంది. ఇప్పుడు యీ డిపార్టుమెంట్సులో స్టాఫ్‌కు కొన్ని క్వార్టర్స్ కట్టించి ఇవ్వటానికి యీ సిటీలో గాని, జిల్లాలలో గాని లాండ్ తీసుకొని కన్‌స్ట్రక్షన్ చేసి వారందరికి క్వార్టర్స్ ఇచ్చే పద్ధతి ఉంది అలాగే మార్కెట్ కమిటీలో ఉన్న స్టాఫ్‌కు కూడ సైట్ కొన్ని అక్కడ బిల్డింగ్సు కట్టించి వారికి ఇప్పించాలనే ఉద్దేశ్యంతో బిల్డింగు అన్న

దగ్గర బిల్డింగు ఫర్ స్టాఫ్ అనేది కూడ వ్రాస్తే బాగుంటుంది. మార్కెట్ కమిటీలో పని చేసే వారికి కూడ లాండ్ కొని ఇండ్లు కట్టించేదానికి ఒక మంచి పద్ధతి దీనివల్ల ఉంటుంది. వారికి ఎంతో సహాయం చేసినవారము అవుతాము అన్ని డిపార్ట్‌మెంట్‌లలో ఉంది. కాబట్టి యీ డిపార్ట్‌మెంటులో కూడ ఉండాలని నా మనవి. ఈ యాక్టు గవర్నమెంటుకు సంబంధించిన వాటికి వర్తించదు అని ఇందులో వ్రాశారు ఆ ప్రకారం చేస్తే మార్కెట్ కమిటీకి ఆదాయం పూర్తిగా పోతుందేమోనని నాకు ఒక భయం ఉన్నది ఇప్పుడు ఆల్ ఇండియా ఫుడ్ కార్పొరేషన్ ఒకటి క్రియేట్ అయింది. వారు రైస్ పర్‌చేజ్ చేస్తున్నారు; లేక సివిల్ సప్లయీస్ వారు పర్చేజ్ చేస్తున్నారు. రేపు పల్సెస్ మరి ఇతర వస్తువులు కూడ గవర్నమెంటు యే పర్చేజ్ చేస్తుంది ఆన్ బిహాఫ్ ఆఫ్ ది గవర్నమెంటు ఉంటే, యీ యాక్టు వర్తించదని ఉంది. వారి వద్ద నుండి కూడ కలెక్షన్ చేయటానికి ప్రయత్నం చేయాలి. ఈ ఫీజు ఏదైతే ఉన్నదో అది మీరు చెల్లించాలని ఆల్ ఇండియా ఫుడ్ కార్పొరేషన్ వారికి ఉత్తరం వ్రాశాము. వారిని ఎగ్జంప్ట్ చేసినట్లయితే వచ్చే ఆదాయం రాకుండాపోతుంది. మునిసిపాలిటీకి గాని, పంచాయితీలకు గాని లైసెన్సు ఫీజు 10 పర్సెంటు వరకు ఇవ్వాలని ఉంది ఇక్కడ హైదరాబాదు మార్కెట్ కమిటీ ఓపెన్ అయినపుడు మునిసిపాలిటీకి యీ కమిటీకి ఒక ఒడంబడిక జరిగింది. ఈ ఫీజు కాకుండా లైసెన్సు ఫీజు ఏదైతే ఉన్నదో అది 50 పర్సెంట్ ఇవ్వాలని అందులో ఉంది, మునిసిపాలిటీ ఏరియాలో ఉన్నది కాబట్టి వాళ్ళంతా చేస్తున్నారని, ఇప్పుడు మా కమిటీ ఏమిచేసిందంటే, మునిసిపల్ యాక్టివిటీస్ ఏవైతే ఉన్నవో, అవి వారిపైన విడవకుండా, మేము కన్‌సర్వెన్సీ స్టాఫ్ పెట్టి వెయ్యి రూపాయలు ఖర్చుపెట్టి అదంతా క్లీన్ చేయిస్తున్నాము అందువల్ల వారికి ఇవ్వవలసిన అవసరంలేదు. ఒకవేళ డిస్ట్రిబ్యూషన్ విషయంవస్తే, ఒకవేళ వారికి ఇవ్వాలనే అభిప్రాయం ఉన్నప్పటికీ, ఫీజు అని కాకుండా, లైసెన్సు ఫీజు అని పెడితే బాగుంటుందని నా అభిప్రాయము. ఫీజు అంటే—25 పైసలు ఏదైతే వసూలు చేస్తున్నామో అందులో నుండి ఇవ్వవలసి వస్తుంది. అది పెద్ద అమౌంట్ ఉంటుంది. మార్కెట్ కమిటీ ఆర్థికస్థితి బాగుండదు ఫీజు అని పెడితే అందులో నుండి ఇవ్వవలసివస్తుంది అందువల్ల లైసెన్సు ఫీజు అని పెడితే బాగుంటుంది. లైసెన్సు ఫీజు అని పెడితే అందులో ఎక్కువ డబ్బు ఉండదు. ఆ విధంగా చేయాలని మనవి చేస్తున్నాను. సెలక్ట్ కమిటీ వారు యీ బిల్లును గురించి ఆలోచించవలసిన అవసరం ఉంటుంది. మార్కెట్ కమిటి నుండి ఒక ఫండ్ ఏర్పాటుచేసి ఆ మార్కెట్ ఏరియాలో ఉన్నటువంటి ఫార్మర్స్‌కు అప్పులు ఇవ్వటానికి ఇప్పుడు గుజరాత్ స్టేటులో ఏర్పాటుచేసినట్లు చూశాము. మన ప్రభుత్వంకూడ ఆ ప్రపోజల్ ఆలోచిస్తే బాగుంటుంది. ఈ కమిటీ ద్వారా ఏమాత్రం ఫార్మర్స్‌కు లాభంలేదని చెప్పారు. ఇదివరకు హైదరాబాదు స్టేటులో యీ మార్కెటు కమిటీస్ రాకముందు మార్కెటు ఇరెగ్యులేట్‌గా వుండేది. ఇది రెగ్యులేట్ అయినప్పటినుండి తూకంలో కాని, అమ్మకంలోకాని అతనికి ఏమాత్రం నష్టం కాకుండా మార్కెటు కమిటీ ఆఫీసర్ బిడ్ టైమ్‌లోపోయి అక్కడ నిగరానీ చేస్తూఉంటారు. వారు ఏ ప్రకారం సేల్ చేస్తున్నారు. ప్రయివేట్‌గా అమ్ముకొంటున్నారా, లేక బీటు

పెట్టి అందరు జమఅయిన తరువాత సరైన ధర వచ్చినపుడే అమ్ముతున్నారా, అన్నది అక్కడ చెకింగు చేస్తారు. ఇదివరకు కమీషన్ ఏజంటు తన ఇష్టంవచ్చినట్లు కమీషన్ పుచ్చుకొనేవాడు. ఇప్పుడు అట్లా కాకుండా ఆ కమిటీ ఏర్పాటుకాగానే ఆ కమిటీలో ఇతర కమీషన్ పెట్టాలని నిర్ణయం జరుగుతుంది. ఇదివరకు యీ మార్కెటు కమిటీ లేకముందు ఒక ముట్టి అనేది లేదు, అవన్నీ కైండ్ పైన వారికి ఇచ్చేది ఉండేది ఏ commodities, బియ్యంగాని, జొన్నలుగాని, ఏదైనగాని దోసిడితోపోస్తే 4 సేర్లుపోయేదో 5 సేర్లుపోయేదో 10 సేర్లుపోయేదో తెలవకుండా ఉండేది ఇప్పుడు ఆమాల్‌కి ఎంతయివ్వాలి అనేది పైసలపైన ఉంటుంది. ఈ ప్రకారంగా అన్ని kinds గాకుండా పరివర్తనచేసినారు ఈప్రకారంగా మార్కెట్ కమిటి ఏర్పడ్డనుంచి తెలంగాణాలో farmers కు లాభకరంగా ఉన్నది గాని, ఇప్పుడు సరుకులు చిక్కడంలేదు. ధరలు ఎక్కువ అవుతున్నాయి అంటే దానికి దీనికి సంబంధం లేదు. ధరలు ఎక్కువ అయ్యేవిషయం, దొరకని విషయం అది వేరే ఆలోచించాలి అదిచాలా ఆవశ్యకమైన విషయం. కాని అది మార్కెట్ కమిటికి సంబంధించి లేదు. Regulating market అంటే మార్కెట్‌లకు farmers గాని ఎవరేగాని సరుకు ఎప్పుడైతే అమ్మకానికి తెస్తాడో అది సక్రమమైన పద్ధతిలో జరగాలి. తూకంలో గాని అమ్మకంలోగాని అతనికో ధర అమ్మి యితరులకు ఒక ధర పట్టించే పద్ధతి మాత్రం ఉండకూడదు. హైదరాబాద్, సికింద్రాబాద్ city లలో fruits and vegetable market ఏదైతే ఏర్పాటు జరిగిందో అది అమలులో వచ్చింది. ఎంతమంది experts ఉన్నారో vegitable market లో వాళ్ళు visit చేసి report యిచ్చారు. 100 రూపాయల సరుకు అమ్మినట్లుఉంటే 30 % farmers కు తక్కువ వచ్చేది. 70 రూపాయలే అతని చేతికి చిక్కేది. ఇప్పుడు ఈ మార్కెట్ కమిటి ఏర్పాటు అయినాక 10 % కన్న ఎక్కువ అతనికి పోదు కనీసం 20% అయినా అతనికి మిగిలి పోయింది Regulating market చేసినందుకు ఎంతలాభం అయిందో అది మనం తెలుసుకోవాలి. Vegetable market అయినప్పుడు ఒక propaganda చేశారు ఒక లొల్లి పెట్టారు. గవర్నమెంటు తరపునుంచి కూడ propaganda ఎక్కువ కావాలి. Market Committee ఎప్పుడైతే regulating అవుతుందో అప్పుడు farmersకు ఎంతలాభమో అవన్నీ కూడా వివరంగా చేయాలనేఉద్దేశ్యము ఉన్నది farmers ను కొంతమంది తోలుకువచ్చి, తెలియని వాళ్ళను, అమాయకులను కూడ తోలుకువచ్చి-మార్కెట్ కమిటి ఏర్పాటు అయినందుచేత మీకు ఏమి లాభంలేదు. ధరలు పెరిగి పోతున్నాయని చెప్పారు కాని యిది ఏమాత్రం కూడ ఒప్పుకునే విషయం కాదు. మార్కెట్ కమిటి ఏర్పాటు చేసినంత మాత్రాన ధరలు ఎక్కువ అవుతాయి అంటే ఎవరూ నమ్మేదికాదు—వాళ్ళు ఏదో చదువురాని వాళ్ళుకాబట్టి, వాళ్ళను తీసుకువచ్చి, నల్లజండాలు పెట్టి యిది పెట్టవద్దు అని గడబిడ చేశారు ఇదంతా జరిగింది కాబట్టి యిప్పుడు గవర్నమెంటు కూడ పెద్ద ఎత్తున propaganda చేయాలి. Market committee అయినట్లు ఉంటే యివన్నీ జరుగుతాయి అని farmers కు తెలపాలి. ఆ కమిటీ

ఈ Act and Rules ను దృష్టిలో పెట్టుకొని bye laws ను కూడ ఏర్పాటు చేస్తుంది. ఆ bye-laws లో ఈ విషయాలు వచ్చేస్తాయి Agricultural market యిక్కడనేగాని ఎద్దైతే impose అవుతున్నదో అది చాలా లాభకరం. Andhra area లో కూడ ఏర్పాటు అయినట్లు ఉంటే అక్కడ farmers కు కూడ లాభం కలుగుతుంది. Farmers కు ఏమాత్రంకూడ నష్టం ఉండదు ఒక్క farmers కే కాకుండా consumers కు, business men కు అందరికీ న్యాయం కలగాలని Market Committee యొక్క ఉద్దేశ్యం Farmers కు దీనిలో లాభం లేదని కొన్ని విషయాలు వస్తున్నాయి. ఏ ప్రకారంగా చేస్తే farmers కు లాభం ఉంటుదని కూడ ఆలోచించాలి నాకు తెలిసినంతవరకు తెలంగాణా Act లో మాత్రం farmers కు ఎంతో లాభకరంగా ఉన్నది కాని ఒక్కటే విషయం. వాళ్ళకు అప్పులు చిక్కడంలేదు. ఆ commission agent ద్వారానే compulsory గా ఈ సరుకు అమ్మవలసి వస్తుందని నష్టం ఉంటుందని చెబుతున్నారు Government యింకోవిధంగా ఏర్పాటు చేసి వాళ్ళకు అప్పులు యిచ్చినట్లు ఉంటే ఆ particular agent దగ్గరపోయి అమ్ముకోవాలని అతనికి compulsory ఉండదు. ఇప్పుడు ఎన్నో ఏజెన్సీలు ఏర్పాటు చేసి అప్పులు యిస్తున్నారు. కాబట్టి ఈ కమిటీల ద్వారా వాళ్ళకు అప్పులు యిస్తే బాగా ఉంటుంది. అది కూడ గవర్నమెంటు ఆలోచన చేయాలి ఈ సమయం యిచ్చినందులకు మీకు నా ధన్యవాదాలు.

శ్రీ పి. సుబ్బయ్య:— అధ్యక్షా, ఏచట్టం చేసినా లాభంఏమి ఉన్నది? మనసు ఒకటి మార్గం ఒకటి అన్నట్లుగా, మనం ఎన్నోచట్టాలు చేశాము. అవి బాగా అవు పడుతున్నాయి. వాస్తవంగా ఆచరణలోకి వచ్చేటప్పటికి వాటి ఫలితాలు దూరంగా ఉన్నాయి ఇప్పుడు అదేగతి ఈ చట్టానికి పడుతుంది అనేది అవుపడుతున్నది Formation of market, notified area, market committee, తరువాత market వస్తున్నాయి Formation of market committee లోనే చాల జరుగుతాయి. 16 మందిని కమిటీగా తీసుకున్నప్పుడు 8 మంది రైతుల నుంచి అన్నారు. వారు ఏ ఏ sections represent చేస్తున్నారు. అసలు అనుభవం ఉంటుందా? వాళ్ళను ఏ దామాషారీత్యా ఎన్నుకోవాలి అనేటటువంటిది అక్కడలేదు Nomination అన్నారు. Nomination అన్నప్పుడు వచ్చినది చిక్కు. ఎవరినైనా వేయవచ్చు. దానిలో అనుభవం ఉన్నా అనుభవం లేకపోయినా కూడ వేసుకునే పరిస్థితి ఉన్నది అలా కాకుండా ఆయాప్రాంతాలలో ఉండేటటువంటి రైతుసంఘాలు పెట్టుకోవాలి లేదా ఆయాప్రాంతాలలో ఉన్నటువంటి రైతాంగంలో experts అనే వారి అభిప్రాయాన్ని తెలుసుకోవాలి. Election అయితేగాని ప్రతిరైతు కూడ దీని వల్ల లాభం పొందలేడు. పండించే సరుకునంతా యిటువంటి మార్కెట్ కమిటీకి తీసుకుపోవడం అక్కడ తనకు కావలసింది కొనుక్కోవడం ఇదంతా కూడ రైతుకు సంబంధించినంతవరకు లేదా మన గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయం మీద ఆధారపడే వాళ్ళందరికి సంబంధించినంతవరకు చాల ఉపయోగకరమైనది. అది జరగాలంటే elections కావాలి,

వాళ్ళ consciousness develop కావాలి. అది ఏమోతాదులో జరుపుతారో ప్రభుత్వం ఆలోచనచేసి పెట్టాలి Nominations అనేది ఏమాత్రం ఉపయోగ పడదు. అక్కడ ఉండే rice associations ను పరిగణనలోకి తీసుకోవాలి. తరువాత కమిటి ఏర్పాటైతే దానికి ఆర్థిక స్థోమతు ఏది? ఊరక కమిటి ఏర్పడడ మేనా? దానికి ఆర్థిక స్థోమతుఏది? రైతు తాను పండించేటటువంటి ధాన్యము నంతా తీసుకొనిపోతారు. కొనండి అంటారు. డబ్బు ఏది? డబ్బు యివ్వవల సింది ఎవరు? కమిషన్ ఏజంటు Commission agent అన్నప్పుడు third man ఎవరిని అయితే eliminate చేయాలి అనుకొన్నామో అతనే మరల వస్తున్నాడు అన్నమాట కాబట్టి దాని వల్ల లాభం ఏమి ఉన్నది. Commission agent తక్కువధరకే కొనుక్కుంటాడు. లేదా వడ్డీ ఎక్కువగా వసూలు చేస్తాడు. తను యిచ్చేది ఒకటి, చూపేది ఒకటి రకరకాలుగా ఉంటుంది. ఈరోజు మనం చూస్తున్నాముగదా! అర్ధరూపాయి వ్రాస్తాడు రూపాయి వసూలుచేస్తాడు. ఆవిధంగా commission agent యొక్క దయాదాక్షిణ్యాల పైన రైతు ఆధార పడవలసిన పరిస్థితి ఈచట్టంద్వారా కూడ ఏర్పడితే వచ్చినటువంటి లాభం ఏమిటో నాకు అర్థం కావడం లేదు. పైగా ఈ కమిటీకి యింకొక draw back ఉన్నది Marketting committees కు warehousing సదుపాయంఉండాలి Notify చేసి area, ఒక తాలూకాలోనే పరిగణనలోకి తీసుకున్నప్పుడు work ability of the నటువంటి Act చూడాలి ఒక తాలూకానే పరిగణనలోకి తీసుకున్నప్పుడు ఎక్కడనో తాలూకా head quanters లో పెట్టి branches ఎక్కడాలేకుండా ఉంటే రైతు అక్కడ నుంచి తీసుకురావలసిన మార్గం కూడ ఆలోచన చేయాలి. ఇదంతా మనం పరిగణనలోకి తీసుకు వచ్చినప్పుడు ఈచట్టంలో notified areas లో branches పెడతాము. కనీసం ఫిర్కాకు ఒకటో, ఏదోవిధంగా convenient గా ఉండాలి. Viable unit గా ఉండాలి రైతు పండించిన ధాన్యం అంతా అక్కడికి తీసుకు పోవాలి Viable unit గా లేకుండా notified area లో ఒక market, ఆ market కు రైతాంగం అంతా తీసుకురావాలి అంటే తీసుకు వచ్చిన తరువాత warehousing facilities లేవు. Warehousing facilities లేకుండా, Marketing Committee s credit facilities యివ్వకుండా ఉంటే దానియొక్క ఉద్దేశ్యమే spoil అయిపోతుంది. కాబట్టి తప్పనిసరిగా ఆ దృష్టితో మనం నవరించవలసిన పరిస్థితి ఉన్నది గవర్నమెంటు డబ్బు దానికి ఎక్కువ యిచ్చినట్లయితే తరు వాత Food Corporation కు దానికి link చేసికొనవలసిన పరిస్థితి మనం తెచ్చే దానికి అనుకూలంగా ఉంటుంది రాష్ట్రం అంతా Marketing Committees ఏర్పడ్డప్పుడు ఎంత పండిస్తున్నాము. ఎంత ఉన్నది అనేది picture మనకు correct గా దృష్టిలోకి వస్తుంది కాబట్టి వీటన్నిటిని కూడ దృష్టిలో పెట్టుకోవాలి. [illegible] ఉంటే అసలు workability లేకుండా [illegible] ఉన్నది గాని working వచ్చేటప్పటికి [illegible] లేకుండా పోతుంది అనేది దీనిని చదివిన తరువాత [illegible] గోచరించిన విషయము. [illegible] రైతుకు [illegible] తాను పండించిన ధాన్యమును [illegible] తీసుకురావాలి. [illegible] కొంతదూరం అక్కడకు తీసుకుపో

కుండా ప్రైవేటు వర్తకులకు అమ్ముకుంటారనుకుంటారనుకోండి—వయొలేషన్ ఆఫ్ ఆక్టు జరిపినప్పుడు—అప్పుడు యీ ఆక్టు ప్రకారం వారిపై ఏవిధంగా చర్య తీసుకోబడుతుంది ? అదేమీలేదు యిందులో. అది వివరించవలసి వున్నదని మనవి చేస్తున్నాను. అలాగే ధాన్యం అంతా మార్కెటింగు కమిటీకి వెడితే తప్ప ధర నిర్ణయం కూడా జరగదు రైతుకు తనుపండించిన పంటకు ఫెయిర్ ప్రైస్ రావాలి ఫెయిర్ ప్రైస్ రావాలంటే పండించిన పంట అంతా సక్రమంగా అక్కడకు పోవాలి అందుకు ప్రభుత్వం దోహదం చేయాలి ఇందుకు నేనొక సూచన చేస్తున్నాను రైతుకు పండించిన పంటలో 80 పర్సెంట్ క్రెడిట్ ఫెసిలిటీ కలుగజేయాలి. పంట అంతా వచ్చిన తరువాత అమ్మిన తరువాత తక్కిన 20 పర్సెంట్ అతనికి అందజేయాలి ఈ బాధ్యత కమిటీ తీసుకోవాలి అప్పుడే రైతుకు బయటకు వర్తకుల దగ్గరకు వెళ్ళవలసిన అవసరం తప్పుతుంది. తను పండించిన ధాన్యానికి సక్రమంగా ధరవస్తుందనే నమ్మకం కుదురుతుంది ఆ విధంగా చేయడానికి ప్రయత్నించవలసిందిగా కోరుతున్నాను.

ఇంక, ముఖ్యమైన విషయానికి వస్తాను. ఆచరణలో వీటిని నడపడం ఎట్లా సాధ్యపడుతుందో నాకు అర్థం కావడంలేదు ఈ కమిటీలు నడపడం ఎట్లా ? ఇది సాధ్యమేనా ? ప్రాక్టికల్‌గా చూడాలి. వీటిని నడపడానికి కావలసిన ఫినాన్షియల్ రిసోర్స్ ఏమిటి ? దానికి వారు చెప్పినదేమిటంటే—మీరు లైసెన్సు ఫీజు యితర చిన్నఫీజులు కలెక్ట్ చేయడంద్వారా కామన్ గుడ్ ఫండ్ ఏర్పాటు చేసుకోండి అంటున్నారు అదేమీ సాధ్యమయ్యేవనికాదు. కనుక, యీ బ్రాంచెస్‌కు సంబంధించి సంపూర్ణంగా వాటి పరిధులలో అవి సెల్ఫ్‌సఫిషియెంట్ అయ్యే విధంగా సహాయం చేయాలి. లేకపోతే, వాటిని ఏర్పాటుచేసిన ఉద్దేశం, యీ ఆక్టు యొక్క ఉద్దేశం కూడా నెరవేరకుండా పోయే పరిస్థితి వున్నదని మనవి చేస్తున్నాను. ఇందులో యింకొక ముఖ్యమైన విషయం కూడా ఉన్నది. ఈ కమిటీ చైర్మన్‌ను పబ్లిక్ సర్వెంటుగా చేశారు అతని విధులు ఏమిటి ? అతన్ని పబ్లిక్ సర్వెంటుగా ఎందుకు వుంచుతున్నారు ? క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ (సె. 409) క్రింద వస్తాడని ఆ విధంగా చేస్తున్నారా ? అతని విధులేమిటో, ఆ వివరాలేమిటో స్పష్టంగా వుండాలి అలాగే యింక చిన్న ఉద్యోగుల మాటేమిటి ? వారికి యిచ్చే రెమ్యూనరేషన్ ఏమిటి ? ఆ విషయాలన్నీ వివరంగా చెప్పాలి. . రైతుకు అన్యాయం జరగకుండా చూడాలి. చట్టాన్ని తీసుకురావడంతోనే గాకుండా, దాని ఆచరణకు కావలసిన ఆపరేటస్‌ను కూడా ప్రభుత్వం ఏర్పాటుచేయాలి. అది ఒక క్రమపద్ధతిలో వుండాలి. వాటిని గూర్చి ప్రభుత్వం యిందులో ఏమీ చెప్పలేదు ఆ వివరాలన్నీ ఆలోచించకుండా యీ ఆచరణలో, ఎట్లా అమలుజరుగుతుందో నాకు అర్థంకావడంలేదు సెలెక్టు కమిటీ దశలో యీ విషయాలన్నీ సాకల్యంగా ఆలోచించవలసిందిగా తెలుపుతున్నాను. అలాగే, యిందులో లైవ్‌స్టాక్‌ను కూడా చేర్చారు. ఎద్దులనుండి ఫిష్ వరకు అక్కడకు తీసుకువెళ్ళవచ్చునన్నమాట అయితే, దానికి సంబంధించి

సిబ్బంది వివరాలుమాత్రం ఇక్కడ కనబడడంలేదు. ఈ విషయాలన్నీ పరిగణనలోకి తీసుకురావాలి మార్కెటుకు తీసుకువస్తే తనకు తప్పకుండా సరియైన ధర దొరుకుతుందని, సక్రమంగా దొరుకుతుందని రైతుకు అనిపించాలి. అదే ముఖ్యమైన ఆశయంగా పెట్టుకొని యీ పనిని నిర్వహించాలి చట్టాలను చేసేటప్పుడు అన్ని విషయాలను సాకల్యంగా ఆలోచించి పకడ్‌బందిగా తీసుకురావాలి. అంతేగాని, మేం చట్టం చేసేశాం, మా పని అంతటితో అయిపోయింది అనే విధంగా చేస్తే మట్టుకు అది ఎవరికీ ఉపయోగముండదు.

ఇందులో వున్న యింకొక ముఖ్యవిషయం ఇక్కడ రైటింగ్ ఆఫ్‌కు అవకాశం యిచ్చారు. ఆ అవకాశం వుండకూడదు. ఎందుకంటే, యిది ప్రైవేటు యిండివిద్యువల్స్ వుండే బాడీ. కనుక, వారి డబ్బు గల్లంతు చేసే ప్రమాదముంది మన అనుభవంలో చూస్తున్నది. కనుక, ఆ చైర్మన్, సెక్రటరీ వారికి పకడ్‌బందిగా కొన్ని బాధ్యతలను అప్పగించి, వారు ఏ రకంగా పని చేస్తున్నారో కనిపెడుతూ వుండాలి. అంతేగాని, రైట్ ఆఫ్‌కు అవకాశం యిస్తే యింక అక్కడ మిగిలేది ఏమీ వుండదు. ఈ విషయాలన్నీ ఆలోచించి చట్టాన్ని పకడ్‌బందిగా తయారుజేసి, దానిని సక్రమంగా అమలుజరపడానికి అవసరమైన ఏర్పాట్లు అన్నీ చేయవలసిందిగా చెబుతూ నేను సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ పి. కోటేశ్వరరావు (పెదకాకాని) :—అధ్యక్షా, ఈ బిల్లు యిప్పటిదాకా వ్యాపార రంగంలో జరుగుతున్న అక్రమాలను, లోపాలను ఒకచోటికి తీసుకొచ్చి కలగాపులగం చేస్తున్నట్లుగా అనిపిస్తున్నది ఎందుకంటే—మార్కెటింగ్ యార్డును ఏర్పాటుచేస్తారు, అక్కడికే ఉత్పత్తి అయిన సరుకును అంతా తీసుకువచ్చి అమ్మాలని చెబుతారు, బాగానేవుంది రైతుతోబాటు వాటిని కొనడానికి వ్యాపారస్థుడుకూడా అక్కడికేవస్తాడు కాని, వారు ఊహించినట్లు రైతుకు ఎక్కువ ధరగాకుండా ఆచరణలో ఏ విధంగా జరుగుతున్నదో ఒక్కసారి గమనించండి. సరుకు మార్కెటింగ్ యార్డుకు వస్తుంది. సరుకు కొనేది ఎవరు ? వ్యాపారస్థులు. పూర్వంకూడా వ్యాపారస్థులే కొనేవారు. పూర్వం వ్యాపారస్థులకు రైతుకు మధ్య కమిషన్ వ్యాపారస్థులువుండేవారు. ఆ కమిషన్ వ్యాపారస్థులు యిప్పుడుకూడా మార్కెటింగ్ యార్డులోనివారు వస్తున్నారు. ఇదివరకు యీ కమిషన్ వ్యాపారస్థులు ఏ విధంగా రైతునుండి కమిషన్ వసూలుచేసుకుని పెడుతూ వుండేవారో యిప్పుడుకూడా అదే పద్ధతిలో చేసుకుంటున్నారు. కాకపోతే, యిదివరకు కమిషన్ వ్యాపారస్థుడికి, రైతుకు సరాసరి సంబంధాలుండేవి, యిప్పుడు వారిద్దరిమధ్య మార్కెటింగ్ కమిటీ అనే మరొక మధ్య దళారీ ఏర్పడుతున్నది. సరుకు యార్డుకు తీసుకెళ్లిన తరువాత యీ మధ్యదళారీ వ్యాపారస్థుడిని నువ్వు యిందులో యింత కమిషన్ తీసుకో అని నిర్ణయిస్తాడు. ఆ కమిషన్ తీసుకుని, రైతు తీసుకువచ్చిన సరుకు వేలంపాడే సమయంలో ఆ 40, 50 మంది కమిషన్ వ్యాపారస్థులంతా ఒకచోట కూర్చుని అబ్బాయ్ మనం పాటపెంచడం ఎందుకు, నువ్వు యీ సరుకు యిక్కడ

తీసుకో, రేపు నేను తీసుకుంటాను అని వారు తమలో తాము ఒక అగ్రిమెంటుకు వచ్చి, రేటు పెరగనివ్వకుండా, రైతువద్ద నుండి అలవలు సులవలకు సరుకు తీసుకువెడుతుంటే రైతుయొక్క యోగక్షేమాలను ఏమాత్రం చూడలేని స్థితిలో యీ కమిటీ వుంటున్నది ఉదాహరణకు గుంటూరు మార్కెటు కమిటీ గురించి చెబుతాను అది మిర్చి పండే ప్రాంతం. మిర్చి మార్కెటుకమిటీ అక్కడ వున్నది. దాని అధికారాన్ని మేము అంగీకరించమని, ఆ మార్కెటు కమిటీ నిర్ణయించిన ప్రదేశములోకి వచ్చి కొనటం అంటే తమ మర్యాదకు, తాహతుకు లోటుఅని, ఆ ప్రదేశానికి రాము అని ఆ వ్యాపారస్థులందరూ కూడ సమ్మెచేశారు. వారు కొన్నాళ్లు ఆ మార్కెటు యార్డును బాయికాట్ చేశారు. అంతేగాదు, చివరకు కోర్టుకుకూడ వెళ్లి దావాలువేసి మార్కెటు కమిటీ యిలాంటి స్థలాన్ని ఏర్పాటుచేయడానికి హక్కులేదనే విధంగా చేయడానికి కూడ చాలతీవ్రమైనకృషిచేశారు ఏమైనా, మార్కెటుకమిటీవ్యాపారస్థులనుఅదుపులోకి తెచ్చి రైతాంగానికి సక్రమమైన ధరలు రాబట్టడానికి కృషి చేసిందాఅంటే అది ఆచరణలో జరగకపోగా రైతాంగం వ్యాపారస్థులతో లాలోచిపడి మీరురండి, మీరు ఇదివరకు కమిషను కొట్లు పెట్టుకున్న మాదిరిగానే మార్కెటు యార్డులో కమిషను కొట్లు పెట్టుకోండి, పూర్వంవలె కమిషను తీసుకోండి, వ్యాపారం చేసుకోండి అని చెప్పి కమీషను వ్యాపారస్థులందరిని కూడా యార్డులోకి తెచ్చారు. కమిషను వ్యాపారస్థుల దగ్గరనుంచి మార్కెటుకమిటీ అద్దె వసూలుచేసింది గుంటూరులో 52 మంది వ్యాపారస్థులు వుంటే సంవత్సరానికి 22 వేల రూపాయలు అద్దె వసూలుచేస్తుంది. ఇది మార్కెటు కమిటీకి జరుగుతున్న ఉపయోగం. కాని వ్యాపారస్థులు మాత్రం నూటికి రెండు రూపాయల చొప్పున కమీషను వసూలు చేసుకుంటూనే వున్నారు. ముందుగానే ఫలాన గ్రామం నుంచి ఫలాన కమిషను వ్యాపారస్థునికి సంబంధించిన రైతాంగం వస్తున్నారు అని తెలుస్తుంది రైతాంగం ఆ యార్డులోవుండే ఫలాన కమిషను వ్యాపారస్థుని దగ్గరకే తీసుకువెళ్లి, అమ్మాలనే విధంగా అట్టి అవకాశాలు కల్పిస్తున్నాయి తప్ప మరేమీలేదు. విరుద్ధనగర్ మార్కెటులో యీ రేటువుంది, పాట్నా మార్కెటులో యీ రేటు, కొచ్చిన్‌లో యీ రేటు, కొలంబో మార్కెటులో యీ రేటు వుంది కనుక యింత రేటు సంపాదించడానికి అవకాశం వుంది అని బోర్డులుపెట్టి ప్రచారంచేసి రైతాంగానికి కావలసిన అవకాశం కల్పిస్తున్నదా అంటే అటువంటిదేమీలేదు. రైతు తన సరుకుతెచ్చిపెట్టుకున్న తరువాత, కాపలా కాసేనాధుడు కూడలేడు, గోడౌన్ సౌకర్యాలులేవు. ఆ స్థలం అద్దెకు తీసుకున్న కమిషను వ్యాపారస్థులు చిన్న చిన్న పంళ్లు వేసుకుంటే ఆ పంళ్లలో పెట్టుకున్న సరుకు వర్షంవస్తే తడిసిపోవడం, పెద్ద వర్షంవస్తే మిరపకాయల బోరాలు ఆ ప్రవాహంలో కొట్టుకుపోవడం, కొన్ని యీతలు వేయడం యథార్థం. ఇది అందరికి తెలిసినదే. పత్రికలలో ప్రకటనలేక గత సంవత్సరం ఫాటోలు కూడ ప్రకటించిన విషయం ప్రభుత్వం దృష్టికి కూడా వచ్చింది రైతాంగంతెచ్చిన సరుకుకు ప్రభుత్వం గోడౌన్ సౌకర్యాలు కలుగజేసి అందుకున్నదా అంటే అట్టి అవకాశంలేదు.

రైతుకు తను తెచ్చిన సరుకుకు మార్కెటు రేటు ఇంతవుంది అనికూడ తెలియదు, కేవలం కమిషను వ్యాపారస్థుని ఆమోదంమీద ఆయన అమ్ముకోవలసిన దుస్థితి ఏర్పడింది. అటువంటి పరిస్థితులలో రైతు ఏదో ఒక రేటుకు అమ్ముకుపోతున్నాడు. రైతుకు న్యాయమైనధర రాబట్టడానికి మార్కెటు కమిటీ పాలకవర్గం చేయవలసిందేమంటే—ఏయే మార్కెట్లులో ఏయే రేట్లు వున్నాయో చూచి ఆయా రేట్లు రాబట్టడానికి తగిన సద్ధతులు ఆలోచించాలి అవి రైతాంగానికి తెలియజేయాలి కరపత్రాలు వేసిగాని, మరోపద్ధతి ద్వారా గాని రైతాంగానికి ఏరోజుకారోజు ఆ రేట్ల వివరాలు తెలియజేయాలి. ఒక్కొక్కసారి రైతాంగమంతా సరుకు తెచ్చినప్పుడు మార్కెటులోకి కావలసినంత సరుకు వచ్చింది, ఎవరంతటివారు విడివిడిగా కొనుక్కోవచ్చు, పోటీ పడకూడదు అని వ్యాపారస్థులు తమలో తాము ఒప్పందం చేసుకొంటుంటే—రైతుకు సరుకు మిగిలిపోయి చివరకు వారు అడిగిన రేటుకే యిచ్చుకోవలసిన స్థితి వస్తోంది. ఇట్లా జరగకుండావుండాలంటే మార్కెటు కమిటీ ఆర్థిక సదుపాయం ఏర్పరచాలి. మార్కెటు కమిటీ రైతు దగ్గరవున్న సరుకును హామీగా పెట్టుకొని 80 శాతం డబ్బు రైతుకు యిచ్చి, గోడౌను సౌకర్యాలు కలిగించి, ఉత్తరోత్తరా మార్కెటు రైజ్ అయినప్పుడు అమ్మే పద్ధతులు ఏర్పాటు చేయకపోతే—కమిషను వ్యాపారస్థులకు ఇదివరకు విడిగా కొన్నప్పుడు వచ్చే లాభాలు అంతకంటే నమ్మకంగా ఒకేచోట తనకు కావలసిన సరుకు ఎక్కువ సంఖ్యలో బోరాలు వస్తుంటే, తాము ఏరుకొని కాని, ఎక్కువ లాభాలు తీయడానికి మార్కెటు కమిటీ అవకాశాలు కల్పిస్తున్నది గతములో రైతులు సరుకు తెచ్చినప్పుడు వ్యాపారస్థులు పోటీలుపడి మాకు కావాలంటే మాకు కావాలని కొనేవారు, కాని యిప్పుడు రైతాంగం తమ సరుకు యీనాడు ఏమవుతుందో రేపు ఏమి అవుతుందోనని మార్కెటుకు తెస్తే వ్యాపారస్థులు పోటీ తగ్గించుకొని-అలవసులవలకు-సరుకు తీసుకువెళ్లే పద్ధతులు అవలంబిస్తున్నారు. కనుక ఎప్పటికప్పుడు రేటు సక్రమంగా నిలబెట్టడానికి రైతాంగానికి కావలసిన అవకాశాలు కల్పించకపోతే మార్కెటు కమిటీ రైతాంగానికి ఉపయోగపడకపోగా, వ్యాపారస్థులకు సులువైన పద్ధతిలో నాణ్యమైన సరుకు అందించడానికి ఒక సాధనంగా యీ మార్కెటు కమిటీ తోడ్పడుతుంది తప్ప రైతాంగానికి వ్యాపారస్థులు తీసే అదనపు లాభాలనుంచి గాని, మోసపు తూకాలనుంచిగాని రక్షణ వుండటంలేదు. రైతాంగానికి రక్షణ యిచ్చి తోడ్పడటం లేదనేది గుంటూరులోని మార్కెటు కమిటీ ఆవరణలో జరుగుతున్న వాస్తవగాథ. ఈ పరిస్థితిమంచి మార్గాలంటే వెంటనే ఏమి చేయాలి? ప్రధానంగా మార్కెటు కమిటీ దళారీపనిగా రైతులారా మీరు సరుకు తెండి, వ్యాపారస్థులారా కొనుక్కోడానికిరండి అనిచెప్పి ఇద్దరూ వచ్చాక [illegible] సరుకు కొనుక్కు వెళ్లండి అనే పద్ధతిలో చేయడం కాకుండా మార్కెటు కమిటీయే ప్రధానమైన బాధ్యత వహించి రైతులకు రక్షణ యిచ్చి సక్రమమైనరేట్లు, తూకాల విషయంలో రక్షణ, పెట్టుబడికికూడ కావలసిన రక్షణ యివ్వడం చాలా [illegible]. లేకపోతే రైతు దృష్టి ఎంతసేపూ సరుకు

తెస్తున్నాము తప్ప మన సరుకు అమ్మడం లేదు, ఉన్న సరుకుకు కావలా కాయడానికి కూడ ఎవ్వరూ లేరు, ఇదివరకు ఇంటిదగ్గరనుంచి సరుకు తెస్తే వ్యాపారస్థుడే అమ్మేవాడు, ఇప్పుడు సరుకు తెస్తే, వ్యాపారస్థులు నమ్మేచేస్తే మార్కెటు కమిటీ అమ్మించలేకపోతే, సరుకు మార్కెటు కమిటీలో పెట్టిన తరువాత ఇంటిదగ్గర పనులు చూచుకోవాలంటే వెళ్లడానికి లేదు; తీసుకువచ్చిన డబ్బు అయిపోతే తిండికి కూడ లేని పరిస్థితి—రైతులు నానా అవస్థలు పడి ఏదో ఒక రేటుకు అమ్ముకుని—వ్యాపారస్థులను బ్రతిమిలాడి, అంటగట్టవలసిన దుస్థితి యీనాడు వుంది. మార్కెటు కమిటీ ఆధ్వర్యాన జరుగుతున్నది ఇది. ఇది వ్యాపారస్థుల పాలిట కల్పతరువుగా వుంది తప్ప రైతాంగం శ్రేయస్సు చూచే పద్ధతిలో లేదు. అట్లా వుండాలంటే నేను చెప్పిన పద్ధతిలో మార్పులు చేయాలని మనవిచేస్తూ, యీ అవకాశమిచ్చినందుకు మీకు ధన్యవాదాలర్పిస్తూ నేను విరమిస్తున్నాను.

శ్రీ సి. హెచ్ రామయ్యచౌదరి (నరసరావుపేట) — అధ్యక్షా, మార్కెట్ కమిటీలను ఏర్పరచాలనే సంగతి చాలా రోజులనుంచి వింటున్నాము. రైతాంగానికి సక్రమమైన ధరలు కలుగజేయాలని రైతాంగాన్ని దళారీలనుంచి రక్షించాలనే ఉద్దేశంతోనే మార్కెట్ కమిటీలను ఏర్పరుస్తున్నారు. ఆచరణలో మార్కెట్ కమిటీలు అన్నీ ఏరకంగా జరుగుతున్నాయి, అనుకున్న ఆశయాలు సాధిస్తున్నాయా అంటే అది జరగడంలేదు. ఇప్పుడే నా మిత్రుడు మాట్లాడుతూ చెప్పారు. మార్కెట్ కమిటీలలోనికి కూడా కమిషన్ ఏజెంట్లు వస్తున్నారు. సరుకు సరిగా కొనడంలేదు. వారు లాలోచీ కావడంవల్ల దాదాపు అనుకున్న విధంగా రైతులకు లాభం జరగడంలేదు. నామకహా జరుగుతున్నాయి కాని వేరే విధంగాలేవు వాస్తవ పరిస్థితి ఏమిటంటే రైతాంగానికి ఏది కల్గుగ జేయాలని ఆశిస్తున్నామో అది జరగడంలేదు కమీషన్ ఏజెంట్లు మాత్రం రైతులను వదలిపెట్టడంలేదు అనేకరకాలుగా ఉపయోగించుకొని లాభాలను పొందుతూనే ఉన్నారు. ఈ బిల్లు కమీషన్ ఏజెంట్లను అరికట్టడానికి ఆశించిన బిల్లు అయినప్పటికీ అది జరుగుతున్నదా అనేది ప్రశ్న దీనివల్ల వారిని అరికట్టడం అసాధ్యమని తేలుతుంది మార్కెటింగ్ కమిటీలను పెట్టి warehousing facilities కలుగజేసినపుడు ధర వచ్చినపుడు అమ్ముకోగలుగుతాడు. సరుకు తెచ్చి మార్కెట్‌లో అమ్మాలంటే ధరబాగానే తెలియదు, నిలువ ఉంచాలంటే అవకాశాలు లేవు, warehousing facilities లేవు. రైతులకు కావలసిన అవసరం డబ్బు, సరుకు అక్కడ పెట్టినందువల్ల తీసుకు వెళ్ళడానికి వీలులేదు. జరిగే కార్యక్రమం ఏమిటంటే— సరుకు తీసుకువెళ్ళి కమీషన్ ఏజెంట్ల ద్వారా డబ్బుకు పెట్టడం, తరువాత కొనేవాళ్ళు వచ్చినపుడు లాలూచీగా జరపడం ఈ విధంగా జరుగుతున్నది. దానిని తొలగించడానికి సరియైన చర్యలు తీసుకోవాలి. మార్కెట్ కమిటీలు సరుకునిలువతీసుకుని కనీసం 75 % ఇవ్వాలనే ఏర్పాటు లేకపోతే బిల్లులో మనం అనుకున్న కోరికలను తీర్చదని నేను ముఖ్యంగా నమ్ముతున్నాను. ఈ కమిటీని ఏర్పరిచే సందర్భంలో సెక్షన్ 6 గురించి

ఆలోచించాలి. Constitution of the committee సక్రమంగా లేదని నా ఉద్దేశం క్లాజు 5 (1) క్రింద "Every Market committee shall consist of such number of members, being not less than twelve and not more than sixteen, as may be fixed for it by the Government and shall be constituted in the following manner (i) not less than half the members to be appointed by the Government, after consultation with the Director of Marketing, from among the growers of agricultural produce and the owners of livestock and products of livestock in the notified area," అని ఉంది ప్రభుత్వమే 12 గురు ఉన్న కమటీలో ఆరుగురిని నామినేట్ చేస్తే మిగిలిన వారిలో ఒకరిని కో ఆపరేటివ్ సొసైటీల నుంచి రిజిస్ట్రారుగారు నామినేట్ చేస్తే—

*Sri Vavilala Gopalakrishnayya.*— On a point of order, Sir P. W. D. మంత్రిగారిని press gallury కి ఎప్పుడు transfer చేశారు?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ .— ప్రెస్ గాలరీలోకి పోకూడదా?

శ్రీ పి వి నరసింహారావు — మెంబరుకానివారు ఇక్కడ House లో కూర్చోకూడదని ఉన్నదే కాని Member అయినవారు మరొకచోట కూర్చోకూడదని లేదు

శ్రీ ఎ. సర్వేశ్వరరావు ·— 'Accredited correspondents list' లో పేరు ఉండాలికదా, లేక పోతే లేదు. మంత్రిగారికి అటువంటి కార్డు ఉంటె ఫరవాలేదు.

శ్రీ పి రాజగోపాలనాయుడు — ఈ ప్రశ్న ఇదివరలో వచ్చింది ఇదివరలో లక్ష్మీకాంతమ్మగారు Chair లో ఉన్నపుడు చెంగల్రాయుడుగారు ప్రెస్ గాలరీలో కూర్చున్నారు. అప్పుడు అలా కూర్చోకూడదని నిర్ణయం జరిగింది

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ ·— అదేదో నాకు చూపిస్తే బాగుంటుంది. I will find out.

శ్రీ పి వి. నరసింహారావు — ఉండకూడదని లేకపోతే ఉండవచ్చుననే అర్థం.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ — రాజగోపాలనాయుడుగారు ఎప్పుడో జరిగింది చెప్పారు అది చూచి చేద్దాము.

శ్రీ ఎమ్. రాంగోపాల్ రెడ్డి:—మినిస్టర్ గారు అక్కడలేరు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్·—ఉన్నారు. ఇప్పుడే వెళ్ళినారు. ఉండవచ్చునా, లేదా అనేది study చేసి చెబుతాను.

Sri P. V. Narasimha Rao:—The Leader of the opposition is also there.

**Mr. Deputy Speaker:**—He also should not to be there?

శ్రీ ఎ. సర్వేశ్వరరావు·—Press pass ఉందో లేదో—

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ —అది ఉండదులేండి.

శ్రీ సి హెచ్ రామయ్య చౌదరి —సెక్షన్ (5) క్రింద ఒక representative of the Central Government కాని స్టేటు గవర్నమెంటుకాని ఉండాలి మిగిలిన ముగ్గురు మాత్రమే ఎలక్షన్ వల్ల ట్రేడర్సునుంచి రావాలని చెప్పారు. క్లాజు 3 (b) క్రింద మొత్తం మందిలోనుంచి— నామినేట్ చేసిన వారిలోనుంచి కూడా— ఛైర్మెన్ కాని వైస్ ఛైర్మెన్ కావాడానికి వీలున్నది సబ్ క్లాజ్ 3 ప్రకారం గవర్నమెంటువారు నామినేట్ చేసిన growers మాత్రమే ఉండడానికి అవకాశం ఉంది. Growers by election or other method ఇందులోనికి రావడానికి అవకాశం లేనట్లే కనబడుతుంది. దీనిని గురించి సెలక్టు కమిటీవారు తీవ్రంగా ఆలోచించాలి. Growers కు effective representation- not by indirect methods but by direct methods— ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నాను. సెక్షన్ 7 లో మరొక లోటు కనబడుతోంది. అది అంత ఉచితమైన పని కాదని అనుకుంటున్నాను సెక్షన్ 7 proviso— "Provided that the market committee may exempt from the provi-ions of this sub-section any person w. o carries on the business of purchasing or selling any notified agricultural produce, livestock or products of livestock not exceeding such value as may be prescriped" అసలు exemption అనేది notified market అయిన తరువాత ఏ వ్యక్తికి అయినా ఎందుకు ఇవ్వాలి? ఏ కారణాలతో ఇవ్వాలని డిపార్టుమెంటుకు వదిలిపెట్టినా చాలావరకు misuse చేయడానికే దోహదం అవుతుందేమో, అటువంటి ప్రొవిజన్ ఉండడానికి వీలులేదని exemption ఉండకూడదని నేను అనుకుంటున్నాను. రెండవ ప్రొవిజో ఇలా ఉన్నది— "Provided further that a person selling notified agricultural produce, livestock or products of livestocks, grown, reared or produced by him shall be exempt from the provisions of this sub-section, but the Government may, for special reasons to be recorded in writing, withdraw such exemption in respect of any such person." ఈ exemptions ఎందుకుండాలి? ఒకవేళ ఏకారణంవల్లనైనా exemptions ఉండాలని అంటే withdrawal వగైరా ప్రభుత్వం చేతులలో పెట్టుకోడం ఉచితంగా లేదని అనుకుంటున్నాను.

*Sri A Balaram Reddy* —It applies to the producers. Otherwise he has to take a license.

*Sri Ch. Ramaiah Chowdary* —Everybody from a village now a days might say that he is the producer. A man having one cent of land may also claim that he isa producer and atthe same time he may claim also that he is the real producer and the stock is his. Therefore such exemptions may lead to false claims and false exemptions also. Therefore, it is not desirable to keep that exemption as it is Sir

*Sri A Balaram Reddy* ·—Otherwise everybody that brings the produce to the market must take a license. It comes to that.

*Sri Ch Ramaiah Chowdary* —If that be the case, the Hon'ble Minister or anybody in this House may say and claim that he is th producer and claim exemption from the market. He may say that 'I am obliged to take out a licence' An absentee land lord may claim this These are the difficulties that I am visualising I think, the Select Committee in its wisdom would consider all these aspects and accordingly frame and amend these provisos under Section 7. Accordingly the explanation also for the same reason—the Co-operative Societies are being asked for exemption, not liable to exemption, simply because-suppose all the producers of a Co-operative Society are producers If a principle that is enunciated by the Hon'ble Minister in the above proviso is applied, why a real grower or the growers forming a Co-operative society shall not be entitled to get exemption Sir ? Therefore this section needs some consideration by the Select Committee and appropriate amendment be brought about so far as Section 7 is concerned తరువాత మొదటిలో నేను మనవి చేశాను, అధ్యక్షా, మార్కెటింగు కమిటీలు సరిగా పనిచేయకపోవడానికి అనేక కారణాలున్నాయి వాటినన్నిటిని సక్రమంగా చేసి క్రమబద్ధమైన పద్ధతిలో పెట్టకపోతే ఏమీ ఉపయోగం ఉండదు, ఆశించిన పద్ధతులలో జరగదు మార్కెటింగు కమిటీకి సరుకు నిలవచేసుకొనడానికి godowns ఏర్పాటుచేయాలి, warehousing పరిస్థితులు ఏర్పరచాలి రైతు deposit చేసిన సరుకు విలువలో 70 % మీద డబ్బుతీసుకొని వెళ్లే విధముగా banks తో సంబంధం పెట్టుకుని డిపాజిట్టు చీటిమీద డబ్బుయివ్వడానికి ఏర్పాటు చేయాలి ఆ పద్ధతి చాలా అవసరం అధ్యక్షా, ఈ పరిస్థితులలో ఏదో బిల్లు పాసు చేశాము అనుకుంటే అమలుపరచడం కష్టమవుతుంది. కాబట్టి దీని గురించి సక్రమంగా ఆలోచించి సెలెక్టు కమిటీలో తగినటువంటి మార్పులు తెచ్చి మళ్లా సభకు తీసుకువస్తారని ఆశిస్తున్నాను. ఈ అవకాశం యిచ్చిన తమకు కృతజ్ఞత తెలుపుతూ విరమిస్తున్నాను

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—అధ్యక్షా, రెండు ప్రాంతాలలో ఉన్న భిన్న శాసనాలను సమన్వయం చేస్తున్నాం అన్నారు. ప్రభుత్వానికి ఒక reputation ఉన్నది. ఇలాంటి బిల్లులను ఎలక్షన్ల ముందు తీసుకొనిరావడం తరువాత lapse అయినదనే దానికి కూడా అవకాశం ఉంది క్రిందటి తడవ ఈ బిల్లు పరిస్థితి ఆ విధముగానే జరిగింది. ఆ పద్ధతిని ప్రభుత్వం అవలంబిస్తున్నది. ఈ బిల్లు తీసుకొని రావడంలో మార్కెటింగు కమిటీ ద్వారా అంతా కంట్రోలు చేస్తాం అన్నారు. అది చాల మంచిపని, రైతుకి రావలసిన ధరవచ్చి మధ్య దళారులు తగ్గిపోయే పరిస్థితి వస్తే సంతోషించవలసిన విషయమే. దీనిలో (1) constitution of the marketing committee (2) function of the marketing committee అనే రెండు ప్రధానమైన భాగాలున్నాయి, constitution of the committee యిదివరకు మదరాసు ప్రాంతంలో ఉన్నంతవరకు అది బహుశా అధ్యాయిజరీ ప్రభుత్వంలో ఏర్పడిందని నాకు జ్ఞాపకం—నాకు దానిలో democracy ఉండడానికి ప్రయత్నం చేశారు. Democratic institutions వచ్చిన తరువాత అది పోయి

కంప్లీటుగా ఎలక్షన్లు పోవాలని చెప్పారు. ఎలక్షన్లుపోయి ప్రభుత్వం నామినేటు చేసిన వారు ఉండాలనేదే ప్రభుత్వ విధానమైనది అయితే వ్యాపారస్థులకు మాత్రం ఎలక్షన్లు అన్నారు గుంటూరు మార్కెటింగ్ కమిటీలో అనుభవం ఉంది. గుంటూరు జిల్లా సాహుకార్లు పొగాకు వ్యాపారస్థులు పెద్ద ప్రయత్నంచేసి చిన్న వ్యాపారస్థులను రాకుండా చేయాలనుకున్నారు కాని ఆ వెనక ఉన్న వోటర్సు, రైతు వోటర్సు combined అయి monopoly గా నడపాలని ప్రయత్నం చేస్తున్న I L T D. Agent ను ఓడించి democratic set up గా హాపి రాష్ట్రం మొత్తంమీద చాల ఆదర్శవంతంగా చేశారు. కేంద్ర ప్రభుత్వం కూడా గౌరవించింది అయితే వ్యాపారస్థులకి ఎలక్షన్లు కావాలంటున్నారు, రైతులకు అక్కర్లేదంటున్నారు ఇది half hearted attitude ను సూచిస్తున్నది రైతుల విషయం వచ్చేసరికి ఎలక్షన్లు అక్కర్లేదు, ఎలక్షన్లు చాల బెడదగా ఉంది అన్నారు నామినేషను పద్ధతి అన్నారు. అయితే దీనివల్ల అంతాకూడా గవర్నమెంటు తరఫున అధికారంలో ఉండేవారు రావచ్చును, పొరపాటో గ్రహపాటో కాని ఈ పద్ధతి వల్ల రెండో point of view చెప్పడానికి మనిషి లేకుండా పోతారు. Sugar factory విషయంలో నామినేటు చేసి గవర్నమెంటు మనుష్యులను ఏర్పాటు చేశారు. జిల్లా పరిషత్తులో ఎలక్షన్లు పెట్టారు 2% 1% ఒకరైనా opposition వారు రావడానికి వీలయింది. అయితే నల్గొండలో చాల మంది opposition వారు వచ్చారు. ఏమి చేయాలనే సమస్య వచ్చింది మార్చుకోవడానికి వీలు లేదు. Democratic set up లో opposition కు చాలా ప్రధానమైన contribution ఉంటుంది Democratic sentiment ను భావాలను గౌరవించాలి. ఎలక్షన్లు పెడితే ఖర్చయిపోతుందనే సిద్ధాంతాన్ని చెప్పుకుంటూ పోతే అంగీకరించుకుంటూ పోతే ఆ సిద్ధాంతం ప్రకారం అసెంబ్లీకి వర్తిస్తారేమో నని భయంగా ఉంది Assembly Constituencies చాలా ఎక్కువగా ఉన్నాయంటారేమో. అందువల్ల ఖర్చు ఎక్కువవుతుందనే కారణం చెప్పి ఎలక్షన్లు వద్దనే సిద్ధాంతాన్ని ఏమాత్రం అంగీకరించడానికి వీలులేదు. ఏవేవిదాని క్రిందకి వస్తాయనేది ఆక్టులో పెట్టలేదు ఆక్టు తయారు చేసేటప్పుడు ఏవైతే ఉపయోగిస్తాయో ఆ items దానిలో లిస్టు వ్రాస్తాము దానిని మార్చవలసి వస్తే నోటిపై చేయడానికి అధికారం అడుగుతున్నారు ఇది లెజిస్లేషనులో చాలప్రధానమైన లోపము. శాసనసభ ముందు పెట్ట వలసిన వాటిని పెట్టకుండానే నోటిఫికేషను యిచ్చే అధికారం ప్రభుత్వానికివ్వడం ద్వారా శాసనసభ తన హక్కులను surrender చేయడం అవుతుంది. దీనిలో పెట్టకపోవడం చాల అన్యాయం. చాలా చిన్న చిన్న Items కూడా పెట్టినారు కాకరకాయలు కూడా అందులో పెట్ట బడ్డాయి. కరేలా అంటే కాకరకాయ అని తెలుసుకున్నాను. దానికి కూడా మార్కెటింగు ఆక్టు వర్తిస్తుందంట. రేపు ప్రొద్దున్న గోంగూర కూడా పెడతారేమో, అనుమానంగా ఉంది ఇందులో కొన్ని తెలియలేమి అజ్వల్ అంటే వాము అట. వాముకి మార్కెటింగు కమిటీ ఎందుకు? ఆంధ్ర దేశంలో అంత సాగు చేస్తే ఎంత వాము పండుతుంది. లెక్క ఒకటి ఉంది. ఎంత లెక్క తయారవుతుందో తెలియదు 54 items తెలంగాణాలో వేశారు. ఆంధ్ర లో వేసినవి.........

శ్రీ కె. సీతయ్య గుప్త — కరేలా అంటే గడ్డి నువ్వులు, కాకరకాయ కాదు.

శ్రీ దామోదర రెడ్డి (షాద్‌నగర్) — గడ్డి నువ్వులకు రాంతిల్ అంటారు తెలంగాణాలో.

శ్రీ తెన్నేటి విశ్వనాథం — కాకరకాయను ఏమంటారు? ఢిల్లీలో కరేలా అంటారు ఇక్కడేమంటారు?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— కరేలా అంటారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— గడ్డి నువ్వులు రామతిల్ అని వేరే వ్రాశారు. కరేలా అండ్ కాకరకాయ అని అంటారు కాగితము చూసి నువ్వులు కొనబోతారు ఈరెండింటిలో ఏదయినట్లు? ఒక definiteness లేదని తెలుస్తున్నది. ఆ ఒక్కదానిపైన నేను press చేయవలసిన అవసరము లేదనుకోండి నాము మన స్టేటులో ఎంత produce అవుతుంది మార్కెటింగ్ ఎంత వుంది దానికి కావలసిన మార్కెటింగ్ ఏర్పాటు చేశారా? ఈ జాబితాలో cotton, lint, cotton waste అని వుంది. ఈ మూడు దాదాపు ఒకటే product క్రింద రావాలి. 8 items గా ఎందుకు పెట్టారు, ఈ items పెట్టడములో comprehensive understanding లేకుండా వివరాలు ఇస్తున్నారా? మొత్తము general understanding కి సరి పోయే main produce ఇస్తున్నారా? Cotton అంటే ఈ మూడు వస్తువులు రావా? అందువల్ల ఒక definiteness లేదని మనవిచేస్తున్నాను. Exemption తీసుకోమన్నారా? దానికి జవాబు ఏమి అన్నారు. అతికాదు అక్కడికి తీసుకొని వచ్చినవారికి exemption ఇవ్వకపోతే వారు లైసెన్సు తీసుకోవద్దా అన్నారు. అంటే నా అనుమానము exemption పొందనివారందరు లైసెన్సు పొందాలని అర్థమా? ఎవరయితే సరుకు మార్కెటుకు తీసుకొనివస్తారో వారందరు exemption పొందుతారా? జనరల్‌గా పొందితే దీనిలో వ్రాయనక్కరలేదు. మార్కెట్టుకు produce తెచ్చే ప్రతివారు - he is free to carry to the market అంటారా, సరిపోతుంది. అదిగాకుండా వారికి exemption ఇస్తాము అంటున్నారు. ఎవరికి, వచ్చేవారికా. వీరిలో కొందరికా లేక అమ్మకము జేసే దళారీలకా? లేక మార్కెటులో వుండి వ్యాపారము చేసేవారికా, ఎవరికి ఈ exemption. Exemption అనే ప్రొవిజను ఒక class of category ని ప్రక్కకు నెట్టడానికి exemption తీసుకొని వచ్చారు Exemption తీసుకొని రావడములో abuses ప్రధాన కారణముగా వుంటుంది. బలరామిరెడ్డిగారు చెప్పినట్లు అయినట్లయితే 4 మాటలు అక్కరలేదు "You are not going to ask every producer to have a licence to enter into the market. ఆ తరువాత మార్కెటింగ్‌లో ఒకటి చెప్పారు ఎన్నికలగురించి ఇప్పుడు మాట్లాడితే లాభము లేదు. వరుసగా తీసుకొని వచ్చారు. ఎవరైతే మినిస్టరుగా వుంటారో వారు ఎవరిని కావాలంటే వారిని ప్రెసిడెంటుగా చేస్తారా? గుంటూరు జిల్లాలోని మార్కెటింగ్ యార్డు గురించి కొంత చెప్పాలి. టొబాకో కొన్నాళ్ళు పెట్టారు. Groundnut,

ఆ తరువాత మిర్చి కొన్నాళ్ళు పెట్టారు ఏమి జరుగుతోంది అంటే దళారీలు అక్కడకు వచ్చి కూర్చున్నారు వారు ధరలు నిర్ణయిస్తున్నారు. గ్రామాలలో అయితే కాస్త రైతులకు బలము వుంటుంది మార్కెటుకు తెస్తే బాగుంటుందని అక్కడకు తీసుకుని రమ్మన్నాము. మార్కెటులో అయితే వ్యాపారస్థులకు బలము వుంటుంది రైతుకు బలము వుండదు కనుక regulated market లో ఆఫీసర్లు వుంటారుకనుక రక్షణ వుంటుంది అంటున్నారు. గుంటూరు పరిస్థితి ఏమి? మార్కెటుకు వచ్చినపుడు వారు ఏ ధర చెబితే ఆ ధర. క్రిందటిసారి ఏజంట్లు అంతా కలిసి మిర్చి వారిదగ్గర వుంచారు. వారి దగ్గర వుంచినట్లు కాగితము వ్రాసియిచ్చారు. ఈలోగా పెద్ద వర్షాలు వచ్చి మొత్తము మునిగిపోయినది. 20 లక్షలనుంచి 60 లక్షల రూపాయల విలువ గలిగినది మునిగి పోయినది అని ప్రభుత్వ అంచనా దానికి మేము ప్రశ్న వేస్తే మునిగిపోయినమాట నిజమే. అంత ఖరీదు చేస్తున్నమాట నిజమే. ఎవరు బాధ్యత వహిస్తారు అని. ఎప్పుడైతే కంట్రాక్టరుగాని, మధ్య దళారీలు తమ hold లో వుంచుకొన్నారో దానికి జవాబుదారీ ఎవరవుతారు పొరపాటున పెట్టుకొన్నావు వెళ్లిపో అన్నారు రైతును కనుక protection ఎక్కడవుంది తన దగ్గరలేదు తాను తీసుకోలేదు. ధర నిర్ణయించలేదు అక్కడ వుంచారు వారికి ఇవ్వడమా గవర్నమెంటు తీసుకోవడమా? అలాంటిది పోవాలి. ఇదివరకు జరిగిన పద్ధతి అది. produce తీసుకొని వచ్చిన రైతుకు market rate లోని 80 శాతము వారికి Marketing Committee సరాసరి డబ్బు pay చేయడముగాని, లేక బ్యాంకుద్వారాగాని ఇచ్చి, అమ్మకమయిన తరువాత ఆ 80 శాతము వారు తీసుకొని మిగతా 20 % రైతుకు ఇస్తే, produce తీసుకొనివచ్చిన వారికి వారి సరుకు అమ్మకమవుతుంది అనే ధైర్యము వుంటుంది లేకపోతే regulated market ప్రయోజనము లేదు. సత్తెనపల్లి గురించి మా అనుభవము చెబితే మంత్రిగారికి ఉపయోగ పడుతుంది. అక్కడ ఒక weighment officer ని వేశారు. ఆయన ఎన్నడూ అక్కడకు పోయేవారు కాదు. అమ్మకము జరిగేది ఆ ఊళ్లోకి వచ్చేదికాదు. ఎవరైతే ప్రభుత్వానికి సంబంధించిన మార్కెటింగ్ కమిటీ పెద్దలున్నారో వారి ఇష్టము లేని వారి వస్తువులన్నీ అక్కడ పెట్టేవారు అవి మాత్రము అమ్మడానికి వీలులేదు వారికి ఇష్టము వున్నవారున్నారే వారు ఊళ్లో మిర్చి అమ్ముకోవచ్చు బజారులోనికి పోవచ్చు లారీలలోకి పోవచ్చు. They never objected ఈ restriction వారికి కావలసిన వారికా. When a rule is there is it applied to all people or only concerned people రామయ్య చౌదరిగారు తీసుకొని వచ్చిన పాయింటు అందుకే మనవిచేస్తున్నాను ఈ opportunity వారు ఎందుకు పెట్టుకొన్నారు అంటే ఎప్పుడైనా చిక్కువస్తే మార్కెటింగ్ కమిటీ కాగితము లలో వ్రాసి పెట్టుకోవచ్చు వలానా వారివి exempt చేశాము అని. అందువల్ల రామయ్యచౌదరిగారికి ఈ అనుభవము కాకపోయినా వారికి కూడ అనుభవము వుంది particular గా ఎట్లా abuse చేస్తారని వారన్నారు Abuse చేశారని చూపిస్తున్నాను. ఇందాక కోటేశ్వరరావుగారు చెప్పారు. గుంటూరు జిల్లా మార్కెటింగ్ సిస్టమ్ కావాలని కోరినది. గుంటూరు జిల్లా గతి ఏమివచ్చినది

అంటే ఈ మార్కెటింగ్ సిస్టమ్ ఎత్తిపారవేయండని కోరవలసివచ్చింది ఎందువల్ల అంటే పొగాకు తెచ్చి అక్కడ పెడితే I.L.T.D. కంపెనీకి సంబంధించినవారు అక్కడకివచ్చి కూర్చునివుంటే, దానికి సంబంధించిన దళారీ పెద్దలు అక్కడకువచ్చి కూర్చునివుంటే I.L.T.D. కంపెనీ తాను బేరము చేసేదికాదు, దళారీలను కొనమంటే వీరు తక్కువ ధరకు కొనేవారు I.L.T.D. వారు బేరములోనికిరారు. ఎవరైతే కొన్నారో వారికి "మీరు తక్కువ ధరకు కొనిరండి. మీకు డబ్బు ఇస్తాము" అని I.L.T.D. కంపెనీ చెబుతుంది గుంటూరులో వారు పెద్ద వ్యాపారస్తులు. ఇవాళ భారతదేశములోనే పెద్ద వ్యాపారస్థులుగా కూర్చున్నారు. అది వేరు

( The quorum bell was rung )

ఇప్పుడువున్న మార్కెట్స్ గ్రామాలలో కాకుండా పంచాయతీఏరియాలలో, మునిసిపల్ ఏరియాలలో వున్నాయి వాటికి ఇదివరకు మార్కెట్స్‌మీద కంట్రోలు వుండేది. ఇప్పుడు వాటిని కమిటీస్ క్రిందకు తీసుకువస్తున్నారు. దానివల్ల మునిసిపాలిటీలకు వచ్చే ఆదాయం తగ్గిపోతుంది అందుకు కొంత నష్టపరిహారం ఇస్తామన్నారు ఏరియా మునిసిపాలిటీలో వున్నా, కంట్రోలుమాత్రం మార్కెటింగ్ కమిటీకి వచ్చింది అందువల్ల మునిసిపాలిటీలకు ఆదాయం తగ్గడంవల్ల పది సంవత్సరాలవరకు నష్టపరిహారం ఇస్తామని చెప్పారు. మునిసిపాలిటీవారు ఎలాగూ ట్రాఫిక్ బాగుచేయరు, మార్కెటింగ్ యార్డ్ క్లీన్ చేయరు కనుక దానిని రిస్ట్రిక్ట్ చేయడానికి ఇలా పెట్టామన్నారు, అందుకు సంతోషం. దీనిలో ఎగ్జెమ్షన్స్ లేకుండా వుండాలి. జనరల్‌గా చాలా మార్పులు రావాలి. ఏ ఏ కమ్మోడిటీస్ కలుపబోతున్నారో వాటిని విధిగా లిస్ట్‌లో వుంచాలి. ఎపెన్‌డిక్స్‌లోనైనా, నోటిఫికేషన్‌ద్వారా అయినాసరే తెల్పాలి లేకపోతే ఈ బిల్లు డిఫెక్టివ్ అవుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎ. సర్వేశ్వరరావు :—అధ్యక్షా, ఈ బిల్లుయొక్క ఉద్దేశము చాలా ఆకర్షణీయంగా, ముచ్చటగావుంది గ్రోయర్‌కు సరసమైన ధర, కన్స్యూమర్‌కు తక్కువ ధర, న్యాయమైన ధర ఇప్పించే ఉద్దేశం కనపడుతున్నది. ఉద్దేశాలు ఎలా వున్నా ఇంతవరకు జరిగిన అనుభవం చూస్తే ఉద్దేశాలకు, ఆదర్శాలకు, ఆచరణకు అగాధం కన్పిస్తున్నది ఎవరైనా ఈ market yard లోనికి, notified area లోనికి రావటానికి నిరాకరించినా తిరస్కరించినా వారిని కంపెల్ చేసి రప్పించే అవకాశం లేదు. ఆ విధంగా చేస్తేనే ఈ బిల్లుయొక్క ఉద్దేశం నెరవేరుతుంది చిన్న చిన్నవారు refuse చేస్తే, చట్టాన్ని భగ్నపరుస్తే వారిమీద చర్య తీసుకొనే పద్ధతి కన్పిస్తున్నది. అదే పెద్దవారు చేస్తే వదిలిపెట్టడం జరుగుతున్నది. అటువంటి లాగ్ లేకుండా చేసే అవకాశం ఉత్తరోత్రా సెలెక్టు కమిటీ చేస్తుందని అనుకొంటున్నాను.

శ్రీ ఎ. బలరామిరెడ్డి.— సెక్షన్ 23 లో ప్రొవిజన్ వుంది.

శ్రీ ఎ. సర్వేశ్వరరావు.—ప్రొవిజన్స్ అన్నీ వుంటాయి కాని అవి అమలు జరగటంలేదనే నా బాధ. Town Planning Act వుంది. గుడిసె వేసుకొంటే పీకేస్తారు. గ్వాలియర్ ఫోర్ట్‌ను ఏమి చేయగలం? Day by day it is rising up. We are not able to control the construction of the Gwalior fort. The former Minister Mr. Sanjeeva reddy promised to take action. Act లో వున్నది స్ట్రిక్ట్‌గా అమలుచేయాలి, న్యాయం చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎ. బలరామిరెడ్డి:— ప్రొవిజన్ లేదని చెప్పారు కాబట్టి వుందని చెబుతున్నాను.

శ్రీ ఎ. సర్వేశ్వరరావు —ప్రొవిజన్స్‌వున్నా అవి అమలుజరగటంలేదు. దీనివల్ల మునిసిపాలిటీలకు ఘోరమైన నష్టం జరుగుతుంది నిర్ణయించిన fees వసూలుచేసిన తర్వాత 10% మాత్రమే ఇస్తామని, అదికూడా 10 సంవత్సరాలు దాటిన తర్వాత ఇవ్వము అని అంటున్నారు ఇంతవరకు మార్కెట్లమీద పెట్టుబడి పెట్టటంకాని, భవనాలకు ప్రభుత్వం దగ్గర అప్పువడ్డికి తీసికోవలసి వస్తున్నది. ఏ మూలచూసినా మునిసిపాలటీలకు సంబంధించి–టూల్స్ కంపెన్సేషన్ అని, వెహికిల్స్ కంపెన్సేషన్ ఇస్తామని చెప్పి ఆ డబ్బు ఇవ్వటం లేదు. 30 సం॥ల క్రితం వేసిన లెక్క క్రింద చేస్తున్నారు, సర్చార్జి వేసి లేబర్ మినిస్టరుగారు, common good fund అని మునిసిపాలిటి మంత్రిగారు సెంటేజ్ చార్జెస్ అని P. W D మంత్రిగారు వసూలు చేయటంవల్ల మునిసిపాలిటిలో ఆదాయం కన్పించటం లేదు. అవి వనరులు లేక ఇబ్బంది పడుతున్నవి మునిసిపాలిటీలను పీడించటం వారికి ఇచ్చేభాగం తక్కువచేయటం, ఇవ్వకపోవటం జరుగుతున్నది మార్కెట్లనుండి వసూలు చేసేదానిలో 10% 10 సంవత్సరాలే యిస్తామనటం వల్ల మునిసిపాలిటీల ఆదాయం దెబ్బతినడానికి అవకాశం వుంది కనుక ఆ పర్సంటేజి రివైజ్ చేసి వాటికి నష్టం రాకుండా చూడవలసి వుంది. కమిటీలో రిప్రజెంటేషన్ విషయంలో-సెంట్రల్ వేర్‌హౌస్‌వారు, ప్రొవిన్షియల్ వేర్‌హౌస్‌వారు అని నాలుగు పేర్లు ఇచ్చారు. వారులేకపోతే మునిసిపాలిటీలకు రిప్రెజెంటేషన్ కన్పిస్తోంది. డిఫెనెట్‌గా యార్డ్ అక్కడయున్నప్పుడు, యార్డు మునిసిపాలిటీలో cover అవుతున్నప్పుడు మునిసిపాలిటీలకు తప్పనిసరిగా representation వుండాలి ఏరియర్స్ విషయంలో write off చేసేవిషయం కన్పిస్తుంది ఎంత పెద్దమొత్తం అయినప్పటికి కమిటీ అభిప్రాయపడితే write off చేయవచ్చు కాని కొంత limit ఉండవలసివస్తుంది. లేకపోతే రకరకాల వ్యవహారాలు జరుగుతూ వుంటాయి అందువల్ల section 24 లో ఏరియర్స్ విషయంలో limit ఏర్పాటు చేయవలసి వుంది. ఇక, సూపర్‌సిషన్ విషయంలో సంవత్సరంపాటు అయినా చేయవచ్చు. 6 నెలలపాటు అయినా చేయవచ్చు ఆపిరియడ్ కాకముందే ప్రభుత్వం కమిటీ పేపి నడిపించవచ్చు అన్నఅవకాశం దీనిలో కన్పిస్తుంది. సాధారణంగా సూపర్‌సిషన్ అంటేనే ఒకరకంగా శిక్షించటం జరుగుతుంది. మిస్‌మేనేజ్‌మెంట్ కావచ్చు. ఇష్టంలేకపోవచ్చు ఇలారకరకాల సూపర్‌సిషన్స్ జరుగుతాయి. అటువంటప్పుడు సూపర్‌సిషన్ పిరియడ్ అయినవెంటనే అక్కడవున్న కమిటీకి

అధికారం ఇస్తే, లేక రెస్టోర్ చేస్తేన్యాయంగా వుంటుంది కొత్తకమిటీ పెట్టటం అంటే ప్రభుత్వ సంకల్పం మరోరకంగా అర్థం చేసుకోటానికి వీలు వుంటుంది అందువల్ల సూపర్ సిషన్ పిరియడ్ అయినతరువాత ఫార్మర్ కమిటిలో రెస్టోర్ చేయటం మంచిది మధ్యలో కమిటిని పెట్టేఅవకాశం చట్టంలో వుండటం బాగుండదు నామినేషన్స్ విషయంచూస్తే మొదటినుండి చివరివరకు— it has become a feature of the day for the Government ఎక్కడ చూసినా ఈ నామినేషన్స్ విషయంలో కొన్నిచోట్ల direct గా, కొన్నిచోట్ల indirect గా ప్రభుత్వం జోక్యం కన్పిస్తున్నది ఈ నామినేషన్స్ వ్యవహారాన్ని సెలక్టు కమిటీలో చాలావరకు తగ్గించేటట్లు చూడాలి ముఖ్యంగా మునిసిపాలిటీలకు నష్టదాయకంగా వుండకూడదని, వాటికి న్యాయం కలుగచేస్తారని నమ్ముతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె రాజమల్లు :—అధ్యక్షా, ఎక్కువ విషయాలు చెప్పవలసిన అవసరంలేదు పోయిన సంవత్సరం Department నుండి కొన్ని figures మాకు అందజేశారు వాటిబట్టి ప్రతిచోట మార్కెట్సుకు వ్యవసాయోత్పత్తికి సంబంధించినవి తక్కువ వచ్చాయి. ఎందుకు తక్కువ వచ్చాయంటే దానికి తగినసమాధానం రాలేదు ఇప్పుడు తీసుకువచ్చిన బిల్లుచూసినా ఎవరికి లైసెన్స్ ఇవ్వబడతాయి ధాన్యం-అవి ఎటువంటివి అయినా-మార్కెటుకు రావటానికి ఏమి మార్పులు వున్నాయి రైతులు తప్పనిసరిగా ధాన్యం ఇవ్వాలని కాని ఇవేవీ దానిలోలేవు, అధ్యక్షా, పెద్ద పెద్ద traders గ్రామాలకువెళ్లి రైతులదగ్గర ధాన్యముకొని దాచిపెట్టుకుంటున్నారు సమయము వచ్చినప్పుడు బ్లాకుమార్కెట్టులో అమ్ముకుంటున్నారు మార్కెట్టులోకి ధాన్యము రావడములేదు. పెద్ద పెద్ద traders ఆటంకాలు కల్పిస్తున్నారు ఈ ఆటంకాలు లేకుండా, మార్కెట్టుకుపోతే ధర గిట్టుతోందని, రక్షణ వుంటుందని రైతుకు విశ్వాసము కలుకజేయాలి. మొత్తము బిల్లు చూశాను, రైతులు మార్కెట్టుకు ధాన్యము తీసుకరావడానికి ఎటువంటి ఏర్పాట్లులేవు- దాని విషయమై సరైన ఏర్పాటు చేస్తేనే యీ బిల్లు pass అయిన తరువాత లాభము కలుగుతుంది. ఇంకొక విషయము- Nomination పద్ధతి పెట్టారు, ఎక్కడెక్కడైతే రైతులకు లైసెన్సులు యివ్వబడుతున్నాయో వారందరిని ప్రోగుచేసి election పెట్టి సరైన representation యిస్తే మంచిది- వీలైనంతవరకు నామినేషన్ పద్ధతి రద్దుచేస్తే బాగుంటుందనుకుంటున్నాను— ఎక్కడైన పొరపాట్లు జరిగి యీ మార్కెట్టు కమిటీ రద్దుఅయితే 2 years వరకు ఆగాలని పెట్టారు, 2 years కాకుండా six months లో election అయ్యేట్లు ఏర్పాట్లుచేసి వెంటనే కొత్త కమిటీ వచ్చి కార్యక్రమాలు నడుపడానికి వీలుండేట్లు చేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను

శ్రీ [illegible] రామగోపాలరెడ్డి — అధ్యక్షా, మంత్రిగారు ఆలస్యంగానైన అతి ముఖ్యమైన [illegible] తీసుకవచ్చినందుకు వారిని అభినందిస్తున్నాను— ఒకటి రెండు points చెప్పదలచుకున్నాను— మొత్తనికి బిల్లు బాగుంది కాని 2, 3 లోపాలు కొట్టవచ్చినట్లు కనబడుతున్నాయి. రైతులు, ట్రేడర్స్, consumers

యీ ముగ్గురినడుమ మంచి సంబంధాలు వుండాలనేదే యీ బిల్లు ఉద్దేశము. ఒకరి నొకరు దోచుకోవద్దనేదే యీ బిల్లు ఉద్దేశమని భావిస్తున్నాను—అదేవిధంగా మంత్రిగారు సెలవిచ్చారు—మార్కెట్టులో కమీషను ఎంత తీసుకోవాలనేది ప్రభుత్వము ఏర్పాటుచేస్తే బాగుంటుంది, ఆ విషయము కమిటీలకు వదిలింది నిజామాబాదులో రూ. 1/- రూ. 1-50 రూ 3/- లు తీసుకుంటున్నారు. హైదరాబాదు మార్కెట్టులో 100 కి రూ 2/- లు తీసుకుంటున్నారు. యీ implications విచారణ చేయండి. ఎవరైన trader దగ్గర రూ 100/- లు వుంటే ఒక నెలలో 10 సారులు, 15 సారులు వాడుతారు - ఆయనకు minimum రూ. 10/- లు Maximum 20/- ల కమీషన్ నెలకు 100 కి వస్తుంది రూ. 100/-లు అయిదు నెలలు వాడితే రూ. 100/- ల దాకా వస్తుంది. రూ. 100/- లకు సంవత్సరానికి రూ 100/- ఆదాయము వస్తుంది. బిజినెస్ చేసేవారిదగ్గర ఎక్కువ ధనము వుంటుంది. రైతు ఎకరానికి 3 వేల రూపాయలుపెట్టి సేద్యము చేస్తే సంవత్సరానికి మిగిలేది రూ. 100/-లు. Trader దగ్గర 3 వేల రూపాయ లుంటే ఒక సంవత్సరములో కనీసము 3 వేల రూపాయలు సంపాదించే అవకాశ ముంది. ప్రభుత్వము ఎందుకు యీ అవకాశమిస్తుంది ? అందువల్ల ప్రభుత్వానికి, నూటికి 0-50 పైసలకంటే ఎక్కువ కమీషన్ తీసుకోవద్దని, నేను సూచిస్తున్నాను. ఈ విధంగా ఏర్పాటుచేస్తే ఆదాయాలలోవున్న వ్యత్యాసము తగ్గిపోతుంది ఆ వ్యత్యాసమే Society ని divide చేస్తున్నది. అది ఎక్కడికిదారితీస్తున్నదో అంతు చిక్కడములేదు ఈ రోజున గ్రామాలలో per-capita income చూసినట్లయితే రైతుకు రు. 100/— ల income లేదు పట్టణాలలో వుండేవారి ఆదాయము యీ విధంగా పెరిగినప్పుడు వ్యత్యాసము ఎక్కువ అవుతుంది. దానివల్లమన సంఘానికి. ఎలక్షన్స్‌కు దెబ్బ తగిలే ప్రమాదము వుంది. అందుకని ప్రభుత్వమువారి ఆదాయమును limit చేయాలి బురదలో దిగినవాడికి సంవత్సరానికి రు. 100/-ల ఆదాయముంటే, బురదలో దిగనివాడికి రు. 700/—లు, రు 800/-లు, maximum రు. 1000/-ల వరకు ఆదాయము వుంది ఇదేమి న్యాయము? Socialistic pattern of society లో ప్రతి మనిషికి కష్టానికితగ్గ ప్రతిఫలము వుండాలన్నప్పుడు యిది సరైన ప్రతిఫలమా ? అందునని ప్రభుత్వము గట్టిగా విచారణ చేయాలి. ప్రభుత్వము committees కు nomination పద్ధతి పెట్టింది. స్టేటులో అధికారము చలాయించడానికి 170 కోట్ల Budget ను నడిపించడానికి, పార్లమెంటులో 2 వేల కోట్ల Budget ను నడిపించడానికి, శాసన సభలకు పార్లమెంటుకు ఎలక్షన్సు జరుగుతున్నాయి. చిన్న చిన్న కమిటీలకు మీరు నామినేషన్స్ అని ఎందుకు పెడుతున్నారని అడుగుతున్నాను. దైవవశాత్తు ప్రభుత్వము మీ చేతులలో వుంది. అధికారాన్ని సక్రమంగానే వాడుతున్నారు ప్రజాస్వామ్యములో ఎవరికికూడా శాశ్వతంగా అధికారము వుండదని మీరు అంటారు, మేము అంటాము, ప్రతి వారు ఒప్పుకుంటారు—కేరళలో పోయినట్లు ఎవరి చేతులలోకి అయినా రాజ్యము పోతే యిటువంటి sections వుంటె ప్రమాదకరము కాదా అని అడుగుతున్నాను. అప్పుడు వారంటారు, మీరు చేసింది మీకు వాడుతున్నామని, అందుకని ప్రభుత్వము nomination పద్ధతికి స్వస్తి చెప్పాలని అంటున్నాను, రెండవది

యిప్పుడున్న మార్కెట్లు కాక క్రొత్త మార్కెట్లు ఏర్పడబోతున్నాయి అవి మండుటెండలో ఉంటున్నాయి పశువులను తెచ్చి ఎండలో కట్టివేయవలసి వుంటుంది పశువులకుగాని, మనుష్యులకుగాని త్రాగడానికి నీరు వుండదు అందువల్ల అటువంటిచోట్ల కొంచెము చెట్లు పెట్టండి నీటి సదుపాయాలు కల్పించండి, పల్లెటూళ్లనుండి వచ్చే సరుకు చాలా నాణ్యమైనది అది పట్టణాలకు వచ్చి కల్తీ ఐపోతున్నాది, ప్రభుత్వము ఆవిషయము శ్రద్ధ తీసుకోవాలి తూకాలలో కూడా మోసము చేస్తున్నారు ప్రభుత్వ staff వుందిగాని effective supervision లేదు. ఖండసారి మిల్లు, Nizam Sugar Factory, యిలాంటి పెద్ద పెద్ద limited concerns లోనే తూకాలలో మోసము జరుగుతూంటే చిన్నచిన్న ప్రదేశాలలో జరుగడానికి ఎక్కువ అవకాశాలున్నాయి. ప్రభుత్వము దాని విషయము కూడా చూడాలి ఇంకొకటి ముఖ్యమైనటువంటిది market లో వ్యవసాయదారుడికి trader కు ప్రధానమైనటువంటివాడు హమాల్. వానికేమైన రక్షణకల్పిస్తున్నారా? హమాల్స్ సంరక్షణగురించి sub-committee వేశామన్నారు దానికి ఏమి గతిపట్టిందో తెలియదు. ఆ విషయము కూడా చూడాలి. Market committee లో చిన్న వుద్యోగులు sweepers వారి service conditions మెరుగు పరచడానికి ప్రభుత్వము ప్రయత్నము చేయాలి ఆవిధంగా చేసినట్లయితే యీ చట్టానికి అందరి సహకారము దొరుకుతుంది ప్రజల సానుభూతి లభిస్తుంది, మంత్రిగారు నేను సూచించిన చిన్న చిన్న విషయాలు అందులో పొందుపర్చినట్లయితే చాలా మంచిది. బలరామ రెడ్డి గారు రైతు బిడ్డ అయినందుకు మంచి చట్టము తీసుకవచ్చారని వారు మంత్రిగా లేకపోయినప్పటికి — అందరు తలచుకోవడానికి వీలుంటుంది ప్రభుత్వము దాని విషయమై విచారణ చేయాలని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎ. బలరామిరెడ్డి — అధ్యక్షా, అనేకమంది గౌరవసభ్యులు యీ చర్చలో పాల్గొన్నారు అందరు బిల్లు మంచిదే గాని కొన్ని లోపాలు ఉన్నాయని చెప్పారు. నేను మీద్వారా గౌరవసభ్యులందరికి మనవిచేయడ మేమంటే యిది వివాదానికి చోటు లేని బిల్లు-రైతుకు రక్షణ యివ్వాలని, maximum price వుండేట్లు చేయాలని సకాలములో డబ్బు వచ్చేట్లు చూడాలనేది అందరి వుద్దేశము Select Committee లో కూర్చోబోతున్నాము, రైతుకు రక్షణ కల్పించడానికి ఏవిధమైన మార్పులు కావలన్నా ఎవరికి ఆక్షేపణ వుండదని మనవిచేస్తున్నాను. విశ్వేశ్వరరావు గారు మాట్లాడుతూ కమీషన్ ఏజంటును తొలగించాలన్నారు. నాకేమీ ఆక్షేపణలేదు కమీషన్ ఏజంటు ఆదాయము పరిమితము చేయాలని రామగోపాలరెడ్డి గారు చెప్పారు కమీషన్ ఏజంటు ఉండకూడదన్నారు కొంత మంది. తీసి వేయండి. Select Committee లో మాట్లాడుకుని తీసి వేద్దాము, కాని తీసివేసేముందు market structure ఏమిటి? అక్కడ వుండే విషయాలేమిటి? ఆలోచించి ఆయన పోయినందువల్ల రైతుకు నష్టము లేదనుకుంటే తప్పకుండా తీసివేస్తాము. నాకు ఆక్షేపణలేదు. నేను హృదయపూర్వకంగా మనవిచేసేది ఏమంటే అతనికి లాభం పరిమితంచేసి అక్కడ పెట్టడమా లేకపోతే complete గా remove చేయడమా—రెండే విషయాలు. అదీ కాక

రైతుకు ఎలా లాభం కలుగుతుందో అదికూడా ఆలోచన చేస్తున్నాం అంతేగాని అతనువుండాలి, అతన్ని రక్షించాలి, అతన్ని పెంచాలనే వుద్దేశం ప్రభుత్వానికి ఏమాత్రంలేదని మనవిచేస్తున్నాను మార్కెటుకమిటీలలో credit facilities వున్నవని అన్నారు It should not be misunderstood for a financial institution రైతుకు పంటపెంచే దానికి land mortgage banks వారు crops loans manure loans యిటువంటివి యిస్తున్నారు. వాళ్లు యిస్తూవుండగా రైతుకు loans ప్రభుత్వాన్ని యిమ్మనడం ఆచరణ యోగ్యమైన విషయంకాదు Middle men ను లేకుండాచేసి కమిషన్ ఏజెంటులను లేకుండాచేసి కొంత కాలమయిన తరువాత ఏర్పాటుచేయడమే యీ బిల్లుయొక్క ముఖ్యోద్దేశం. Financial implications యిందులో కల్పించి అప్పులు కూడా యివ్వాలని దీనిలో పెడితే అదిమాత్రంజరగదు. ఈ market committees ఆర్థిక స్తోమతుకు కొన్ని కోట్ల రూపాయిలు వెచ్చించారు Co-operative societies, land mortgage banks, యితర institutes ద్వారా జరగాలే గాని credit దీనిలో తీసుకుపోయేదానికి సాధ్యంకాదని మనవిచేస్తున్నాను. Foodgrains Corporation of India వాళ్లు వచ్చారు. పంటతీసుకునే ముందు crop loans యివ్వాలని వాళ్లు కూడా ఆలోచన చేస్తున్నారు వేర్ హౌసింగ్ కార్పొరేషన్‌కు సంబంధించిన, ఒక వ్యక్తిని ప్రతినిధిగా వుండాలనే నిబంధన పెట్టినాము. దీనివుద్దేశ మేమంటే యీ market పరిసరాల్లోనే ware housing Corporation పెట్టి రైతు తను తీసుకువచ్చిన produce అమ్మకుండా పోయినపుడు మంచిధర రానపుడు, అతను తన produce ను అక్కడ పెట్టితెపశాంకు ద్వారా అయినా అప్పు దొరికే ఏర్పాటు వుంటుంది Food Corporation వాళ్లుకూడా loans యివ్వాలని ప్రయత్నం చేస్తున్నారు. అటువంటి institutes వున్నపుడు market committee direct గా loans యివ్వాలనేది న్యాయమైన వాదం కాదని వినయపూర్వకంగా మనవిచేస్తున్నాను. రైతు తెచ్చుకున్న produce, market committee కి buildings లేకపోతే తడిసిపోతూంది కనుక, సౌకర్యములు కల్గించాలని అన్నారు నాకు ఆక్షేపణలేదు. ఇపుడే కొన్ని కమిటీలు చేస్తున్నాయి ఈ బిల్లులో కొన్ని చేర్చారు. వాళ్లు వసూలు చేసిన డబ్బులో 40% Central Marketing Committee చెల్లించే వారు. ఇప్పుడు దానిని 10 % తగ్గించాం. దీని ఉద్దేశమేమంటే మార్కెట్ కమిటీలకు ఆర్థిక స్తోమత కావాలి. వాళ్లకువచ్చే ఆదాయం హెచ్చుగా వాళ్ల దగ్గరే నిలిపి, godowns కల్పించడానికి, యిన్సూర్ చేయడానికి, యితర సౌకర్యములు కల్పించడానికి, ప్రభుత్వానికి వచ్చే ఆదాయంతో 30 % తగ్గించడానికి యీ బిల్లులో యేర్పాటు చేసినాం. ఈ బిల్లు చాలా ఆలస్యమయినదని రాజగోపాల నాయుడుగారు, రాంగోపాల్ రెడ్డిగారు తీవ్రంగా విమర్శించారు 1962 ఆఖరులో Law Commission Report వచ్చింది. కాని మునిసిపాలిటీలకు యిచ్చేది పర్మనెంటుగా యివ్వాలనేడానికి, సంప్రదింపులకు కొంత కాలం పట్టింది. ఢిల్లీ వారి అనుమతి కూడా కావలసివచ్చింది వారికి పంపించినపుడు వాళ్లు క్వెరీస్ వేశారు. అందువల్ల కొంత ఆలస్యమయింది. ఎంతో ప్రయత్నంచేసిన మీదట యీ బిల్లు యిప్పటికైనా వచ్చిందని, ప్రభుత్వం వుద్దేశపూర్వకంగా ఆలస్యం

చేసిందనేది న్యాయమైన విమర్శ కాదని మనవిచేస్తున్నాను ప్రభుత్వ పక్ష సభ్యులు, ప్రతి పక్ష సభ్యులు యీ nominated పద్ధతికి స్వస్తి చెప్పాలని, ఎన్నికల పద్ధతి వుండాలని చెప్పారు నాకు ఆక్షేపణలేదు. 59 కమాడిటీస్ ఆ కమిటీలో include చేశాం. అవి వుత్పత్తిచేసే ప్రతి రైతుకూడా వోటర్ అవుతాడు. వీళ్లందరికి election పెడితే అది ఒక బ్రహ్మాండమైన election అవుతుంది. Voters list తయారు చేయడానికే 5, 10 వేల రూపాయలు ఖర్చు అవుతుంది ఈ బాధలన్ని వున్నాయని nomination పద్ధతి పెట్టినాం. Indirect election suggest చేస్తే నాకు ఆక్షేపణలేదు. ఏది ప్రభుత్వానికి లాభదాయకంగా వుంటుందో అది ఒప్పుకోడానికి సిద్ధమే. చక్కని సలహా ఇచ్చేవారు రైతుల నుండి వస్తే నాకు ఆక్షేపణలేదు కాని పోటీ చేసే వాళ్లకు చాలా ఖర్చు, భారమైపోతుంది న్యాయమైన మార్పులు చేయడానికి నాకు ఆక్షేపణలేదు అని మనవిచేస్తున్నాను. చిన్నచిన్న మార్పులను Select Committee stage లో న్యాయమైన వాటిని చేయడానికి నాకు ఆక్షేపణలేదు. రైతులకు ఎక్కువ సౌకర్యాలు ప్రొవైడ్ చేయడమే యీ market committee యొక్క ముఖ్యోద్దేశం. రైతులు అక్కడికి వచ్చినపుడు, cattle sheds వసతి గృహాలు మిగిలిన సౌకర్యములు కల్గించడానికి మన ప్రభుత్వం ఆదాయంలో 30 % వదులుకోవడానికి సిద్ధంగావుంది. రాజగోపాలనాయుడుగారు యింకో విషయం చెప్పారు. ఐదు మైళ్లలోపున వున్న ప్రతి రైతు అక్కడ వుత్పత్తిచేసిన ధాన్యమంతా అక్కడికి తీసుకువచ్చి అమ్మాలనే నిబంధన పెట్టారని. ఆ నిబంధన లేకపోతే market committee కి రాకుండా black market లో అమ్ముకునే దానికి వీలువుంటుంది.

[ Mr Speaker in the Chair ]

శ్రీ పి రాజగోపాల నాయుడు —రైతు తను వుత్పత్తి చేసిన దానికి యింట్లో అమ్ముకునే దానికి black market యేమిటి ?

శ్రీ ఎ. బలరామిరెడ్డి :—బయటకుపోయి అమ్ముకున్నట్లయితే ఎవరూ market committee కి తీసుకురారు అతనికి ఎక్కువ ధర వస్తుందని తీసుకుపోతే నాకు ఆక్షేపణ లేదు. ఆ నెపంతో market committee కి తీసుకురాకుండా బయట అమ్ముకునే పద్ధతి అవుతుంది. అది black market కు వీలు వుంటుందని ఆ clause తప్పకుండా వుండాలని కోరుతున్నాను. ఈ కమిటీల సంఖ్య 16 నుంచి 20 కి పెంచాలని వ్యాపారస్తులకు ప్రాతినిధ్యం యివ్వాలని చెప్పారు. సంఖ్య పెద్దదైపోతుంది అదీ కాక కమిటీలు meet అయినపుడు ప్రతి మెంబరుకు 5, 10 రూ. లు ఖర్చులకు యివ్వవలసిన అవసరముంది. పెద్ద కమిటీలైతే భరించవచ్చు వచ్చే 3, 4 సం. లలో 136 కమిటీలను యేర్పాటు చేయాలనుకున్నాం. వాటికి వచ్చే ఆదాయమంతా T. A. ఖర్చులకే సరిపోతుంది. పని బాగా జరుగుతుందనేది సందేహాస్పదం. అందువల్ల హెచ్చుచేస్తే బాగుండదు. ఎన్నికల పద్ధతి కూడా ఆచరణయోగ్యమైనది కాదని తమ ద్వారా గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను. బిల్లు మంచిదని చెప్పారు. Enforcement లో మాత్రం

కట్టుదిట్టాలు చేయాలని చెప్పారు మంచి సూచనలు యిచ్చారు. అటువంటి వాటికి Select committee stage లో ఆలోచించాలనే మా వుద్దేశంకూడా enforcement లో కట్టుదిట్టాలు చేయడానికి నాకు ఆక్షేపణలేదు. దీనిని Select committee కి refer చేయవలసినదిగా ప్రార్థిస్తూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —ఇందాకా మేము చెప్పింది మార్కెటింగ్ కమిటీస్ యేర్పడేప్పుడు మళ్ళీ finalize చేస్తారని కాదు. అక్కడకు వచ్చేటటువంటి produce అక్కడనుంచి మరల వెనక్కు తీసుకుపోవడం చాలా కష్టం అవుతుంది. అక్కడనే నిలువ వుంచే godowns యేర్పాటుకు ప్రయత్నించినప్పుడు మళ్ళీ తీసుకుపోయే బదులు యే బ్యాంకుద్వారా అయినాసరే 70%, 80% డబ్బు యిచ్చేటట్లైతే రైతులకు relief వుంటుంది లేకపోతే మళ్ళీ తీసుకుపోవడం రైతుకు కష్టం అవుతుంది అనే point అలోచించమని కోరుతున్నాను.

శ్రీ ఎ బలరామిరెడ్డి ·—అది వీలు లేదని చెప్పలేదు. నేను చెప్పింద అసలు marketing committee finance చేసేదానికి వీలు లేదని చెప్పాను. కాని అక్కడ produce పెట్టుకోనేదానికి సౌకర్యాలు కలుగచేయాలని చెప్పాను. ఆ ప్రక్కనే ware-housing corporation పెడితే వాళ్ళకు credit దొరికే అవకాశం కూడా వుంటుంది కాబట్టి ఆ ware-housing corporation అతన్ని కూడా ఒక member గా చేర్చాలని అనేటటువంటి ఉద్దేశ్యం కూడా ప్రభుత్వానికి వుందని చెప్పాను నేను.

శ్రీ ఎ సర్వేశ్వరరావు .— కొన్ని కొన్ని విషయాలు యిక్కడ raise చేసినప్పుడు మంత్రిగారు కాస్త సుముఖత తెలియజేశారు బాగానే వున్నది. ఆ మునిసిపాలిటీలకు యిచ్చే విషయాలలో నష్టపరిహారం చాలా తక్కువగా యిస్తున్నారు. Percentage raise చేయవలసివున్నది. కాస్త పునరాలోచన చేయమని కోరాను ఆ విషయంమీద ఏమీ చెప్పలేదు. ఆ విషయంలో కూడా కాస్త సుముఖత, ప్రోత్సాహం మాట చెపుతారని ఆశిస్తున్నాను.

శ్రీ ఎ. బలరామరెడ్డి .—ఇది చాలా కాలం సుదీర్ఘంగా చర్చించిన తరువాతనే ఒక నిర్ణయం తీసుకొన్నాం Municipal Administration Department వారు సమ్మతించిన తరువాతనే యీ బిల్లు యిక్కడ ప్రవేశపెట్టబడింది. అనేక marketing committees వారు అక్కడున్నటువంటి functions వారే చేసికొంటున్నారు. అందువల్ల దాంట్లో కొంతభాగం మళ్ళీ రైతులకుయిస్తే అటువంటి functions వాళ్ళనే చేసుకోమంటే నాకు ఆక్షేపణలేదు. కాని యింకా హెచ్చుభాగం యిస్తే దానివల్ల రైతులకు కలిగే సౌకర్యాలు తగ్గిపోతాయనిచెప్పి మనవి చేస్తున్నాను Original గా యిచ్చిన motion లో 18 మంది మెంబర్లు అసెంబ్లీనుంచి వచ్చేట్లుగా చెప్పబడింది. Joint Select Committee లో సభ్యులను 24 మందికి పెంచాలని కోరుతున్నాను.

*Mr Speaker* —The question is :

"That the Andhra Pradesh (Agricultural Produce and Livestock) Markets Bill, 1965 be read a first time."

The motion was adopted.

*Sri A Balarami Reddy* —Sir, I beg to move

"That the Andhra Pradesh (Agricultural Produce and Live stock) Markets Bill, 1965, be referred to a Joint Select Committee consisting of 20 members 15 members from this Assembly and 5 members from the Legislative Council that this Assembly recommends to the Council that Council do join the said Joint Select Committee and communicate to the Assembly the names of the members to be appointed by them to the said Joint Select Committee "

*Mr. Speaker*.—Motion moved

*Sri A. Balarami Reddy* —Sir, I beg to move the following amendment

"Insert the figures '24' for '20' '18' for '15' and '6' for '5' in the motion for referring the Bill to the Joint select Committee"

(Pause).

*Mr Speaker* —Amendment moved

*Mr Speaker*.—The question is.

"Insert the figures '24' for '20' '18' for '15' and '6' for '5' in the motion for referring the Bill to the Joint Select Committee".

The motion was adopted.

*Sri A Balarami Reddy* —Sir, I beg to move.

"That the Andhra Pradesh (Agricultural Produce and Livestock Markets Bill, 1965 be referred to a Joint Select Committee consisting of 24 Members 18 members from this Assembly, namely.

1 Sri A Balarama Reddi,
2 Sri P V Narasimha Rao,
3. Sri Kottapalli Narasayya,
4 Sri Veesam Sanyasi Naidu,
5 Sri A Bapineedu,
6 Sri Md Ismail,
7 Sri Nuthi Venkateswarlu,
8 Sri G C Kondayya,
9. Sri C Bali Reddy,
10 Sri K Seetayya Gupta,
11 Sri Gopidi Ganga Reddi,
12 Sri H Seetarama Reddi,
13. Sri Hari Narayana,
14 Sri P. Venkatakrishna Reddy,
15. Sri S. Jagannadham,

16 Sri K. Babu Rao,
17 Sri P.V Ramana,
18 Sri B Dharmabhiksham,

and 6 members from the Legislative Council, that this Assembly recommends to the Council that Council do join the said Joint Select Committee and communicate to the Assembly the names of the members to be appointed by the Council to the said Joint Select Committee."

*Mr Speaker* :—Motion moved

(Pause).

*Mr Speaker* —The question is.

"That the Andhra Pradesh (Agricultural Produce and Live stock) Markets Bill, 1965 be referred to a Joint Select Committee consisting of 24 Members 18 members from this Assembly, namely .

1 Sri A Balarama Reddi,
2 Sri P V Narasimha Rao,
3 Sri Kottapalli Narasayya,
4 Sri Veesam Sanyasi Naidu,
5 Sri A Bapineedu,
6 Sri Md Ismail,
7 Sri Nuthi Venkateswarlu,
8 Sri G.C Kondayya,
9 Sri C. Bali Reddy,
10. Sri K Seetayya Gupta,
11 Sri Gopidi Ganga Reddi,
12. Sri H Seetarama Reddi,
13 Sri Hari Narayana,
14. Sri P. Venkatakrishna Reddy,
15. Sri S Jagannadham,
16 Sri K Babu Rao,
17. Sri P V Ramana
18 Sri B Dharmabhiksham,

and 6 members from the Legislative Council; that this Assembly recommends to the Council that Council do join the said Joint Select Committee and communicate to the Assembly the names of the members tobe appointed by the Council to the said Joint Select Committee".

The motion was adopted

## POINT OF INFORMATION

### re: Report of the Joint Select Committee on the Abolition of Inams Bill

శ్రీ ఎ. రామచంద్రా రెడ్డి:—అధ్యక్షా, Inams Abolition Bill Joint Select Committee కి refer చేసి 10 మాసాలు అయింది. 10 మాసాలు అయినప్పటికి దాన్ని అసెంబ్లీకి సమర్పించలేదు. అనీసం అసెంబ్లీ యొక్క అనుమతి తీసికోలేదు. అందువల్ల యిప్పుడు Joint Select Committee కి ఏది అయితే ఒప్ప చెబుతున్నారో 3 మాసాలు time limit చేయనప్పటికన్నీ ఆ departmen వారు

మరచిపోయినారు కనీసం మంత్రులుకూడా మరచిపోయినారు 10 మాసాలు అయింది ఈనామము రద్దు బిల్లు refer చేసి యింతవరకు రాలేదు.

మిస్టర్ స్పీకర్ —వాళ్ళు 10వ తేదీన meet అవుతున్నారు. They want to get the Bill passed in this session itself,

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య.—వాళ్ళకు period ఏమి చెప్పలేదండి.

Mr Speaker —We have not fixed any period It is left to the Select Committee They can take their own time, 10 days or 10 years

శ్రీ ఎ. రామచంద్రారెడ్డి — 3 మాసాల లోపులో Select Committee report రావాలి అధ్యక్షా!

మిస్టర్ స్పీకర్ .—రామచంద్రా రెడ్డి చెప్పినట్లుగా 3 మాసాలలోపున Select Committee report రావాలి Otherwise they must have asked for extention of time.

శ్రీ ఎ రామచంద్రారెడ్డి —అడగడంలేదు

Mr. Speaker —It is not correct.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య.— 3 months permission అడిగారండి. 3 months తరువాత రాకపోతే it means it has lapsed

*Mr. Speaker.*—The report of the Select Committee has not been received and the permission of the House has not been obtained. Then, it is a matter to be considered by the House

*Sri Vavilala Gopala Krishnaiah* —That had lapsed Where is the question

*Mr Speaker* —About legal implications I am not in a position to say straightaway I have to study the legal implications.

## Government Bills

The Andhra University (Amendment) Bill, 1965.
The Sri Venkateswara University (Amendment) Bill, 1965.
THE OSMANIA UNIVERSITY (AMENDMENT) BILL, 1965

*Sri P.V Narasimha Rao.*—I shall move all the Bills together Sir, because they are all identical. The Members also can speak on all the Bills together So I shall move all the motions regarding the three Bills together.

*Mr Speaker* —I think the House has no objection to taking up all the three Bills together.

*Sri P. V. Narasimha Rao.*—Sir, I beg to move:

"That this House concurs in setting up a Joint Select Committee of the two Houses consisting of 24 members (6 members from the

Council and 18 members from the Assembly) to consider the Andhra University (Amendment) Bill, 1965 and that the following*members of this House be nominated to the joint Select Committee"

"That this House concurs in setting up a Joint Selec' Com ittee of the two Houses consisting of 24 members (6 memb rs from the Council and 18 members from the Assembly) to consider Sri Venkateswara Univers ty (Amendment) Bill, 1965 and that the following* members of this House be nominated to the Joint Select Committee"

"That this House concurs in setting up a Joint Select Committee of the two Houses consisting of 24 members (6 members from the Council and 18 members from the Assembly) to consider the Osmania University (Amendment) Bill, 1965 and that the following * members of this House be nominated to the Joint Select Comittee."

*Mr Speaker* —Motions moved

*Sri Tenneti Viswanatham.*— As a matter of fact, it is the same Joint Select Committee consisting of the same Members The doubt arose because the hon Minister moved three motions, and each time he said 18 members from the Assembly, Etc

*Sri P V. Narasimha Rao* —It is the same Joint Select Committee

*Sri Vavilala Gopalakishnayya:*—Sir, all the University Bills were initiated in the Legislature Council? What are the circumstances under which it had to be done so?

*Mr Speaker*—It is only for the sake of convenience, because they did not have much work. It is only when the Assembly provides work, there will be work for the Council There is no serious objection.

*Sri Vavilala Gopalakrishnayya.*—We are least concerned with the business We are concerned about the propriety. I am not referring to the Money Bills which have got to be moved in the Assembly first. Previsously, the amending bills were initiated in the Assembly. This time, it is unusual and we do not know why they were initiated in the Legislative Council.

*Mr Speaker:*—It is only done for the sake of convenience If there is any impropriety, it should have been mentioned in the rules For the first time, and for the sake of convenience, some Bills have been introduced in the Legislative Council.

The House now stands adjourned to meet at 8.30 a m. on Monday the 9th August, 1965).

(The House then adjourned till Half past Eight of the clock on Monday, the 9th August, 1965)